


**అప్పుడే వరండాలో కడుగుపెట్టిన విశాలాక్షమ్మ...తెరచిన గేటుగుండా కనిపిస్తున్న ఎదుర్రింటి పడుచుజంటను చూసి ముచ్చటపడి... వారి సరస సంభాషణాన్ని ఆసక్తితో ఆలకించ సాగింది.**

''ఏయ్ పిల్లా! స్కూటరెక్కమ్మా. .అంటే . గారాలు ... నయగారాలు పోతావేం ? ఎత్తి సీటు మీద కుదెయ్యమంటావా ?'' .

''అబ్బ! రోజూ స్కూటరు ... షికారు ... ఒకటే బోరు ... ఎందుకొచ్చిన హైరాన బాబూ ఇదంతా! ఎంచక్క! ఇంట్లో కూర్చునో . డాబాపైనో ... హాయిగా కబుర్లు చెప్పుకుంటే పోలా...! శ్రమ ... పెట్రోలు దండగ రెండూ తప్పుతాయిగా !''

''అబ్బబ్బ! యీ ఆడవాళ్లతో అన్నీ పేచీలే! స్కూటరు వచ్చేటంతవరకూ రాలేదని గోల! వచ్చిన తర్వాత రాలేనని గోల! సరే దేవిగారూ! మీరు ఇంట్లోనే వుండి గోడలతోనూ, గిన్నెలతోను కబుర్లు చెప్పుకోండి! నేనలా ఝామ్మంటూ పోయి . . షాపింగు చేసుకొని.. ''

''ఆఁ! ఏవిటీ ? షాపింగా ?! నేను లేకుండానే... ! ఏం తెచ్చుకుంటారేవిటి అబ్బాయిగారు ? షర్టింగ్ క్లాతా ... సూటింగు క్లాతా ?!''

''కాదు చీరలు. రకరకాల చీరలు ... ఫాషన్ చీరలు...''

''అయితే కొత్తచీరలు రకరకాల డిజైన్లలో షాపులోకి వేంచేశాయన్నమాట! ఓహో అదా అయ్యగారి హుషారు! మరి చెప్పరేం ? ఏవండీ! ఏవండీ! నేనూ వస్తానండీ...మీతోపాటు బజారు . షాపింగుకి. .''

''అబ్బే! వద్దండీ!- అమ్మడుగారూ! స్కూటరుమీద బజారు వెళ్లటం మహా బోరను కోండి! అంతేగాదండోయ్! శ్రమ ... మరియు పెట్రోలు దండగ ... ఏవంటారు ?''

''అహ! ఏం ఎత్తిపొడుస్తారులెండి! తీసు కెడుదురుగా! ఎలాగూ ముస్తాబయి వున్నాగదా! ఆఁ! కూర్చున్నాగానీ .. త్వరగా పోనీయండి! అవతల చీరలు అయిపోతాయేమో కొట్లో ?! అదీగాక ... ఆ ఎదురింటావిడ లేదూ ?! ఆవిడ మనల్ని వింతగా చూస్తోందిందాకటినుంచీ ఎవరీ పబ్లిక్ సరసాల పక్షులన్నట్లుగా... !''

చివరి మాటలా అమ్మాయి యెంత చిన్నగా అన్నా ... విశాలాక్షమ్మకు వినిపించనే వినిపించాయి. సన్నగా నవ్వుకుంది. తనలో తాను. మరుక్షణంలో బుర్రుమని చప్పుడు చేసుకుంటూ స్కూటరు తుర్రుమంది. ప్రఫుల్ల వదనంతో ఆ జంట వెళ్లిన వేపలాగే చూస్తూ నిల్చుంది విశాలాక్షమ్మ.

## కళా విశారద

రెండుసార్లు "ఊర్వశి" బిరుదాన్ని తనదిగా చేసుకున్న మన శారదకు పద్మశ్రీ ఘంటసాల మెమోరియల్ మ్యూజికల్ అకాడమీ తెనాలి వారు "కళా విశారద" బిరుదాన్ని ఇచ్చి ఏప్రిలు 14 న ఘనంగా సత్కరించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ నన్నపనేని వెంకట్రావు "కళావిశారద" గా శారదని సన్మానించారు.

## * సినిమావిశేషాలు *

తెలుగు చిత్రరంగంలో శారదకు ప్రత్యేక స్థానం వుండడానికి కారణం ... మహిళాలోకం ఎక్కువగా ఆదరించడమే.

ఇంతవరకు శారద నటిగా ఏ చిత్రంలో తక్కువ చేసింది ? ప్రతి పాత్రలో జీవించినట్టుగా నటించగల మహాశక్తి శారదకు వుంది. శారదగారి వుత్తమ నటన్ను "మనుషులు మారాలి...శారద... బలిపీఠంలో అరుణ, రాధమ్మ పెళ్లిలో రాధ, జీవితం, ప్రేమలు...పెళ్లిళ్లు" చిత్రాల్లో ప్రజలు మెచ్చుకున్నారు.

**కొత్త చిత్రాలు !**

ప్రస్తుతం శారద అయిదు కొత్త చిత్రాలలో నటిస్తున్నారు. "నటసమ్రాట్"తో మహాత్ముడు... శ్రీనివాసా ఏజన్సీస్ చిత్రం,

"శీలానికి శిక్ష" లో శారద



***

"నా పేరే భగవాన్" లో మంజుల



***

"నిజం నిద్రపోదు" లో సుమిత్ర



## కను విప్పు

ఎదురింట్లోకి కొత్తగా వచ్చారా నవదంపతులు. అతను స్టేట్ బాంక్‌లో పని చేస్తున్నాడని పక్కింటి పార్వతమ్మ చెప్పగా వింది తను. టైము ప్రకారం పని...ఆకర్షణీయమైన జీతం...దానికితోడు కొత్త జీవితం. అందువల్లనో ఏమో...ఎప్పుడూ చిరునవ్వు చిందే ముఖంతో హుషారుగా వుంటాడు. ఆ అమ్మాయికూడా బి. ఏ. చదువుకుందట. చురుకుగా చలాకీగా వుంటుంది.

విశాలాక్షమ్మకు వారితో పరిచయమైతే లేదు గానీ ... సాయంత్రంపూట ఆ జంట ... కార్యక్రమాన్ని అలవోకగా పరిశీలించటం అలవాటుగా పెట్టుకుంది. అతను సాయంత్రం బాంకునుంచి వచ్చే టైముకు ... అందంగా ... ఆకర్షణీయంగా ముస్తాబై కలలుగనే కళ్లతో ఎదురుచూస్తుంటుందా అమ్మాయి. కాసేపట్లో అతని స్కూటరు హుషారుగా ఇంటి ముందాగుతుంది. సంతోషమంతా ముఖంనిండా పులుముకుని "హాయ్!" అంటే "హాయ్!" అని పలకరించుకుంటారు నేటి ఫాషన్‌కు అనుగుణంగా. స్కూటరు వాకిట్లోనే వుంచి ... తాళమేసి...ఆమెతోసహా లోని కెడతాడు. పది నిముషాలు గడిచేసరికి సరికొత్త ముస్తాబుతో ఆ అమ్మాయితోసహా తిరిగి తయారవుతాడు స్కూటరు దగ్గరకు. వారిద్దరూ కిలకిలా నవ్వుతూ తుళ్లుతుంటుంటే చిలకాగోరింకలు పలకరించుకున్నట్లుంటుంది.

అతనిచేత బతిమాలించుకుని మరీ స్కూట రెక్కాలని ఆమె సరదా! చివరకు ఆమెచేతే బతిమాలించుకుని ... స్కూట రెక్కించుకోవటం అతని చాకచక్యం !

* * *

"అమ్మగోరూ ! అబ్బాయిగోరికోసరమేనా తవరలా నిలుసుని సూత్తుండారు : వత్తారులెగండి! ఆఁ! అన్నట్టు ఇయ్యాల అన్నంలోకేం కూర సేయమంటారు."

రాజమ్మ పిలుపుతో యీ లోకంలో పడింది విశాలాక్షమ్మ. రాజమ్మ ఆ యింట్లో వంటమనిషే కాదు, పనిమనిషి గూడాను. వంటపని, ఇంటిపని చాలా ఓపికగా చేస్తుంది. పని ఎంత ఎక్కువగా వున్నా ... ఎంత తొందరపెట్టినా విసుక్కోదు ... కసుక్కోదు. ఓపికగా చేసుకుపోతూనే వుంటుంది. చాలా నమ్మకస్తురాలవటంవల్ల... నా అనే వారెవరూ లేకపోవటంవల్ల ఇరవైనాలుగ్గంటలూ తనదగ్గరే వుంచుకుంటుంది విశాలాక్షమ్మ. రాజమ్మ తిండి బట్ట... చిల్లర ఖర్చులూ అన్నీ తనే భరిస్తుంది. రాజమ్మ తనకంటే పెద్దదవటంవల్ల ఓ రకమైన అభిమానంగూడా వుంది విశాలాక్షమ్మకు. అందుకనే రాజమ్మను ఏమే ఒసే అని పిలవదు.

"అవును రాజమ్మా ! వాడికోసమే ! వాడింకా రాలేదు. ఏ స్నేహితులతో ఏం కబుర్లతో మునిగి పోయాడో ఏమో ?" కొడుకుమీద ఆపేక్షను ప్రదర్శించుకుంది విశాలాక్షమ్మ.

"అమ్మగోరూ ! తవరే మనుకోనంటే ఓ సిన్నమాట."

"చెప్పు రాజమ్మా !" రాజమ్మ సలహాలు తనకు నచ్చుతాయనే నమ్మకం వెల్లివిరుస్తోందామె మాటలలో.

"అబ్బాయిగారికో బంగారు బొమ్మలాంటి కోడలుపిల్లను సూసి ముడెట్టేశారనుకోండి ! అప్పుడబ్బాయిగోరు స్నేహితులంటూ బజారులో ఇంతసేపు తిరుగాడుకోరుగా ? కాలేజీ ఒగ్గెయ్యగానే ఇంటికి లగెత్తుకొత్తారుగా !!"

"అవును రాజమ్మా ! నువ్వన్నది అక్షరాలా నిజం ! ఆఁ! దాని సంగతి నే నాలోచిస్తాగానీ ... ఏం కూర చెయ్యమనికదూ అడిగావ్ ! ఉల్లిపాయ ముక్కలు బాగా వేసి...కాకరకాయముక్కలు కోసి... నూనెలో వరిగా వేయించు. రఘుకా కూరంటే ప్రాణం." తన ఆలోచనల కంతరాయం కలగగూడదన్నట్లుగా రాజమ్మకు పని పురమాయించింది విశాలాక్షమ్మ.

"అలాగే నమ్మగోరూ ! సిటికెలో సేసేత్తాను." రాజమ్మ వంటింట్లోకి నిష్క్రమించింది. అక్కడున్న వాలుకుర్చీలోకి మేను చేరవేసింది విశాలాక్షమ్మ.

* * *

అవును – రఘు యీ మధ్య కాలేజీనుంచి నేరుగా యింటికి రావటంలేదు. స్నేహితులతో కబుర్లు షికార్లతో కొంతసేపు గడిపి సాయంత్రం ఆరు ఏడింటికిగాని కొంపకు చేరటంలేదు. తన రఘుకేం తక్కువ ? చక్కగా వుంటాడు పచ్చని పసిమిఛాయతో. తగినంత ఎత్తు.... దానికి తగిన లావు...వుంగరాల జుట్టుతో...కొనదేలిన ముక్కుతో

(32వ పేజీ చూడండి)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము హెర్నియా చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును వరిబీజము(బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ రండి
డా॥ దేవర. [illegible]
[illegible]



PHARMA-MEDICO (INDIA) PVT LTD
BOMBAY 60 NB
ఏజెంట్లు (1) సిటీ ఫార్మా [illegible], భవనారాయణవీధి, విజయవాడ— 1, (ఆం ప్ర)

WHEN NATURE FAILS
H New ... పొడుగు కాగలరు Super (2 నుండి 8 అం వరకు హామీ) eight
For Super Heihtness
[illegible] HYTEX [illegible] వాడండి [illegible] పురుషులు కూడా పుచ్చుకోవచ్చు HYTEX is a great name and meant for popular people
[illegible] 1 (20 Tabs) Rs 4.75 [illegible] 3 Phails (60 Tabs) Rs 14-25 Postage free
SCIENCE HAS SOLVED THE PROBLEMS
STOP GREY HAIR [illegible] (Feel) Unobtainable anywhere else in the world [illegible] BAL KALA TEL New Brilliantine Hair Colour [illegible] Rs 4 only [illegible] Rs 8 80 [illegible] రంగువేసుకున్నట్లు [illegible]
(Correspond in English)
M/s. VICTORIA COMMERCIAL COY, AMW (5-76) Flat Door No 3383X, Post No 1 Ambala Cantt-133001 (N I)

# కను విప్పు

(20వ పేజీ తరువాయి)

మెరిసే కళ్ళతో చూపరుల నాకట్టుకుంటాడు. తండ్రిపోయిన తరువాత కూడా ఏ లోటూ రానీయకుండా పెంచింది తను. శ్రద్ధగా చదివి ఎం. ఎస్‌సీ. పాసయి కాలేజీ లెక్చరర్ ఉద్యోగం సంపాయించుకున్నాడీ గుంటూరు పట్నంలో. వాడి సౌఖ్యంకోసం మొగా వసతిగల ఈ యిల్లు బ్రాడీపేటలో నాల్గవ లైనులో పదమూడవ అడ్డరోడ్డులో తీసుకుంది తను. తనకూ ఉంది!... బాగా చదువుకున్నదీ, దిదివి దీపం పెట్టుకొనేటంత అందంగల చిన్నది కోడలుగా రావాలని! సంబంధాలు ఎల్లు మూలలనుంచీ తోపోల్లులుగా వస్తున్నాయి. లక్షణమైన సంబంధమొకటి చూసి రఘుతో ఓ ఇంటివాణ్ణి గనక చేసేస్తే... వాడికా పనికిరాని స్నేహితులతో బాతాఖానీ అవసరమేముంది? రాజమ్మ అన్నట్లుగా కాలేజీ వదలగానే 'ఎక్కడే? నా పెళ్ళామెక్కడే?' అంటూ పరుగెత్తుకుంటూ రాడూ? వాళ్ళిద్దరు హాయిగా సంతోషంగా కబుర్లు చెప్పుకుంటుంటే ఇందాకటి నవదంపతులమాదిరిగా.. తను కానివ్వవోయే స్కూటరు వాహనం మీద రోజూ సరదాగా షికారుకో. సినిమాకో బజారుకో వెళ్ళివస్తుంటే తన హృదయం ఆనందంతో పొంగిపోదూ? కాని రఘు ఈ విషయాన్నంత గట్టిగా పట్టించుకున్నట్లు కనుపించటం లేదు. "ఏరా నాయనా? ఎప్పుడు ఈ యింట్లోకి కోడలు పిల్ల అడుగు పెట్టేదంటే ...?" చిరునవ్వుతో కొట్టిపారేస్తుంటాడు. "ఇప్పుడేం తొందర రదే అమ్మా! నా పెళ్ళికి!" అంటూ. వాడి తలకాయ పిచ్చివెధవ. అన్నిటికి సిగ్గు... మొహమాటమూను, పాతికేళ్ళు దాటాయిగదా! పెళ్ళికి తొందర ఇప్పుడు కాకపోతే .వాడు ముసలివాడయ్యాకనా! లాభం లేదు ఇవ్వాళ రఘు రాగానె అమీ తుమీ తేల్చేయాలి! పెళ్ళిళ్ళ పేరయ్యగారు రోజూ పని గట్టుకుని మరీ తన యింటికి వచ్చి ఓ సుదీర్ఘమైన సంబంధాల జాబితా యిచ్చి పోతూనే ఉన్నాడు, వచ్చినప్పుడల్లా ఓ వగ చెంబు కాఫీ సేవిస్తూ. వాటిలో నాలుగయిదు సంబంధాలు మెరికల్లాంటివి ఉన్నాయి. నాలుగింటిలోనూ పిల్ల పసిడి బొమ్మలా విద్యాధికురాలేనట. సకల సద్గుణసంపన్నట. యింకా కావలసిందేముంది? ఎన్నిక చేసుకోవటం మిగిలింది. తను ఎప్పటిలా [illegible] తీసేస్తే ఇవ్వాళ [illegible] వాడు రాగానే [illegible] ముసిముసిగా "ఒరే అబ్బాయ్ రఘూ! [illegible] పోయినారా ఇంట్లోంచి!" అంటుంది తను [illegible] కోపముంటూ ముస్తరిగా. "ఏమిటమ్మా! ఏమయింది? నేనున్నాగా [illegible]" అంటూ [illegible] రఘు [illegible] మెత్తటి హృదయం కల మనిషి వాడు!

"కాక ...!" అంటుంది తను ఇంకా బింకాన్ని వదలిస్తూ. "చెప్పమ్మా నా తప్పు [illegible] సవరించుకుంటాను!" అంటూ ప్రాధేయపడతాడు. వాడికి అమ్మంటే ఎంతో ప్రేమ! గౌరవం! తన మాటను జవదాటటం వాడు ఇష్టముండదు. "మాట ఇస్తావా మరి?" అంటుంది తను. "ఇవ్వాలేం? చెప్పేదు పిచ్చినాయన?" "సరే" అంటాడు. "ఏదేం? కుదరదురా అబ్బాయ్!" అంటూ [illegible] తను తన [illegible] బయట పెట్టిందనుకో విషయం. "రాజమ్మ ఎప్పుడూ [illegible] మనమలయిపోతూనే అంటుంది గదా! నాకయితే [illegible] వెళ్ళిపోతుంటావు గదా! మళ్ళా ఉదయం భోజనంచేసి కాలేజీకి వెడితే సాయంత్రం వరకూ రావుగదా! అంతవరకూ ఇంత ఇంట్లో ఒంటరిగా కాలమెలా గడపాలిరా నేను? ఓ బుల్లి [illegible] ... వాడి [illegible] గంటలు [illegible] అంటూ యిల్లు [illegible] గానే సరికాదురా! పిల్లా పాపలతో ఇల్లు కళకళలాడుతుండాలి! అప్పుడే ఇంటికి కంటికీ వెలుగు! అందుకని నువ్వు నాకో మాటివ్వా[illegible] కని యిచ్చేయాల్సిందే!"

"నేనూ నీకు [illegible] ఏమిటమ్మా ఈ [illegible]? [illegible] వాడు [illegible]" [illegible] తను.

"ఒరేయ్! [illegible]! ఏ [illegible] నా దగ్గర కాదురా పప్పులు వేయటానికి [illegible] కోడలు [illegible] వెతికి పట్టుకురా నాయనా! ఆ అర్థం తెలిసిందా!?"

తన హాస్యానికి పగలబడి నవ్వుతాడు రఘు. ఆ సంతోషంలోనే వాణ్ణి పెళ్ళి సంబంధాలు చూడటానికొప్పిస్తుంది తను ముందుగా ఆ హైదరాబాదు సంబంధం చూడాలి అన్ని విధాలా బాగున్నట్లుంది పెళ్ళిళ్ల పేరయ్య మాటలను బట్టిచూస్తే. ఎంతో బాగుంటుంది ! ఆ లమ్మాయి కోడలుగావస్తే. ఏమైనా ఎవరైనా కోడలుగారానీ . తను కన్న కూతురిలా చూడాలి ఆమెను కట్టుకున్న భర్తకోసం కన్నవారిని తన వారందరినీ వదులుకుని అత్తింట అడుగు పెట్టే కోడలును ... తను హృదయపూర్వకంగా ఆహ్వానించాలి తన వంశాభివృద్ధి కారకురాలయిన ఆమెను సాదరంగా ప్రేమగా చూడాలి అత్త అనే అభిజాత్యాన్ని .. అహంకారాన్ని ప్రదర్శించి ఆమె మనసు గాయపరచకూడదు ఆమె చేత కన్నీరు పెట్టించకూడదు కోడలు కన్నీరు ఇంటికి ఉసురు !

రాజమ్మ వచ్చి వరండాలో లైటువేసింది. చీకట్లను పారద్రోలి వెలుగు పరచుకొంది వరండాలో "అమ్మగారెదో ఆలోచనలో ఉన్నారు ! పలకరిస్తే ఏం బాగుంటది ?" అనుకున్న రాజమ్మ ఏదో పనికోసం వంటింట్లోకి వెళ్ళిపోయింది మళ్ళీ.

అత్త అనే పదాన్ని పదిసార్లు తలుచుకోటంతో బయట అంత వెలుగు వెల్లివిరుస్తున్నా విశాలాక్షమ్మ మనసునిండా .. చీకట్లు ముసురుకున్నాయి అత్త అత్త . అత్త కసిగా ... కక్షగా పళ్ళు పటపట నూరింది ఆమె మనసు గతంలోకి దూరి .

# క ను వి ప్పు


విహారం చేయసాగింది

* * *

"అమ్మాయ్ విశాలా !" గట్టిగా కేక పెట్టింది సరస్వతమ్మ. తల్లి కేకవిని హడావుడిగా వంటింట్లో కొచ్చింది విశాల .. పరుగులాటి నడకతో ... "ఏమిటమ్మా ?" అంటూ కన్నెవయసు ప్రసాదించిన యవ్వనంతో అపురూప సౌందర్యం పోటీ పడుతోంది విశాలలో అసలుపేరు వి శా లా క్షి అయినా . విశాలని పిలిపించుకోటమే బాగుంటుంది

"ఏవిటమ్మా ఏవిటే బంగారుతల్లీ ! ఇవ్వాళొక్కరోజు స్కూలుకు శెలవు చీటీ పంపించు – పక్కింటి పద్మజతో. వాళ్ళొస్తున్నారు ! నిన్ను చూసుకోటానికి మీ నాన్నగారెంతో హడావుడిచేసి ఇప్పుడే బజారెళ్ళారు ఇంట్లోకి కావలసినవి తెప్పించటానికి." కూతురువైపు ఆపేక్షగా చూసింది సరస్వతమ్మ నాతల్లి అత్తింట్లో చక్కగా సుఖపడుతుంది అని ఆకాంక్షించిందా తల్లిమనసు.

దానిక్కారణం లేకపోలేదు విశాల తండ్రి వెంకటామయ్యగారికి పదిహేనెకరాల సుక్షేత్రమైన మాగాణీ ఉంది. బంగారం పండుతోందా పొలంలో. ఇంట్లో పుష్కలమైన పాడి ఉంది ఇవిగాక ఇంట్లో ఓ యాభై నవర్సుల బంగారముంది. బోలెడంతమంది నౌకర్లు చాకర్లు విశాల ... తల్లిదండ్రులకు ఏకైక సంతానం కావటంతో అల్లారుముద్దుగా పెరుగుతోంది పుట్టింట్లో.




విశాల చదువుమీద పెద్ద ఆశలు లేవు అల్లా దండ్రులిరువురికి ఏదో చదువనూ రాయనూ వస్తే చాల్లెయ్యా ! అంతకన్నా చదువుల్నేం జేసుకుంటాం ?! అన్నట్టుగా స్కూల్లో జేర్పించారు విశాలను కాని విశాల తన బుద్ధి కుశలతవల్ల ప్రతి క్లాసులోను ఫస్టుగా రావటంతో స్కూలుఫైనలు వరకూ సాగింది విశాల చదువు.

ఆడపిల్లకు యుక్తవయస్సు రాగానే పెళ్ళి చేసి పంపెయ్యాలనుకునే రోజులవి ఇప్పటిలాగా పాలికేళ్ళు ముప్ఫయ్యేళ్ల వరకూ ఆడపిల్లలకు పెళ్ళికాకుండా ఉండడం సాంఘిక నేరంగా భావించబడే రోజులవి అందుకని స్కూలుఫైనలింకా చదువుతుండగనే విశాలకు పెళ్ళి సంబంధాలు చూడసాగారు వెంకటామయ్యగారు పక్క పల్లెటూళ్లో ఉన్న సంబంధం నచ్చిందాయనకు కుర్రాడి పేరు సాంబమూర్తి కండలు తిరిగిన శరీరంలో బలిష్టంగా అందంగా ఉంటాడు వయస్సులో, అందంలో అమ్మాయికి ఈడుజోడు తండ్రి పోతే .. స్కూలు చదువుకు స్వస్తి చెప్పి . తండ్రి మిగిల్చిన ఇరవై ఎకరాలు స్వయంగా వ్యవసాయం చేస్తున్నాడు తమలాగే పాడీ పంటా పుష్కలంగా ఉన్న కుటుంబం తల్లి నరసమ్మ వ్యవహారదక్షురాలు ఆమె సహాలతో ఆయిల్లు ధనధాన్యాలతో తులతూగులోందని గ్రహించారు వెంకటామయ్యగారు విశాల తల్లి సరస్వతమ్మకూ్కడా ఈ సంబంధమెంతో నచ్చింది కూతురు అత్తింట సుఖపడటమే ఆమె ధ్యేయం ! తమ ఆస్తీ వాళ్ల ఆస్తీ అనుభవిస్తూ కూతురు లక్ష్మీదేవిలా కళకళలాడుతుందని భావించి వెంటనే ఒప్పేసుకుంది; దాని కారణంగానే ఈనాటి పెళ్ళిచూపుల తతంగం జరగబోయేది

"ఏమో బాబూ ! నాకు సిగ్గేస్తుందే" గునిసింది విశాల...తల్లిదగ్గర తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్నపుడు కాబోయే గారి అందచందాలు గురించి పొంచి వింది విశాల ఆమె అంతరంగం సంతోషంతో చిలిపిగంతులు వేసింది ఆశలు . కోర్కెలు మనసులో మొసులెత్తాయి పైగా పెళ్లిచూపులనాటి అనుభూతి ఎలా వుంటుందో తెలుసుకోవాలనే తపన. పైకి మాత్రం కావాలనే అలా అంది తల్లిదగ్గర.

"పెళ్ళి చూపులకే ఇలా సిగ్గేస్తోందే ! అంటూ ముడుచుకుపోతే రేపు కాపురమెలా

చేస్తావే! మీ ఆయనతో? అంతా చోద్యం గాకపోతేను! వెళ్ళు వెళ్ళు! నే చెప్పిన పని చేసిరా! సాయంత్రం నిన్ను బాగా అలంకరించటానికి మీ స్నేహితురాళ్ళని రమ్మని చెప్పులారే!'' తిరిగి తన పనిలో మునిగిపోయింది సరస్వతమ్మ

''ఛీ! పోమ్మా!'' మనసు గాలిలో తేలిపోతుండగా అక్కడినుంచి పరిగెత్తింది విశాల.

* * *

విశాలను అతిలోక సుందరిలా అలంకరించారు సాయంత్రం స్నేహితురాండ్రు ఇంట్లో నాలుగురకాల పిపి, కారాలు చేయించింది సరస్వతమ్మ సరిగ్గా నాలుగవ్వగానే ఎడ్లబండిలో దిగారు కాబోయే వియ్యాలవారు ఎదురువెళ్ళి నరసమ్మ సాంబమూర్తులను సాదరంగా సగౌరవంగా లోనికి తీసుకొచ్చారు వెంకట్రామయ్య సరస్వతమ్మలు ఇక పాలేళ్ళ హడావుడి ఇంతా అంతా కాదు వియ్యాలవారికి కాళ్ళు కడుక్కోటానికి నీళ్ళందియ్యటం. తువ్వాళ్ళందివ్వటం నట్టింట్లో మంచాలు వాల్చి తెల్లటి దుప్పట్లు పరచటం కుర్చీలు అటూ యిటూ సర్ది వియ్యాలవారికి ఏలోటూ జరక్కుండా చూడటం వారి పనులు! పెళ్ళి చూపులు

# కనువిప్పు

సక్రమంగా సలక్షణంగా జరిగిపోయాయి సాంబమూర్తిని విశాల క్రీగంట చూసి సిగ్గుతో సంతోషంతో తలమునకలయిపోయింది సాంబమూర్తి విశాల జగన్మోహన సౌందర్యాన్నిచూసి మేను మరచిపోయాడు. సరస్వతమ్మ వెంకట్రామయ్యలే ఎక్కువగా నరసమ్మతో అవీ యివీ మాట్లాడారు. నరసమ్మ మాత్రం.. బింకంగా ఉండి ''ఆఁ!'' ''ఊఁ!'' అంటూ వింటూ కూర్చుంది వియ్యపురాలికి ఆ మాత్రం బెట్టు సహజం! అని సరిపుచ్చుకున్నారు సరస్వతమ్మా వెంకట్రామయ్యలు. పిల్లవాని అంగీకారం క్షణాలలో లభించడంతో కట్నాలు లాంఛనాలు గూడా నిర్ణయింపబడ్డాయి ''ఈ కట్నాలు లాంఛనాలు మొక్కుబడికేగానీ వదినా రేపు ఈ ఆస్తంతా దానికేగా! అహ! అల్లుడికేగా!'' అని సరస్వతమ్మ అనగానే నరసమ్మముఖం వికసించింది. మరోవారం తిరిగేసరికల్లా.

ఆకాశమంత పందిరి భూదేవంత ముగ్గులన్నట్టుగా పరమవైభవంగా జరిగిపోయింది విశాల వివాహం. ఆపోశన కార్యక్రమం కూడా అత్యంత వైభవంగా జరిపించారు విశాల తల్లిదండ్రులు అత్తవారింటికి పంపిస్తూ విశాలకెలా మసలుకోవాలో చెప్పి నరసమ్మతో ''మా అమ్మాయిని మీ చేతుల్లో పెడుతున్నం! ఎలా చూసుకోంటారో ఏమో అంతా మీ దయ'' అంటూ ప్రాధేయపడ్డారు నరసమ్మ ఏం ఫరవాలేదన్నట్టుగా భావయుక్తంగా నవ్వింది. తృప్తిగా నిట్టూర్చారు. విశాల తల్లిదండ్రులు విశాల మనసు మనసులోలేదు కొత్త జీవితం.. కొత్త అనుభవాలు. గిలిగింతలు. పులకింతలు అబ్బ! ఎంత మధురం వివాహజీవితం ఆయనెంత మంచివారు! ఎంత కొంటెవారో గూడాను! అత్తగారుగూడా ఎంత మంచివారు! అంతవరకూ నోరు మెదిపి ఒక్క మాటన్నా అన్నారుగాదు! అత్తింట అడుగుపెట్టిన విశాల తన జీవితం స్వర్గతుల్యమే అనుకుని మురిసిపోయింది మధురోహలతో పరవశించిపోయింది. ''భగవాన్! నాకింకేమీ వద్దు! ఈ జీవితం చాలు!'' అనుకుని తృప్తిపడిపోయింది.

(ఇంకా వుంది)

---

7-5-1976 శుక్రవారం మొదలు
13-5 1976 గురువారం వరకు

# వారఫలం

మహేష్


మేషం — వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి మిత్రుల సహాయం లభిస్తుంది అనవసరమైన సందేహాలు కలుగుతాయి ఇం... నిమిత్తం ప్రముఖులను కలుసుకోగలరు ప్రయోజనకర పరిచయాలు ఏర్పడతాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృషభం — ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ప్రయాణాలు వాయిదా పడతాయి సాహసిక వ్యవహారాలు లభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు - ఆరోగ్యం బాగుంటుంది పుణ్యకార్యాలు చేస్తారు

మిదునం — రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది స్త్రీలకు- బంధుమిత్రులను కలుసుకొంటారు సంతోషకరమైన వార్తలను వింటారు

కర్కాటకం — మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది స్త్రీలకు - ఆరోగ్యం బాగుంటుంది శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది

సింహం :— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది మీ ప్రయత్నాలు ఫలిస్తాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. సాహసిక వ్యవహారాలు లాభించ



సీరియల్

# కనువిప్పు

వడ్లమన్నాటి లక్ష్మీప్రసన్న

*(గత సంచిక తరువాయి)*

నరసమ్మ కొత్తకోడలు ఎలా ఉంటుందో చూద్దాం! అనుకుంటూ అమ్మలక్కలంతా బిలబిల్లాడుతూ వచ్చారు ... పనులు మానుకుని. అప్పుడు ఉదయం ఏడుగంటలయింది. సాంబమూర్తి అప్పటికే పొలానికి వెళ్ళిపోయాడు ఎడ్లబండిని తోలుకుని. స్నానంచేసి జడ వేసుకుని బొట్టు పెట్టుకుని తల్లో మందారపువ్వు తురుముకుంది. "ఏ కోడలు కేసుమ్మా నరసమ్మా! కుందనపు బొమ్మయి లేను!" అంటూ ప్రశంసించారందరూ. నరసమ్మ ఏమీ మాట్లాడలేదు. కొన్ని క్షణాలు విశాలనింకా తనివితీరా చూసి వెళ్ళిపోయారక్కయ్యలు.

"ఏమేవ్! ఎక్కడ చచ్చావ్!" అన్న అత్తగారి గావుకేక విని పనిమనిషి ఆలస్యంగా వచ్చినందుకు మందలిస్తోంది గాబోలని ఇంట్లో మంచంమీదే కూర్చుండి పోయింది విశాల. ఆమె మనసు నిండా సాంబమూర్తి చిలిపి చేష్టల మీద ఆలోచనలే! దబ దబమంటూ నడచివస్తున్న అడుగుల చప్పుడు విని ఛటుక్కున తలతిప్పి చూసింది. అంతే!! నిర్ఘాంతపోయింది విశాల. అయితే...అయితే...

ఇందాకత్తగారన్న మాటలు తననుద్దేశించి అన్నవేనన్నమాట! "ఏమేవ్ ఎక్కడ చచ్చావ్!" ఎంత కఠినంగా పరుషంగా మాట్లాడిందత్తగారు! ఇంతవరకూ తను పుట్టింట్లో పీసమెత్తు మాట గూడా పడలేదు తల్లిదండ్రులతో సరిగదా! తననో అపరంజి బొమ్మలా పెంచారు! అసలు అత్తగారికి తన మీదాగ్రహం ఎందుకు వచ్చింది? ఏమిటీ ఉగ్రనరసింహావతారంతో చీపురుకట్ట పుచ్చుకుని నిలబడింది? తనేం తప్పు చేసిందని! మనసులో నుంచి వుబికి వస్తున్న దుఃఖాన్ని అసహాయంగా అణుచుకుని...లేచినిల్చుని ఎలాగో గొంతు పెగుల్చుకుని 'ఏమిటత్తగారూ నేనేం తప్పు చేశాను...?' అంది విశాల అమాయకంగా ముఖం పెట్టి.

"ఏం చేశావని ఎదురు మాట్లాడుతున్నావుటే ఇంకా ... నువ్వేం చేశావో నీకు తెలియకుండానే ఉందటె? సిబ్బి ముఖం నువ్వూను!"

విశాల మనసు మూగగా రోదించింది. "అమ్మలక్కలకు తను కుందనపు బొమ్మ! అత్తగారికి మాత్రం అట్లసిబ్బి ముఖం! హుం! అదలా ఉంచి నీకు తెలియదా నువ్వేం చేశావో? అంటుందేమిటేది?"

"మీ రేమంటున్నారో తెలియటంలేదత్తగారూ!" అంది విశాల బిక్కుబిక్కుమంటూ.

"తెలియదే! తెలియదు! పుట్టింట్లో సరిగ్గా నేర్పితేనేగా తెలియటానికి. మా బాగా ఉందమ్మా ఆ తల్లి పెంపకం ఈ పిల్ల తీరూను!"

ఏదో పని చెయ్యాలని ఆవిడ వుద్దేశ్యమయింటుందని ఊహించింది విశాల. "దాని కింత రాద్ధాంత మెందుకూ? చెయ్యి! అని చెపితే తను చెయ్యనని ఏమీ అనలేదుగా!" అని మనసులో అనుకున్నది విశాల.

"ఏ పని చెయ్యాలో చెప్పండత్తగారూ! చేస్తాను! ఇంత మాత్రానికే మా అమ్మ మా టెందుకులెండి" అంది బయటకు.

"అంటానే అంటాను! మీ అమ్మనేగాదు అవసరమయితే మీ అబ్బనుగూడా అంటాను— నువ్వు చేసే పనులకు అనక వదిలిపెడతా ననుకుంటున్నావేమిటి? అసలిప్పుడెంతయింది... ఎంతయిందీ అంట! సూర్యుడు బారెడు పైకొచ్చాడు గదా! నాపసానిలా సింగారించుకుని ఇంట్లో మంచంమీద కూర్చుని కులుకుదామనుకున్నావా? చీపురు తీసుకొని ఇల్లూ వాకిళ్ళూ ఊడవాలని తెలియదూ?" తర్జనితో బెదిరిస్తూ అంది నరసమ్మ.

"పనిమనుషుల్లేరా అత్తగారూ?" అంది మెల్లగా.

"ఉంటారే! ఉంటారు! ఇది మీ పుట్టిల్లు కాదు! అడుగడుక్కూ పనిమనుషులుంటానికి! మీ ఇంట్లోలా పనిమనుషుల్ని నౌకర్లని పెట్టుకుంటే ఇక చిప్ప చేతి కొచ్చినట్టే! ఇన్నాళ్ళనుంచీ ఈ పనులన్నీ నేనే చేసుకుంటున్నాను. కోడలును తెచ్చుకున్న తర్వాత నాకేం ఖర్మ! ఊఁ! పద! ఇంకా నిల్చున్నావే! గడకర్రలాగ! ఇదుగో చీపురు ఇల్లు వాకిళ్ళు అద్దంలా శుభ్రంగా ఉండకపోతే ఊర్కోను! తెలిసిందా?" అంటూ చీపురు తన ముఖాన పారేసి విసవిసా నడుచుకుంటూ దొడ్లోకి వెళ్ళిపోయింది.

విశాలకి అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఇదన్నమాట అత్తగారి నిజస్వరూపం! ఇదన్నమాట! ఆమె ఇంతకు ముందు పాటించిన మౌనానికంతరార్థం! సరే! తప్పేదేముంది? అత్తవారింటి కొచ్చిన కొత్తకోడలు చెయ్యనని... అలవాటు లేదని అంటానికెలా వీలవుతుంది? అని తర్కించుకున్న విశాల పమిటకొంగుతో కళ్ళు తుడుచుకుని చీపురు తీసుకుని వాకిట్లోకి నీరసంగా నడిచింది.

* * *

ఎండలో తను వాకిలి ఊడుస్తుంటే పక్కింటి ఆడవాళ్ళు ఒకరిద్దరు అనుకునే మాటలు అప్రయత్నంగానే చెవినబడ్డాయి విశాలకు.

"చూడవే ఆ అత్తముండ కొత్తకోడలుతో అప్పుడే ఎలా పని చేయిస్తోందో?" అని ఒకామె అంటే ఇంకో ఆమె.

"ఏవిటో పాపం సుకుమారిలా ఉందా అమ్మాయి! ఈ రాక్షసిముండ చేతుల్లో ఏవుమతుందో ఏమో? అయినా మన కెందుకులే! ఆ దెయ్యం విందంటే ఇంత నోరేసుకుని మరీ పడుతుంది" అంటూ నూతిలో చేదవేసి నీళ్ళు తోడుకోసాగింది.

వాకిలి ఊడుస్తున్న విశాలకా మాటలతో నవనాడులు కుంగిపోయాయి. పులిగుహలో జొరబడ్డ మేకపిల్ల చందమయ్యిందన్నమాట! తన బ్రతుకు! మరి తన తల్లిదండ్రులకీమె గుణం ముందే తెలియదా? తెలిసుండదు. తెలిస్తే చూస్తూ చూస్తూ ఇలాంటిచోట పడేస్తారా తనను? వాళ్ళంతా

**జరిగినకథ:** 1 అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు విశాలను సాంబమూర్తికిచ్చి పెళ్ళి చేస్తారు సరస్వతమ్మ వెంకట్రామయ్యలు. విశాల అత్తగారు నరసమ్మ.

నిస్సత్తువ ఆవహించగా యాం త్రికంగా ఊడవ సాగింది విశా.

"ఏం మహారాణీ ! ఇంకా వాకిలి ఊడవ టమే కాలేదన్నమాట ! ఇలా అయితే ఇల్లు వాకిళ్ళు ఊడవటానికి నీకు రెండు రోజులు కావాలా ?"

నరసమ్మ వ్యంగోక్తులకు విశాల ముఖం చిన్నబోయింది. ఏమనలేక ఇంకా వేగంగా ఊడవసాగింది. మొత్తం ఊడుపు...వాకిట్లో నీళ్ళుచల్లి ముగ్గు వేసేవరకూ ఎన్నోసార్లు సూటీ పోటీలతో అదలించింది. నరసమ్మ పైగా చివరలో "నీలాంటి కోడలుంటే చాలు ... పొద్దెక్కిం తర్వాతగానీ నరసమ్మకు వాకిలి ఊడ్పించి నీళ్ళు చల్లించి ముగ్గు వేయించటం రాదనినిందమోసి చావాల్సిందే! నేను!" అంది గట్టిగా. ఆమె లనే మాటలు ఎదురింటి గుమ్మంలో కూచున్న మరో అత్త గారు వినాలని ఆమె తాపత్రయం.

అలవాటులేని, ఆపోశనం అవటంవల్ల ... విశాలకు నడుమంతా నెప్పిపుట్టి పట్టేసిన ట్లయింది. చేతివేళ్ల నరాలు పీకుతున్నట్లు బాధగా ఉన్నాయి. అప్పటికి టైము ఎనిమిది అయింది కాఫీ ఫలహారాల జాడే ఉన్నట్లు

లేదింట్లో. ఇదే పుట్టింట్లో అయితే ఈ పాటికి సుష్టుగా టిఫిన్ పెట్టే దమ్మ. గ్లాసుడు చిక్కటి కాఫీ కలిపి ఇచ్చి "చాలా ఇంకా కావాలా ? విశాల తల్లీ !" అనేది.

"కాఫీ కావాలి ! టిఫిన్ కావాలి !" అని



## రాలిన ముత్యాలు

......శ్రీ సోమసుందర్.......

పగలు కగ్గిపోయే
గాజు ముక్కల్ని
వజ్రాలనుకుని మురిసే నింగికి
పాపం – అవి పుట్టుమచ్చలని తెలియదు!

అత్తగార్నెలా అడగ్గలదు. అందుకని ఆకలి కడుపుతో అలాగే కూర్చుండిపోయింది సెట్టింట్లో.

“ఏం పాపం అలిసొచ్చిందా? ఇదుగో! కాఫీ కలుపుకొచ్చాను. సేవించు పాపం!” అంటూ ఓ చిన్నగ్లాసు విశాలముందు నేల కేసి రకీమని కొట్టినట్టు పెట్టింది. దానిలో ఎక్కడో అడుగుభాగాన ఓ రెండు గుక్కల కాఫీ ఉంటుందేమో! తను మాత్రం ఓ చెయ్యపు గ్లాసు అంచులవరకూ కాఫీ పోసు

కనువిప్పు

కుని చిద్విలాసంగా పీలుస్తూ తాగసాగింది. చివ్వున కళ్లల్లో నీళ్లు తిరిగాయి మళ్లీ విశాలకు. అది అత్త గమనిస్తే ఇంకెంత గొడవవుతుందోనని తల దించుకునే ఆ చాలీ చాలని కాఫీ తాగేసింది. పొద్దున్నే వెళ్లిన కొడుక్కు రహస్యంగా దిబ్బరొట్టె పొట్లం కట్టిచ్చిందని... ఇందాక తన ఎమ్మెలక్కలు పరామర్శిస్తున్నప్పుడు అత్త ఆ మిగిలిన పెద్ద ముక్కకాస్తా మింగేసిందని విశాలకేం తెల్సు పాపం?

“గటగటా కాఫీ తాగావుగా ఇంకా ఆ ఏడుపుముఖ మెందుకూ? పద పద! దొడ్లో అంట్లు అట్టాగే ఉండిపోయినయ్! ఊరికే ఇంత చింతపండు వాటి ఏదానపెట్టే కొంప గుండం చెయ్యక తళతళలాడేట్లు తోము. పసి మరక కనిపించిందో...” ఉరుముతూ ఆజ్ఞాపించింది నరసమ్మ. మెల్లగా అడుగులు వేసుకుంటూ దొడ్లోకివెళ్లి అక్కడున్న అంట్లను చూసి నివ్వెరపోయింది విశాల. ఇంట్లో మనుషులు పెద్దగాలేరు ఇన్ని అంట్లు ఎలా వచ్చాయో ఆమె కర్థం కాలేదు. కక్కలేని బాధ మింగివేసి ఇసుకతో కొంచెం చింతపండుతో అంట్లు తోమటం మొదలు పెట్టింది. అంట్లు తోలిచేటప్పుడు ఆమె కన్నీళ్ల నుండి రాలేకన్నీటి బిందువులు గూడా ఆ నీటిలో కలిసిపోతున్నాయి. నీ కన్నీటికి ఇంట్లో విలువలేదుసుమా! సానుభూతి లభించదు సుమా! అన్నట్టుగా. అంట్లు తోమిన తరువాత అరచేతులు చూసుకున్న విశాలకు మంట పెడుతున్న బొబ్బలు కనిపించాయి. “హా! నందనవనం నా జీవితం!” అనుకుంది. అంతేగాదు తనలో తాను తర్కించుకుంది. ఒకవేళ తనదే తప్పేమోనని... పని చెయ్యటం అలవాటులేక పని కొత్తగా చెయ్యాల్సి వచ్చేసరికి అనవసరంగా బాధ పడుతున్నానేమోనని పశ్చాత్తాపపడుతూ.

(29వ పేజీ చూడండి)



ఎ. ఎస్. క. విజయవాడ

నాకు 14 సం. లు నా చిన్నప్పుడు రెండవ సంవత్సరములో కాలికి పోలియో వచ్చినది. నాకు కుడి కాలు మీద చెయ్యివేసుకుని నడుచుటఅలవాటు చేసుకొన్నాను. క్రమేపి నాకు ఎడమవైపువ గూని వచ్చినది. నా కాలు రాకపోయినను, గూని పోవుటకు మార్గము తెల్పండి.

ఇలా ప్రత్యేకంగా, ఒక రోగం వల్ల దానిని పరిపుచ్చుకోవటానికో మేలు కలుగజేసుకోవటానికో కొన్ని మార్గాలు అవలంబించినప్పుడు మీకు కలిగినట్లే ఇతరులకూ రాగల అవకాశం ఉన్నది.

మీరు మీ "గూని"కి కొన్ని వ్యాయామ చికిత్సలు పొందటం చాలా మేలు కలుగ చేస్తుంది. వేరే ఇతర మార్గాలేవీ లేవు.

(18వ పేజీ తరువాయి)

అలవాటు చేసుకుంటుంది సర్దుకు పోగలుగుతుంది కాని అత్తగారి సాధింపు నెలా భరించగలదు? ఇదీ ఆమె ఆవేదన

* * *

మిట్టమధ్యాహ్నానికల్లా పొలం పని కొంత పూర్తిచేసి భోజనానికింటికొచ్చాడు సాంబమూర్తి విశాలవైపు ఓరగా చూసి నవ్వాడు. జీవంలేని నవ్వొకటి తనూ నవ్వింది విశాల.

భర్తకు తను భోజనం వడ్డించబోతుంటే వారించిందినరసమ్మ గుడ్లురిమిచూసి "పోనీ దాన్నే పెట్టనీయ్యమ్మా!" అన్నాడు మెల్లగా సాంబమూర్తి

"నీకేమన్నా మతి పోయిందా ఏమిట్రా! కొత్త కోడలు నప్పుడే కష్టపెట్టమంటావుట్రా! ఆ పని ఈ పని చెప్పి" కొడుకును ఒక్క గదమాయింపు గదమాయించింది. దాంతో సాంబమూర్తి కిక్కురుమంటేఒట్టు!

అత్త గయ్యాళిగాదు గుండెలు తీసిన బంటు అని గూడా అర్థంచేసుకుంది విశాల. వెంటనే మళ్లీ పొలమెళ్లిన సాంబమూర్తి రాత్రి ఏడింటికిగాని తిరిగి రాలేదు

ఆ రాత్రి సాంబమూర్తి కౌగిలిలో పరవశించేటప్పుడు మాత్రం ఆరోజల్లా అత్త పెట్టిన ఆరళ్లు మరచిపోగలిగింది విశాల

"ఎలా వుంది విశాలా నీకిక్కడ బాగుందా? అన్ని విధాలా సౌఖ్యంగా వుందా?" అని సాంబమూర్తి లాలనగా అడిగినప్పుడు నిజం చెప్పేద్దామా...తన మనసులో ఉన్న బాధంతా కక్కేద్దామా! అనిపించింది విశాలకు కాని వచ్చిన తొలి రోజుల్లోనే అత్తమీద చాడీలు చెప్పినట్లు వస్తుందేమో! దాని ఫలితాలెలా ఉంటయ్యోనని భయపడి మిన్నకుంది.

# కనువిప్పు

సాంబమూర్తి గూడా ఏదో కొత్త పెళ్ళాం మోజులో అన్నాడేగానీ.. నోరు పెట్టుకుని అమ్మతల్లిలా పడే తన తల్లిని ఎదిరించలేడని తనకూ తెల్సు కాని విరిసిన పువ్వులావున్న భార్య అందాల్ని ఆస్వాదిస్తున్నప్పుడు మాత్రం ఆమె కోసం ఏమైనా చెయ్యాలనిపిస్తోంది సాంబమూర్తికి అందుకనే విశాల......తన మనసు నోరు మూసి. . "మీరుండగా నాకేం లోటు? అన్నీ దివ్యంగా ఉన్నాయి!" అన్నప్పుడు ఆమెను ముద్దులతో కౌగిలింతలతో గుచ్చెత్తాడు

* * *

మరుసటి రోజు విశాలకు తిప్పలు మళ్లీ ప్రారంభమయాయి దొడ్లో పాడిగేదెొక్కటే ఉంది దానిని తోలుకెళ్లి మేపి తోలుకురావటానికి కనీసం ఓ కుర్రాణ్ణి గూడా పెట్టలేదు నరసమ్మ ఇంటివెనకాల పచ్చికబయలుంది కొంతమేరకు ..నాథుడులేని రాజ్యంలా అక్కడికి తోలుతుంది గేదెని...పాలుపితకటం అయిన తర్వాత అదికూడా నరసమ్మకు భయపడుతుందోఏమో! మళ్లీ సాయంత్రం నాలుగు నాలుగున్నరయ్యేసరికి పచ్చిక మేసి దొడ్లోకి వచ్చేస్తుంది మధ్యమధ్యలో మాత్రం నరసమ్మ ఓ రెండడుగులు వేసి ఉన్నావా గేదెమ్మా!! అన్నట్లుగా, ఆఁయ్! ఆఁయ్! అంటూ దూడరచినట్లుగా అరుస్తుంది. చిత్రం! టెలిఫోను పిలుపందుకున్నట్లుగా నేనిక్కడే వున్నానన్నట్లుగా అది దాని భాషలో జవాబు చెబుతుంది ఆ సమయంలో నరసమ్మ ఒక ప్రదక్షిణం చేసినట్లుగా వెళ్లి ఓ తట్టలో పేడకళ్ళన్నీ పోగుచేసుకుని వస్తుంది

ఇప్పుడు విశాలకు మరో కొత్త అనుభవం నేర్పబోతోంది నరసమ్మ పాచీ అంట్లు పూర్తయేసరికి మామూలు ప్రకారం రెండు గుక్కలు కాఫీ ఇచ్చి.

"ఏమేవ్! ఇట్రా" అంది అధార్టీగా విశాల రాగానే పేడకుప్ప చూపించి "ఇదిగో దీన్ని తొక్కు కాళ్లతో! కచ్చాపచ్చాగా! పిడకలు చెయ్యాలి!" అంది ఊక ముందేసుక్కూర్చుని

పేడ తొక్కటమెప్పుడూ ఎరగని విశాలకు వాంతి వచ్చినట్లయింది పని మనుషులు పాలేళ్లు చేయవలసిన పనులవి వాళ్లేమయినట్టు? ఎవరూ కనిపించరే అనుకొందివిశాల

అయినా అత్త గదమాయింపులకు భయపడి, అంతులేని అసహ్యంతోనే ఆపని చేసింది కాళ్లు కడుక్కునేటప్పుడు విశాల మనోభావాలు జుగుప్సకి ఆలవాలం గోడచాటుకు వెళ్లి కళ్లనీళ్లు గుక్కుకుంది విశాల

కాని కొన్ని రోజులు పోయేసరికి జీవితంతో రాజీకొచ్చేసింది విశాల.

వంటపని ఇంటిపని మొత్తం అలవాటు చేసుకుంది. ఇప్పుడామెకు అత్త ఏ పని చెప్పినా అసహ్యము అసహనమూ ఏమీ లేవు విషాదంలోనూ ఆనందాన్ని వెతుక్కునే మనస్తత్వాన్ని అలవాటు చేసుకొంది గంగిరెద్దులా పని చెయ్యటానికే నిశ్చయించుకుంది అలా చేస్తే .. అత్త ఏమీ అనకుండా ఉంటుందని తద్వారా మనశ్శాంతి లభిస్తుందని ఆమె భావన

* * *

విశాల ముఖంలో మొదటలో కనిపించిన కలలూ కోర్కెలస్థానే ఇప్పుడదోరకం నిర్లిప్తత కనుపించటం సాంబమూర్తి గమనించకపోలేదు. "ఏమిటి విశాలా? అలా వున్నావని ఎన్నిసార్లు తరచి అడిగినా చోటివ్వలేదు విశాల. గృహచ్ఛిద్రాలకు తానుగా కారణమవటం ఆమెకు సుతారమూ ఇష్టంలేదు. అందుకని సుతారంగా నవ్వుతూ "ఏంలేదు! నాకేం! నేను బాగానే ఉన్నానే!" అంటూ కప్పదాటు వేసింది 'గావున్ను' అనుకుని భార్య శరీరాన్ని తమకంతో నలిపివేసేవాడు సాంబమూర్తి. నిజానిజాలతనికేం తెల్సు?

ఓరోజు అమ్మాయిని చూసి వెళదామని విశాల తల్లి దండ్రులొచ్చారు తల్లి వళ్ళో వాలి బావురుమని ఏడావాలని...నాన్నతో చెప్పి అత్తను కసిదీరా తన్నించాలని అనిపించింది విశాలకు కాని దానివల్ల ఎవరికి నష్టం? తనకేగదూ! తన బతుకింతకన్నా అధ్వాన్నమవదూ!? అన్న ఆలోచన ఆమెనలాటిపని చేయకుండా వారించింది

నరసమ్మ వియ్యపురాల్ని, వియంకుణ్ణి ఎంతో మర్యాద చేసింది ఆమె ఆతిధ్యానికి ముగ్ధులైన విశాల తల్లి దండ్రులు తమ కూతురు బోలెడు సుఖపడి పోతోందనే భావించారు.

"కాస్త చిక్కినట్లున్నావే విశాలా" అన్న ప్రశ్నకు జవాబు తనవివ్వలేదు నరసమ్మ.

"ఊరు మార్పిడి గదమ్మా వదినా! నీటి మార్పిడి గూడాను! అందుకని ఏదో అలా

ఉంది ఈ నీళ్లపడి ఓ నెల రోజులు పోనీ ఇంకా వళ్లుచేసి నవ నవలాడిపోతుందనుకో!'' అంటూ సర్దేసింది

''ప్రస్తుతం ఉగ్గిర్లో పండగలేమీ లేవు గదా ! అమ్మాయినో నాల్గు రోజులు పంపుతారా ? ఉంచుకుని పంపుతాం !'' అంటే చాకచక్యంగా కాదనేసింది నరసమ్మ.

''అప్పుడే తీసుకెడతానంటే ఎలాగమ్మా ! పనీపాటలు బాగా వేసుండగాను. అదీగాక వాడికిప్పుడు రావటానికి పొలంపనుల్లో తీరుబాటులేదు ఇదిలేకుండా వాడు క్షణంసేపుండడు ఏదో అనుకున్నానుగానీ వదినా! మీ అమ్మాయి మొత్తానికి మా అబ్బాయిని కొంగున ముడేసుకుందనుకో !''

ఆ మాటలకు తృప్తిపడి విశాల తల్లిదండులిరువురూ వెళ్లిపోయారు ''అత్తగారు చెప్పినట్లు తూచ తప్పకుండా నడుచుకో '' అని చెప్పి.

* * *

కోడలు పనిపాటలన్నీ కుణ్ణంగా నేర్చుకుని ఓర్పుతో చేసుకుపోవటంలో నరసమ్మ ఇరకాటంలోపడింది గబుక్కున ఏ మాట జారదామన్నా వీలులేకుండా ఉందామెకు. కానీ తిరిగే కాలూ తిట్టే నోరూ ఊరుకోవటమా! నరసమ్మ రెండోరకానికి చెందినది అసలు నరసమ్మ


## కను విప్పు

బతుకంతా ఒకరిని తిట్టటంలోనే గడిచిపోయింది యుక్తవయస్సు వచ్చినదగ్గర్నుంచీ. మొగుడు బతికున్న రోజుల్లో ఆయన్ను తెగ తిట్టిపోసి ''గంప రాకాసి'' అన్న బిరుదును సంపాయించింది ఆయన ''హరీ'మన్న తర్వాత పాలేళ్లను తిట్టటం మొదలు పెట్టింది ఈమె ధాటికి పడలేక పాలేళ్లు ఇంటికి మాత్రం రామని మొలాయించారు కాని పాలేళ్లు లేకపోతే పొలం పనులన్నీ మొండిపడతాయి అందుకని సాంబమూర్తి తల్లి మనసు నొప్పించకుండా పాలేళ్లను పోగొట్టుకోకుండా... ఇంటికి దగ్గరలో వేరే పాక వేయించాడు. పాలేళ్లంతా అక్కడికే వచ్చి... ఎడ్లను తోలుకెళ్లటం. బండి కట్టుకోటం లాంటి పనులు చేస్తుంటారు. సాధారణంగా పాలేళ్లకు యజమాని ఇంటిదగ్గర అన్నం పెట్టటం రివాజు. అన్నం పెట్టి సంవత్సరానికిన్ని బస్తాలివ్వటం అని ఉంటుంది షరతు గయ్యాళి నరసమ్మ ఇంట్లో భోజనంచేసే పరిస్థితి లేదుగనక ... ఆ మేరకుకూడా వడ్లే ఇమ్మన్నారు పాలేళ్లు అలాగేనని ఒప్పుకున్నాడు సాంబమూర్తి.

పాలేళ్లు చెయ్యి జారిపోయిన తర్వాత నరసమ్మ నోరు పనిమనుషులు. బట్టలుతికే మడేళ్ళవైపు తిరిగింది. ఏదో వంకతో నోరు అరిగిపోయేవరకూడా వాళ్లను తిట్టసాగింది. భరించి.. భరించి ఓర్పు నశించి.. ఒక్కసారిగా కట్టకట్టుకుని ఎదురు తిరిగారు వాళ్లంతా '' ''పోపోవమ్మా ! ఎనకటికెవతో నీలాంటిది... నా కోడీ.. నా కుంపటీ ... లేకపోతే తెల్లారుద్దా ? అందంట ! అట్టా ఉంది నీ యవ్వారం ! నీ యిల్లు కాకపోతే ఈ వూల్లో శానా యిల్లుండాయి'' అంటూ ఛీ! కొట్టి ఎగ్గొట్టిపోయారు వాళ్లు. వాళ్ల మీద పంతంకొద్దీ ఆ పనులన్నీ నెత్తిమీద వేసుకుని చెయ్యడం దుక్కలా ఉన్న నరస్సమ్మకు బాధ అనిపించలేదు గానీ, నోరుకు బొత్తిగా పని లేకపోవటమే ప్రాణసంకటంగా ఉందామెకు కొడుకు తనకు పూర్తిగా విధేయుడు ! మాట జవదాటడు ! పైగా రక్తసంబంధం ! అందుకని కొడుకును మాత్రమేం సాధించదు నరసమ్మ ఇలా నరసమ్మ ప్రాణం తిట్ల దాహంతో తపించిపోతున్న సమయంలో విశాల కోడలుగా అడుగు పెట్టటం పండగల్లా అనిపించింది నరసమ్మకు సంతోషంతో ఎగిరి గంతేసినట్లయిందామెకు ! అత్త కోడలును బాధించటం. సాధించటం రాచి రంపాన పెట్టటం . జన్మహక్కని నరసమ్మ ఉద్దేశ్యం! తన అత్త తను కాపరాని కొచ్చిన మొదటి రోజుల్లోనే బాల్చీ తన్నేయబట్టిగానీ ... లేకపోతే తనను మాత్రం చంపుకుతిని ఉండేదిగదూ ? పైగా అత్త తిట్టటం–కొట్టటం–కోడలు పడటం అనేవి లేకపోతే కోడళ్లు అత్త నెత్తికెక్కి పిండి కొట్టటం ఖాయం! అందుకని కోడళ్లు నెప్పుడూ అత్త చెప్పుకింద తేలులా ఉంచాలి ! ఇదీ నరసమ్మ పిడివాదం !

ఈ సూత్రాన్నాధారం చేసుకునే ఇంత వరకూ కోడలును సాధించింది పని సరిగ్గా రాదుగదా ! పడకేం చేస్తుంది ?అని నరసమ్మ మనోభిప్రాయం, కాని ఇప్పుడు కోడలు పనులన్నీ కూలంకషంగా నేర్చుకుని లోటు లేకుండా చేస్తూ ఓ మెట్టు పైనుంది. ఇప్పుడెలా దాన్ని తప్పు పట్టటం ? బుర్ర బద్దలు కొట్టుకుని కొట్టుకుని . ఓ మెరుపు లాంటి ఆలోచనరాగా ... తృప్తిగా నవ్వుకుంది నరసమ్మ.

( ఇంకా ఉంది )





వడ్డమన్నాటి లక్ష్మీప్రసన్న

*(గత సంచిక తరువాయి)*

తన మనసులోని వ్యతిరేక భావాలనన్నిటినీ అణిచి పెట్టి... అసహ్యాన్ని... అలసత్వాన్ని దూరంగా నెట్టి... అత్తగారు చెప్పిన పనులన్నీ చేసుకుపోతున్నా... ప్రతి చిన్న విషయానికి ఆమె ఏదోరకంగా తప్పుపట్టటం .. తిట్టటం భరింపరానిదిగా తయారయింది విశాలకు.

"బజ్జీ వంకాయతో బజ్జీ చేస్తే ...! కూరెందుకు చెయ్యలేదే పాడుమొహందానా!" అని తిడుతుంది. కూరలో కొస్త ఉప్పు తక్కువయితే "నీ బాబు సొమ్మేమన్నా పోతుందా? అని చివాట్లు పెడుతుంది. పచ్చడిలో కారం ఎక్కువగా ఉంటే ... "నోరు మండిపోతోందే ముదనష్టందానా! నామీద మంటగా ఉంటే అది తీర్చుకోటానికి నీకీ మార్గం దొరికిందంటే" అని రంకెలు వేస్తుంది.

"అన్నం బాగున్నా సరే! ఇలా చిమిడిపోయిందే నీ ముఖంలా" అని విసుక్కుంది.

లంగా కొంచెం చీరకిందుగా జారితే (పాదాల దగ్గర) "ఏం పిచ్చి వేషాలుగా ఉందా!" అంటూ బొబ్బలు పెడుతుంది సాయంసమయం సంధ్యకాంత అందాలు చూస్తూ వాకిట్లోనిల్చుంటే... "సంసార స్త్రీలు ... సంసార పక్షంగానే ఉండాలి వీధిలో నిల్చుని వచ్చేపోయే వాళ్ళ మొఖాల వైపు చూస్తూ సాని వేషాలు వెయ్యకూడదు. ఒళ్ళు దగ్గిర పెట్టుకుని మసలు" అంటుంది. కూర్చుంటే తప్పు! లేస్తే తప్పు! ఊ అంటే తప్పు! ఆ అంటే తప్పు! విశాల కన్నీళ్ళు ధారగా కారని రోజు లేదా యింట్లో. కాని అత్తగారి మితిమీరిన అతిసాధింపుకు విశాలలో ఓర్పు పూర్తిగా నశించిపోయింది పిల్లినిగూడా గదిలో పెట్టి ... తలుపులు మూసి కొడితే ... అది కళ్ళు పీకుతుందట. ఆ పరిస్థితికి తీసుకొచ్చింది విశాలను నరసమ్మ. కాని భర్తతో మాటవరసకన్నా చెప్పకుండా ఏమీ చెయ్యదలచుకోలేదు విశాల. సూచనప్రాయంగా తననుభవిస్తున్న చెరంతా భర్తకు వివరించింది కన్నీళ్ళతో. కాని అత్త విషయంలో అతడేమీ చేయలేని అశక్తుడని అమెకు భర్త జవాబే తెలియజెప్పింది. "చూడు విశాలా! మా అమ్మ అసలే గయ్యాళి! నేను కల్పించుకుంటే నన్నూనీలానే చూస్తుంది. ఆమెనేం చెయ్యలేను నేను. ఆమెతో సర్దుకుపోవడమే నీకూనాకూ సుఖం" అతని దివ్యమైన సలహాకు మనసులోనే ఏవగించుకుంది విశాల.

ఓరోజు బట్టలుతికి ... అత్తచీర గోడనున్న మేకుకుకట్టి ఆరవేద్దామని పయత్నిస్తుంటే ... ఆ లాగుడుకు చీర కొంచెం చిరిగింది తన ప్రతిపనికి ఏదో వంక వెదుకుదామనే దృష్టితో గమనిస్తున్న అత్త కళ్ళ పడనే పడిందది. ఇంకేముంది? కొంపమునిగిపోయినట్లుగా..."బంగారంలాంటి నా చీర... నామీద ద్వేషంకొద్దీ చింపేస్తావటే? ఉండుండు! నీ పని చెపుతా! ఇన్నాళ్ళ నుంచీ ఎలాగో సహించానుగానీ.. ఇకనేమా తం ఉపేక్షించేదిలేదు!" అంటూ విశాల జుట్టు పట్టుకుని బరబరా లోనికీడ్చుకొచ్చింది నరసమ్మ. మరోక్షణంలో మెడవంచి పిడిగుద్దులు వేసేదే నరసమ్మ కాని ఒక్క విదిలింపు విదిలించింది విశాల. ఉద్రేకంతో వణికిపోతూ ... కళ్ళు చింతనిప్పులా చేసుకొని ... "అత్తగారూ! ఇన్నాళ్ళూ మీమీద పెద్దరికముంచి మీరేం తిట్టినా సహించాను. నా లోటు లేకపోయినా కానీ మీరీనాడు నామీద ఓ చిన్న విషయానికి చెయ్యి చేసుకోటానికి గూడా సిద్ధపడ్డారు. ఇంక మీ పెద్దరికం లేదు ... చొప్పకటూ లేదు. జాగ్రత్త! నాకు తిక్కరేగిందంటే మీ తల ముక్కలుముక్కలు చెయ్యగల"నంది విశాల.

ఊహించని ఈ ప్రతిఘటనకు అవాక్కయిపోయి శిలాప్రతిమలా నిలబడింది నరసమ్మ! ఏమనుకుందో ఏమో... తలవంచుకుని వెళ్ళిపోయింది. ఆ రాత్రి ఈ విషయాన్ని భర్తతో చెబుదామూ అనుకుని ఆ ప్రయత్నాన్నెందుకనో విరమించుకుంది విశాల. "చూద్దాం! అత్తెలాగూ కొడుకుతో చెప్పుకుంటుందిగా?" అనుకుంది. కాని నాలుగయిదు రోజుల వరకూ ఈసంఘటన ప్రస్తావనకే రాలేదాయింట్లో... అన్నిటికన్నా ఆశ్చర్యమేమంటే .. ఎప్పుడూ ఏదో ఒకదానిమీద సాధిస్తూ తిడుతుండే అత్త విశాలనేమీ అంటంలేదు మునీశ్వరుడిలా ప్రవర్తిస్తోంది. "పోనీలే! అత్త మనస్సు మారింది అదే సంతోషం! మొన్నేదో ఆవేశంలో తను వళ్ళుమరచిపోయి అలా మాట్లాడింది. అందం ఉండి... ఆస్తి తెచ్చిన తను ఈ బాధలనెందుకు భరించాలి' అన్న విప్లవ భావమే తననలా విచక్షణారహితురాలిగా చేసింది... ఇకముందెప్పుడూ అత్తతో తనలా ప్రవర్తించదు తామిద్దరూ ఎంతో సఖ్యతగా ఉంటారు అనుకుని తృప్తిగా నిట్టూర్చింది విశాల. మరో వారంరోజులు ప్రశాంతంగా గడిచిపోయాయి

ఓరోజు ... పక్కింటికి పేరంటానికెళ్ళి వచ్చిన విశాల లోనికడుగు పెడుతూనే "విశాలా! ఇలారా!" అన్న గర్జన విని అదిరిపడిపోయి... అచట కనిపించిన దృశ్యంచూసి గడగడ వణికిపోయింది.

ఎదురుగా భర్త సాంబమూర్తి! ఆవేశంతో నిలువెల్లా వణికి పోతున్నాడు. అతని కళ్ళు జ్యోతుల్లా ఎర్రగా వున్నాయి. రక్తమంతా ముఖంలో గూడుకట్టుకుందా? అన్నట్లుగా వుందతని ముఖం. అత్తగారు కూర్చుంది నెత్తిమీద చేతులు పెట్టుకుని. ఆమె ముఖం మీద కన్నీళ్ళ చారికలు కట్టి వున్నాయి. కట్టుకున్న తెల్లచీర అక్కడక్కడా చీలికలై ఉంది. జుట్టురేగి ఉంది ... వంటినిండా అక్కడక్కడా రక్కులు, గిల్లులు. విస్మయంతో కూడిన తన పరిశీలన పూర్తిగాకమునుపే ఎదురు తన దగ్గరికి వచ్చాడు సాంబమూర్తి. "ఏమే! ఎంత పొగరే నీకు! అంత పెద్దదాన్ని మాఅమ్మను పట్టుకుని ఇష్టమొచ్చినట్లు కొడతావా! అంత వొళ్ళు

**జరిగినకథ:** 2అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు విశాలను సాంబమూర్తికిచ్చి పెళ్లిచేస్తారు సరస్వతమ్మ. వెంకట్రామయ్యలు. విశాల అత్తగారు నరసమ్మ. పులిలాంటి అత్తగారిముందు తనో మేకపిల్లని తెలుసు కుంటుంది విశాల.

కొవ్వెక్కిందన్నమాట!'' అంటూ... వాచి రెండు చెంపకాయలు కొట్టాడు సాంబమూర్తి. విశాల కొక్కసారిగా తల దిమ్మెత్తిపోయింది కళ్లు చీకట్లు కమ్మాయి తనేమవుతోందో.. ఎలా వుందో. తెలియని అచేతన స్థితిలో ఉండిపోయింది కొన్ని క్షణాలు. హఠాత్తుగా ఊహించలేని విధంగా ఆ సంఘటనకు కొయ్యబారి పోవటంతో.. దుఃఖం పెగిలిరాలేదు గొంతుకనెవరో పట్టకారుతో పట్టుకునినొక్కుతున్నట్లనిపించింది తూలి పడబోయి తమాయించుకుని గుమ్మాన్ని పట్టుకొని నిలనొక్కుకుంది. అప్పటికే చేతిలోవున్న పసిగిలు అరటి పండు తాంబూలం క్రిందపడ్డాయి బుగ్గల మీదుగా జారే కన్నీళ్లను పమిటకొంగుతో తుడుచుకుంటూ "మీరు .. మీరు నన్ను కొట్టారా...! మీరు!''అంది. దుఃఖోద్వేగంతో ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు అధిక మయ్యాయి. రోషంతో ఆమె ముక్కుపుటా లదురుతున్నాయి

"కొట్టటమేకాదు పాతేసేవాణ్ని" ఉద్రేకమింకా పూర్తిగా చల్లారలేదు సాంబమూర్తిలో

"ఎందుకు నేను చేసిన తప్పేమిటి?''

విశాల కళ్లు వర్షిస్తున్నాయి

"ఏమిటో నీకు తెలిదా?'' గర్జించాడతను

ఈలోపుగా నరసమ్మ అందుకుంది. ముక్కు చీదుతూ "ఎంత నంగనాచి బుంగమూతివే తల్లీ!! మధ్యాహ్నం వాడు బయటికి వెళ్లిపోయిన తర్వాత కాసిని పెసలిసురుదాం... సాయంరావే తల్లీ నాకని...నేను పిలిస్తే..." పెసలు విసరటంగాదు నీ తలకాయ విరుస్తా! అంటూ మారెమ్మలా నామీద కలియబడి నన్ను గిచ్చి...రక్కి... కొట్టి.. తిట్టి... చంపెయ్యబోలేదూ?

వెధవముండా! నీకునేను చాకిరీ చెయ్యాలా? నువ్వు నాకు చెయ్యాలి గానీ ..'' అంటూ నా తెల్లచీర నీ యిష్టమొచ్చినట్లు చింపెయ్యలేదూ? అబ్బాయిని రానీ చెపుతానంటే "మీ అబ్బాయేం చేస్తాడు? తల్లి మాట వినే చవట!'' అంటూ వాడిని నానా దుర్భాషలాడలేదూ? ఇంతాచేసి ఏమీ ఎరగనట్లు పేరంటానికెళ్లివస్తే సరిపోతుందనుకున్నావా? ఆయుర్దాయం ఉండబట్టిగానీ ... లేకపోతే ఈ పాటికి నా శవంమీద పడి ఏడుస్తూ ఉండేవాడీ పిచ్చినాన్న!'' అంటూ సన్నగా రాగాలు తీయసాగింది నరసమ్మ.

"అత్తగారూ...అత్తగారూ... మోసం... దానిలోగూడా ఇంత పచ్చి మోసమా...!?'' అంటూ సాంబమూర్తివైపు తిరిగింది విశాల.

"ఏమండీ! మీరిది నమ్మారన్నమాట! ఇదంతా శుద్ధ అబద్ధమండీ పచ్చి అబద్ధం! అసలత్తగారి వంటిమీద నేను చెయ్యి వెయ్యలేదు! నాకేపాపమూ తెలియదు!''

"నోర్ముయ్! అబద్ధం చెప్పాల్సిన ఖర్మ అన్నేళ్లొచ్చినావిడకేం పట్టింది? కొన్నాళ్లుగా ఆవిడ ... రోజూ నువ్వామెను తిడుతున్నావని మొత్తుకుంటున్నా. ఉపేక్షించి ఊరుకున్నాను. చెయ్యిగూడా చేసుకుంటే ఊరుకునే చవటను మాత్రం కాను! ఇంకోసారిలా జరిగిందో''... అంటూ అడుగులు చప్పుడు చేసుకుంటూ... భుజంమీద కండువా దులుపుకుంటూ వెళ్లిపోయాడతను–బయటికి

అతనటు వెళ్లగానే నరసమ్మ విశాలను చూసి పగలబడి నవ్వింది. "ఎదురు తిరుగుతావటే ముండకానా! ఎదురు తిరుగుతావుగదూ! ఇప్పుడు తిరగవే ... పగలాడీ! మజా తెలుస్తుంది!'' అంటూ. అంటే అత్తగారు తనమీద ఇలా కక్ష తీర్చుకుందన్నమాట పన్నాగంపన్ని! విశాల మనసు ఒక్కసారి బాధతో మూలిగింది, ఒక్కుదుటున మంచం మీద పడి దిండులో తలదూర్చి వెక్కి వెక్కి ఏడ్చింది ఆమె కేమి అపకారం చేసిందని... ఇలా కాల్చుకుతింటోందత్తగారు? ఎందుకామెకు తనమీదింత బద్ధ విరోధం? తల వంచుకున్నా నిలవేసి అకారణంగా తిడుతుంటే అసహాయంగా చూస్తూ ఊరుకోవాల్సిందేనా? పథకంపన్ని భర్తచేత అమానుష



షంగా కొట్టేస్తుంటే... భరిస్తూ... గుడ్ల నీరు గుక్కుకోవలసిందేనా ? భగవాన్ ! ఏమిటీ దారుణం? అత్తింటికిరావటం స్త్రీపాలిట మహా పాపమా? అదిఆమెకు ఘోరశాపమా ? ఇవన్నీ విశాలమనను పశ్నించే ప్రశ్నలు ...! ఆమెకు జవాబు దొరకని ప్రశ్నలు! ఆర్రాత్రి తిండితినక పోయినా అడిగినవారెవరూ లేరు విశాలనా యింట్లో.

*   *   *

రెండురోజుల తరువాత ఏదోపనిమీద అక్కడికొచ్చిన వెంకట్రామయ్యగారు.. కూతురెలాఉందో చూసివద్దామని వియ్యపురా లింటికివచ్చారు బంధు ప్రేమంతా ఒలక బోసుకుంటూ ఆహ్వానించింది నరసమ్మ! కాఫీ టిఫిన్‌లతో ముంచెత్తింది !పాపమాయనకేం తెల్సు? ఈవిషపు నవ్వువెనుక కూతురు జీవితం కాలిపోతోందని!! తండ్రివచ్చినా "అమ్మకులాసాగా ఉందానాన్నా! నువ్వు బాగున్నావా?" అనిమాత్రం ... అడగ్గలిగింది విశాల. "ఊఁ!" అంటూసమాధాన మిచ్చిన వెంకట్రామయ్యగారు కూతుర్ని పరికించి చూసి నిర్తీపులై పోయారు. ఎక్కడాకళా కాంతులులేవు విశాలముఖంలో. ఒకనాటి అందం...చందం... చిలిపితనం మచ్చుకైనా కనిపించటంలేదు. బాధలగాధల్నిబరువుగా మోస్తూ... తప్పనిసరిగా జీవితబాటలో అడుగువేస్తున్నట్లుంది. కాని వియ్యపురాలి ముందు ఏమడుగుతాడు కూతుర్ని? ఇంతలో దేవుడిచ్చిన వరంలా ... "మా దొరగారి అమ్మగారు మిమ్మల్నోమారు అరుజెంటుగా పిలుసుకు రమ్మన్నారు!"అంటూ ఓపనిమనిషి కబురుతెచ్చింది నరసమ్మకు. "ఉండండి ! ఇప్పుడేవస్తా!ఇల్లుజాగ్రత్త విశాలా" అంటూ హడావుడిగా వెళ్ళింది నరసమ్మ ఆవచ్చిన పనిమనిషితో.

నరసమ్మటువెళ్ళిన కాసేపటికి బావురు మంది విశాల. "నేనే అడుగుదామనుకుని ఇందాకటి నుంచీ తటపటాయిస్తున్నానమ్మా! ఏమిలా కట్టెలా తయారయ్యావ్ తల్లీ !" వాత్సల్యం కట్టలు తెగి పొంగుకొస్తోంది. వెంకట్రామయ్యగారు. కూతురు తలమీద చెయ్యివేసి నిమిరారు.


"నేనిక్కడ వుండలేను నాన్నా...!" కళ్ళ నీళ్ళు తుడుచుకుంది విశాల. వస్తున్న వెక్కిళ్ళు నాపుకొంటూ సంగతులన్నీ వివరిం చింది తండ్రికి.

# కను విప్పు

"ఆ త్రాష్టుడు నీమీద చెయ్యి చేసు కుంటాడా? తల్లి చెప్పిన దొంగ మాటలు విని..." తోక త్రొక్కిన త్రాచులా లేచారు వెంకట్రామయ్యగారు రానీ ఆఇద్దర్నీ చంపే స్తాను! నువ్వు నాతో వచ్చెయ్యమ్మా! ఈ రాక్షసుల కొంపలో ఉండాల్సిన ఖర్మ నీ కేమి టమ్మా? బంగారు ఇటుకలతో యిల్లు కట్టించి...సకల భోగాలతో తులతూగేట్లు చేస్తాను తల్లీ ! నీకు" అంటూ వాపోయారు

"హుఁ!"నిట్టూర్చింది విశాల "ఏదో బాధ దాచుకోలేక అన్నానుగానీ నాన్నా ! నేను నీతో వచ్చేసినా...నీచేత ఆయన్ను ఆమెను తిట్టిం చినా...పుట్టింటి గౌరవం మంటగలిపినఖ్యాతి నాకే వస్తుంది నాన్నా! అందుకని దయచేసి ఊరుకోండి. మీ కూతురు జాతకంలో ఇంతే సుఖంరాసి పెట్టిఉందని గ్రహించండి!!అంతే!"

"అంటే నువ్వు యిక్కడ కుమిలి పోతుంటే నేనూ మీఅమ్మా అక్కడ కృశించి పోమా తల్లీ" వెంకట్రామయ్యగారు గుండె నెవరో పిడికిలిబట్టి పిసికేస్తున్నట్లయింది



"అంతగాక మీ రెంత చేసినా నా కాపురం కూలుతుందేగాని నిలబడదు నాన్నా! అపైన మీ యిష్టం!" నిస్పృహ నాట్యంచేస్తోం దామె మాటలలో.

"ఆడపిల్లను గన్నందుకు ఎంతఅశక్తు డ్నయి పోయాను తల్లీ !" మౌనంగా రోదిం చింది వెంకట్రామయ్యగారి మనసు.

తిరిగి వచ్చేసింది నరసమ్మ. వస్తూనే... "మాటలు మధ్యలో వెళ్ళి పోయాను ఏమీ అనుకోలేదుగదా మీరు..." చిరునవ్వు నవ్వింది వెంకట్రామయగార్ని చూసి.

"ఇంకా అనుకొనేందుకు ఏం మిగిలివుంది లెండి...!" నిట్టూరుస్తూ చెప్పుల్లో కాళ్ళు దూర్చి "వస్తానమ్మ విశాలా! నువ్వు సు... ఖం...గా ఉన్నావని మీ అమ్మతో చెపుతాలే !" ముఖానికి కండువా అడ్డం పెట్టుకుని వెళ్ళి పోయారు వెంకట్రామయ్యగారు.

"ఇదిగో! చూడు! ఏదో మీ నాన్న చెవులు కొరికినట్లున్నావు! ఏదన్నా యాగీ జరిగిందా, నీ కాపురంలో నిప్పులు పోస్తాను! "గుర్తుంచుకో!" బెదిరించింది నరసమ్మ... వెంకట్రామయ్యగారు వెళ్ళినవేపే చూస్తున్న విశాలను. కన్నీళ్ళు సుళ్ళు తిరుగుతుండగా... అక్కడినుంచి లోపలికి వెళ్ళిపోయింది విశాల.

ఏదో కొన్నాళ్ళు ఒకమాదిరిగా జరిగిపోయినా ఏదో సందర్భంలో ఏదోరూపంలో సాధిస్తూనే ఉంది నరసమ్మ విశాలను. సాంబమూర్తి కేవలం భార్య శరీరాన్ని అవసరానికి వాడుకునే భర్తగా మాత్రమే మిగిలిపోయాడు. మిగతా విషయాల్లో తల్లిపక్షమే ! అటు అత్తగారి సాధింపు... ఇటు బర్తగారి బాదింపులతో అడ కత్తెరలో పోకచెక్కలా నలిగిపోసాగింది విశాల. ఆమె కన్నీళ్ళకో అర్థమంటూ కనిపించటమే లేదు. నాడు ప్రదర్శనార్థం ... రాజులు ఖైదీని సింహంతో పోరాడమని బోనులోకి ప్రవేశపెట్టినట్లుగా... తనను తన్నించాలని సరదా పుట్టినప్పుడల్లా "నన్ను మళ్లీ కొట్టిం దిరా మీ ఆవిడ" అంటూ నటన మొదలు పెట్టసాగింది నరసమ్మ. ఫలితం వెంటనే సాంబమూర్తి భార్యమీద చేయిచేసుకోటము— విశాల మూలుగుతూ మంచంమీద పడుకో వటం...!!

ఓరోజు... నరసమ్మ మాటలమీద ... తారాజువ్వలా రేగి పశువులా పొట్టలో చేత్తో గుద్దాడు సాంబమూర్తి. అప్పటికి నాలుగో

(42వ పేజీ చూడండి)

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్

వైద్యవిద్వాన్ – వైద్యాచార్య
హస్తప్రయోగం, నరముల బల హీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.
రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.




1976 లో
మీ
అదృష్టం

ఒక పోస్టుకార్డుపై మీకు బాగా యిష్టమైన పువ్వు పేరు వ్రాసి పంపితే మేము రాబోయే పన్నెండు నెలలలోని మీ ఉద్యోగం, ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, భార్య, పిల్లలు, ప్రేమకలాపాలు, లాటరీ, అన్ని ఒడుదుడుకులను గురించి సం. ర ఫలం వ్రాసి రు. 2-25 లకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టేజి అదనం. దుష్టగ్రహదోషం తొలగింపబడుతుంది. మీకు పూర్తి సంతృప్తి.
PT. HEM RAJ SHARMA
RAJ JYOTISHI (AWP-2)
P. O. KARTARPUR 144801 (P. B.)

# కను విప్పు

(14 వ పేజీ తరువాయి).

నెల విశాలకు. "అమ్మో!" అంటూ కూలిపోయింది విశాల. కొన్ని నిముషాలవరకూ మాటా పలుకు లేకుండా అచేతనంగా పడిపోయింది. "చస్తుందేమో!! నేను తపుమీదకు వస్తుందేమో!"నని కంగారుపడిపోయి ఆసుపత్రికి తీసుకెళ్ళారు తల్లీ కొడుకులు విశాలను ఎడ్ల బండిమీద. ఆసుపత్రిలో చేర్చిన రెండురోజులకు గర్భస్రావమయ్యింది. డాక్టరు ముందు మొసలికన్నీళ్ళు కార్చింది నరసమ్మ."అయ్యో! తల్లీ! పండంటి కొడుకును కంటావనుకుంటే ఇలా ఈ అఘాయిత్యమయ్యిందేమిటే" అని. విశాల తల్లిదండ్రులు విషయంవిని ఓ కన్నీటి బొట్టు వదిలారు. అంతకన్నా వారేం చెయ్య గలరు? పరిస్థితంతా తెలిసుండీ! పండుగలకు పబ్బాలకు కోడల్ని పుట్టింటికి పంపటం ఏదో వంకతో పూర్తిగా మానేసింది నరసమ్మ! విశాల అక్కడ తనను గురించి ఎవరికేం చెప్పుతుందో అని ఆమె భయం! అనుమానమూను! క్రమేణా అత్తగారి ములుకుల్లాంటి మాటలు.. భర్త పెట్టే హింసలు అలవాటయిపోయాయి విశాలకు. కాలగర్భంలో మరికొన్ని నెలలు కలిసేసరికి విశాలకింకా రెండు గర్భస్రావాలు జరిగాయి. ఐరన్నేం చేస్తాయి? మనసునిండా పుట్టెడు దిగులు! కడుపునిండా తిండి లేదు! హృదయానికి ఈ పెలపోట్లు, అత్తగారివల్ల! శరీరానికి దెబ్బలు... కట్టుకున్నవాడివల్ల!

ఈ దెబ్బతో మంచి అవకాశం చిక్కింది నరసమ్మకు. ఒకరోజు కోడలు ముందుండగానే కొడుకు చెవులో ఊదిరది గట్టిగానే!!

"ఒరే అబ్బాయ్!"


"ఏం? అమ్మా!"

"ఎవరికన్నా గర్భస్రావం జరిగితే — ఒకసారి జరిగేను! వరుసగా మూడు సార్లు జరగటం ... ఎక్కడన్నా విన్నావమ్మా? ఇది విడ్డూరంగా లేదూ? " వాలు కుర్చీలో వెనక్కూ ముందుకూ ఊగుతూ అంది నరసమ్మ.

"అవునే!" అన్నాడు తాన అంటే తందాన అనే సాంబమూర్తి!

"అవునే ... అని నెమ్మదిగా అంటావేమిట్రా? అబ్బాయ్! గట్టిగా అనాలిగాని!! కనుక దీన్నిబట్టి తేలేదేమిటంటే ... నీ భార్య జబ్బు మనిషిరా! జబ్బు మనిషి!"

"అట్లాగంటే అమ్మా!" బుర్రమీద



"నీ పిచ్చిగాని ఒరేయ్ జబ్బు మనిషికింకా పిల్లలు పుడతారం ట్రా?"

"పుట్టరంటావంటే అమ్మా?"

"పుట్టరు! పుట్టరు! పుట్టరు! నీ కింకేం సందేహమక్కరలేదు! ఏదో పెద్దదాన్ని నీ బాగు కోరి సలహా చెపుతున్నాను వినుకో! ఈసారికిచూడు–నీకొ్ల్లనుకునిస్క్రమంగాపండు లాంటి పిల్లాణ్ణి కన్నాడా సరేసరి! లేదా...!"

"కనదనుకో...ఏం చెయ్యాలేమిటి?"

"ఏం చేయటమేమిట్రా? పిచ్చివుల్లాయ్! దాని ఖర్మకు దాన్నొదిలి వెయ్యటమే!" పగలబడి నవ్వింది.

"అంటే వదలిపెట్టటమే నంటే!" ఆశ్చర్యంగా అడిగాడు సాంబమూర్తి.

"కాకపోతే నెత్తిన నెక్కించుకుంటావుట్రా! మన వంశం అంతరించిపోదట్రా."

"అవునేవ్! అవును" వంత పాడాడు సాంబమూర్తి.

"అవునని నాకు చెపితే ఏముందిరా? అదుగో దెయ్యంలా నిల్చుందే! అక్కడ! పో ఆవిడ! ఆవిడకు చెప్పు స్పష్టంగా!"

కీలుబొమ్మలాంటి కొడుకు గాజు బొమ్మలాంటి కోడలుతో చెప్పాడలాగే.

"అవండి ఈ దారుణం! నాదేం తప్పుందని నన్నన్యాయంగా వదిలిపెడతారు? నా అంగీకారం లేకుండా విడాకులెలా ఇస్తారు? ద్వితీయ వివాహమెలా చేసుకుంటారు?" అని ఎలుగెత్తి అరవాలనిపించింది విశాలకు. కాని అది అరణ్యరోదనమే అవుతుందని ఆమెకు తెలిసి కిక్కురుమనకుండా ఊరుకుంది!

కొట్టినా... విశాలంటే సాంబమూర్తి హృదయపు మారుమూలల్లో ఎక్కడో రవ్వంత ప్రేమ అభిమానం లేకపోలేదు. అవిగూడా ఏ అమావాస్యకో పౌర్ణమికో బయటికొస్తాయి. తల్లి మాటలు వాటికి బాకుల్లా అడ్డపడకపోలేమాత్రం... అవి కాసేపు నిలస్తాయి... గెలుస్తాయి.

అలాంటి ఓ శుభ సందర్భంలో పట్నమ్ము రిజిస్ట్రేషన్ పనులమీద వెళ్ళినప్పుడు భార్యను ఓ లేడీడాక్టరు దగ్గరకు తీసుకెళ్ళాడు "అసలు సంతానం కలుగుతుందా ... అమెకు... లేదా?" తెలుసుకోవాలని అతని తహ తహ! ఆడాక్టరు విశాలను పరీక్షించి స్త్రీగా సంతానోత్పత్తి కలగటానికి అమెకెలాంటి లోటూ లేదని.. మానసికమైన ఆందోళన లేకుండా

---


ఈ రోజుల్లో తలనొప్పి అంటే తలనొప్పి మాటలా!

సాలోఫేన్ ను వాడండి. అమోఘంగా నొప్పులను నివారించే మాత్ర. విశిష్టమైన రకము వెల అతి చౌక

శుద్ధికళకపు నొప్పుల నివారిణి
సాలోఫేన్‌ను గమనించండి.
దీనిలో రెండు మందులు
అమోఘంగా నొప్పులను
పోగొట్టేవి చేరివున్నాయి —
ఆస్ప్రిన్, ఫెనాసిటిన్ —
అయినప్పటికీ వెల మాత్రము
7 పైసలే ఒక మాత్ర.
సాలోఫేన్ అతిశీఘ్రంగా,
తలనొప్పులకు జలుబులకు,
పంటినొప్పి, ఫ్లూ జ్వరాలకు
కండలనొప్పులకు ఉపశమనం
కల్గిస్తుంది.
సాలోఫేన్ నొప్పుల నివారిణి
మాత్రలు—ఏళ్లతరబడి
ఇంటింటా ప్రసిద్ధిపొందిన
అమృతాంజన్ లిమిటెడ్ వారి
తయారీ.

అమృతాంజన్ లిమిటెడ్ వారి
నమ్మకమైన తయారీ




సాలోఫేన్ - అమోఘమగు నిరపాయకరమైన నొప్పుల నివారిణి

SAA/AMS/2000 TEL

అమెరికాలో 1969 నుండి స్థిరపడిన ఒక తెలుగు సివిల్ ఇంజినీర్, 22-27 మధ్య వయసుకల లేడీ మెడికల్ డాక్టర్ల నుండి, తమ కుటుంబ వివరాలు, రూపగుణ విశేషాలు వీలైతే యిటీవలి ఫోటోను జతపర్చుతూ వ్రాయకోరుతున్నారు. కులం పట్టింపులేదు. ఇతని సోదరులు, ఒదినగార్లు అమెరికాలోనే వైద్యవృత్తిలో వున్నారు. తల్లికూడా అక్కడనే స్థిరపడి నదిగావున, వృత్తి అవకాశాలద్వారా కుటుంబంతో తేలికగా కలిసిపోగల అవకాశం వున్నది. కోరిన ఎడల భారతదేశంలో ప్రముఖ పరిచయస్తులను తెలియపర్చగలరు. మూడు నెలలలో వీరు భారతదేశానికి వస్తున్నందున ఆసక్తిగల తల్లిదండ్రులు లేదా వ్యక్తులు దయచేసి తమ జవాబులను క్రింది చిరునామాకు పంపకోరడమైనది.

**Soil Analysis & Foundation Engineering Company.**
1704, Walnut Street, PHILADELPHIA P.A. 19103, U.S.A.

USE ALWAYS...
**Neel-Kaal inks**
ఎల్లప్పుడు వాడండి...
**నీల్‌కాల్ సిరాలు**
IS: 1221
MADE IN ALL COLOURS BY: KALA PARISHAT, GUNTUR (A.P.)

నేటి ఫ్యాషన్‌లకు అనుగుణమైన డిజైనులు, బెల్‌బాటం, బేరల్ ఫ్యాంట్లకు, సరియైన నెరవులు, మిమ్మల్ని ఆనందపరచే అందమైన ఛాయలు గల
గ్యాలియరు షూటింగులకు
దయచేయండి
**గ్యాలియరు షూటింగు షోరూం (A. C)**
**శ్రీ లక్ష్మి**
కొత్తగూడెం.
*(శ్రీ లక్ష్మీక్లాత్‌స్టోర్సు బిల్డింగుపైన)*
(B. A. P.)

## కనువిప్పు

ఉండాలని... శారీరకమైన అధిక శ్రమవల్ల శరీరం అదరకుండా చూసుకోవాలని మంచి పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని సలహాయిచ్చి ఏవో కొన్నిమందులు... టానిక్కులు రాసిచ్చింది.

"తనొచ్చేసరికి కొంపంతా గుండం చేయించింది కోడలు ముండ!" అంటూ నానా తిట్లు తిట్టింది నరసమ్మ అసలు విషయం తెలుసుకుని. "తననెక్కడ దులిపి పారేస్తుందో...!" అనుకున్న సాంబమూర్తి పిల్లిలా ఊరుకున్నాడు. అంతేగాకుండా తనూ ఇంకో రెండందించాడు తల్లికి విశాల కళ్ళల్లో నీళ్ళు తెప్పించుకోవటం మినహా ఏమీ చెయ్యలేక పోయింది. అక్కడ నిలవలేక దొడ్లోకి వెళ్ళిపోయింది కళ్ళు ఒత్తుకుంటూ.

* * *

దినదిన గండం నూరేళ్ళాయుష్షులా ... నెలనెలా ఆందోళన కలిగిస్తూ ... విశాలకు గర్భం నిలిచింది. దీనికో చిన్న రహస్యం లేకపోలేదు. రోజూ చచ్చేవాడికి ఎవడేడుస్తాడన్నట్లుగా ... రోజూ తిట్టే తిట్లకు ... తరచుగా కొట్టే దెబ్బలకు బాధపడినందువల్ల ప్రయోజన మేముందనుకున్న విశాల మానసికంగా మొండికెత్తింది. బాధే సౌఖ్యమనే భావన పెంపొందించుకుంది. సుఖదుఃఖాలకు అతీతంగా ఉండేసరికి గర్భచలనం గమ్మత్తుగా నివారింపబడింది.

ఓ శుభముహూర్తాన నరసమ్మ మొహం మీద పేడనీళ్ళు కొట్టినట్లుగా పండంటి కొడుకును కన్నది విశాల! తన రూపును పుణికి పుచ్చుకున్నట్లు పుట్టిన కొడుకును చూసి మురిసిపోయింది! కోడలంటే ఎంత రాకాసిలా ప్రవర్తించినా మనమణ్ణెత్తుకుని మాత్రం ముద్దు చేసింది నరసమ్మ. సాంబమూర్తికూడా పుత్రోత్సాహాన్ని ప్రకటించాడు.

పురిటిమంచం మీదుండగాగూడా సాధించటం మానలేదు నరసమ్మ! "నడికట్టు సరిగ్గా వేసుకుచావలే" దనో... "కుంకుడికాముదం సరిగ్గా పట్టవు వళ్ళు పొగరా!" అనో ... ఇలా.

రోజులొక్కలా ఉండవేమో ఎవరికైనా?! అలా ఉంటే విధి వైచిత్రికి అర్థమేముంటుంది అసలు ?!

( ఇంకా ఉంది )

సరిగ్గా బారసాల రెండురోజులుండనగా...

ఓ రోజు కోడలును అనవసరంగా ఉద్దే కంతోతిదుతుండగా . ఢడేలున పడిపోయింది నరసమ్మ. "అయ్యో! అయ్యో! ఏమయింది అత్తగారూ! అత్తగారూ!" అంటూ ఆందో ళనతో పురిటిమంచం మీదనుంచి లేచి పరు గెత్తుకుంటూ వచ్చింది విశాల.

"నా కుడిచేయి సరిగా రావటంలేదే ఎందుకనో?!" అంది నరసమ్మ భయం భయంగా. మాటగూడా స్పష్టంగా లేదు పరిశీలనగా చూసిన తరువాత తెలుసుకుంది విశాల...అత్తగారికి పక్షవాత మొచ్చి చెయ్యి పడిపోయిందని... మూతి వంకర లిరిగిందని..

ఇరుగు పొరుగు సాయం పిలిచి అత్తగార్ని మంచంమీదకు జేర్చించింది విశాల. కాని గమ్మత్తేమిటంటే . ఒక విశాలతప్ప నరసమ్మ కందులో సానుభూతి చూపినవారెవరూ లేరు. కేవలం విశాల అర్థంచేసింది గనుకనే సహాయం చెయ్యటాని కొచ్చారన్నట్లుగా ఉంది వారి ప్రవర్తన.

సాయంత్ర మొచ్చిన సాంబమూర్తి... మాతృభక్తుడైన సాంబమూర్తి... భగవంతు డమ్మకుచేసిన అన్యాయం గురించి తలచుకుని వలవలా విలపించాడు! డాక్టరొచ్చిచూసి ఏవో మందులిచ్చి ... నరసమ్మను మంచంలో ఉంచటం మినహా చెయ్యగలిగిందేమీ లేదని... ఆమెకు రక్తపుపోటు గూడా బాగా వచ్చిందని జాగ్రత్తని చెప్పారు. సాంబమూర్తికి దుఃఖం ఆగలేదు!

వెంకటామయ్య సరస్వతమ్మలు వచ్చి పరామర్శించారు నరసమ్మను. పైకి "తగ్గి పోతుంది విచారం వద్దని" చెప్పినా... నా కూతుర్ని పెట్టిన హింసలకు అనుభవిస్తున్నా వులే అనుకున్నారు మనసులో.

కానీ కుక్కతోకలాంటి నరసమ్మ బుద్ధి మారలేదు. నోరు పూర్తిగా పడిపోకపోవడం వల్ల...మాట్లాడె నాలుగు మాటలను కోడ లును సాదించటానికే వినియోగించింది నరసమ్మ!

"ఆ మందు తీసుకు రమ్మంటే ఇంత సేపు ఎక్కడ చచ్చావ్!" అనో "చేతికి కర్పూరతైలం మర్దన చెయ్యమంటే అలా దెయ్యం లాగా చూసి చస్తావే?" అనో... "మంచంమీద దుప్పటి సరిగా వెయ్యలేదనో, సమయానికి మంచినీళ్ళివ్వలేదనో". . అలా ఆమె సాధింపుకు అంతులేదు. అడపా దడపా



/గత సంచిక తరువాయి/

బాగున్న రెండో చేత్తో విశాలను మొట్టడం గూడా ప్రారంభించింది. ఒకవేళ పక్షవాతంలో చస్తే మళ్ళీ ఈ జన్మలో కోడలును కొట్టే అవకాశం రాదనో ఏమో...!"అసహ్యించుకునే పనులతో సహా అన్నీ చేస్తున్నాగూడా...అత్త గారికి తనమీదెందుకు పగ?" అని వగచేది విశాల ఇంకా ఆమె కన్నీళ్ళు ఆరేరోజు రాలేదు జీవితంలో. "అనలొస్తయ్యా?" అను కుంది బాబు నెత్తుకుని ఒంటరిగా కూర్చుని విలపిస్తూ.

భారంగానే గడుస్తోంది కాలం విశాలకు సంబంధించినంత వరకూ. రెండు నెలలు గడిచాయి. బాబు కొంచెం కొంచెం వళ్ళు చేస్తున్నాడు.

ఆరోజు ... నరసమ్మకు సమయమాసన్న మయినరోజు. దేవుడి పిలుపును పాటించక తప్పనిరోజు. గాలిలో దీపంలాంటి ప్రాణం రెపరెప కొట్టుకునే ఘడియలు.

తనను పెట్టిన బాధలన్నీ మరచిపోయి...

*జరిగినకథితి* అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు విశాలను సాంబమూర్తికిచ్చి పెళ్లి చేస్తారు సరస్వతమ్మ. వెంకటామయ్యలు. విశాల అత్తగారు నరసమ్మ. పులి లాంటి అత్తగారిముందు తనో మేక పిల్లని తెలుసుకుంటుంది విశాల. తల్లి చెప్పుడు మాటలు విని విశాలను హింస పెడ్తుంటాడు సాంబమూర్తి. మూడుసార్లు గర్భస్రావం జరిగినా నాలుగోసారి కొడుకుని కంటుంది విశాల.

చింతాక్రాంతురాలై నిలబడింది విశాల .. అత్తగారి మంచం దగ్గర. ఏడుపు ముఖంతో నిల్చున్నాడు సాంబమూర్తి.

"అబ్బాయ్! నా ప్రాణాలింకెంతంసేపి నిలవవు. ఈలోపుగా నీతో ఒక విషయం మాట్లాడాలి అంది నరసమ్మ, అవతలికి వెళ్ళమన్నట్లుగా కళ్ళతోనే సైగ చేశాడు సాంబమూర్తి విశాలకు. అలాగే చేసింది విశాల. స్త్రీ సహజమైన ఆతృత... ఆమెన నిలువ నీయలేదు. "ఏమిటా విషయం? ఏమిటా రహస్యం?" తను దగ్గరుండటానికి వీలులేనిది ... తను వినరానిది ఏమిటా రహస్యం ?

తప్పో... ఒప్పో... తలుపు దగ్గర పొంచి యుండి... అసలు విషయం విన్న విశాలకు నవనాడులు కుంగిపోయాయి. జన్మజన్మలకు ఇలాంటి అత్తకు కోడలుగా పుట్టించకు భగవంతుడా ! అని మొక్కుకుంది.

ఇంతకూ సాంబమూర్తికి నరసమ్మ చెప్పిన హితవు ఇది— 'కోడలు...ఈ యింటికి దాపురించిన దయ్యం! దాన్ని తొక్కి నార తియ్యకపోయావో ... నిన్ను మింగేస్తుంది ! జాగత్త !"

మరికొంచెంసేపటిలో నరసమ్మ ప్రాణ వాయువులు అనంత విశ్వంలో కలిసిపోయాయి అవి ఏలోకాల్లో ఏకోడళ్ళను సాధించడానికి పయన మయినాయో ?!

నరసమ్మ మరణవార్త విని వెంకటా మయ్య సరస్వతులు హుటాహుటిన బయలు దేరి వచ్చారు. నాకూతుర్ని హింసలు పెట్టి పెట్టి ... తీసుకు తీసుకు చచ్చావ్! అని వారిద్దరూ అనుకున్నా తప్పలేదు నిజానికి ! కాని వారుగూడా ఆమె మరణానికి తమ గాఢ సంతాపాన్ని వ్యక్తపరచారు. జరగవలసిన తతంగమంతా దగ్గరుండి జరిపించారు వెంకటామయ్యగారు.

జీవితంలో అనుకున్నవన్నీ జరగవు ! అలా జరిగితే కష్టాలనే మాటకు విలువలేదేమో. సాంబమూర్తి వస్తుతః మంచివాడేగదా ! తల్లి బోధలవల్ల నేగదా మారిపోయి పశువులా ప్రవర్తించింది...ఇప్పుడు తల్లి మరణించింది గనుక మారతాడని...తమ కూతుర్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాడని ఆశించారు విశాల తల్లి దండ్రులు. విశాలా అలాగే అనుకుంది. తన్ను లాలిస్తూ. బాబును ఆడిస్తూ తన జీవితాన్ని సుఖమయం చేస్తాడనుకుంది ! కాని



అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్ మిక్స్చర్ జీర్ణశక్తిని సరిచేస్తుంది. దానికి తోడ్పడు తుంది. బిడ్డని ఆరోగ్యంగా. సంతోషంగా ఉంచుతుంది అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్ మిక్స్చర్‌నులినొప్పి, వాయువు అజీర్ణం, పళ్ళువచ్చే కాలంలో ఇబ్బందులు వాటికి మంచి గుణం ఇస్తుంది.




అమృతాంజన్ లిమిటెడ్

## బిడ్డ సంతోషంగా ఉంటే
# అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్
## వాడినట్లే

OBM: 2642 TG


# మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1. 'దైవదర్శిని' :— ఇందు దైవాన్ని పొందిన వారు, జీవితం వృధా కాకుండా బాగుకి, బాధల విముక్తికి, వారి ప్రియ శిష్యులకు చెప్పిన అనేక దివ్య దైవ రహస్యాలున్నాయి. వెల రు. 10.00
2. 'రసికప్రియ కథలు' :— చదివిన కొలదీ చదవాలనిపించే మధురమైన 70 శృంగార కథలు. అవి గుర్తుకొచ్చినప్పుడల్లా ముసి ముసి నవ్వులు తెప్పిస్తాయి. వెల. రు. 5—00.
3. 'అద్భుత హాస్య కథలు' :— ఈ పుస్తకంలో బ్రహ్మాండంగా నవ్వు పుట్టించే చిన్నకథలు కొన్ని వందలున్నాయి. నవ్వి, నవ్వించటానికి ఉపయోగం. వెల. రు. 5—00.
4. 'చేతి పనులు' :— చిన్న పరిశ్రమలకు, సర్దాకి, సంపాదనకు మీ కిష్టమైన ఎన్నో రకాల సరుకులు సులభంగా ఇంట్లో తయారుచేసుకునే విధానాలు ఇందుగలవు. వెల. రు.5—00.
5. 'మంత్రశక్తి' :— మీ కోర్కెలు నెరవేర్చుకోటానికి వివిధ మంత్రాలు, వాటి అద్భుత రహస్యాలు, సాధనమార్గాలు ఈ పుస్తకంలో పేర్కొనబడినవి. వెల రు. 5—00.
6. 'జీవిత రహస్యాలు' :— మీ దాంపత్యజీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకోవడానికి అనేక దివ్య కామసూత్రాలు ఇందు కలవు. మీరు చదువదగినది. వెల. రు. 5—00.
7. 'యువతి' :— స్త్రీలను గురించి యువతీ యువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహల విషయాలు గలవు. అందరూ చదువదగినది. వెల: రు. 5—00.
8. 'సంతానము' :— కామసుఖాలు అనుభవించుచు కూడా అవసరంలేనప్పుడు గర్భం రాకుండా అవలంబించదగు 60 సులభ మార్గాలు పేర్కొనబడినవి. వెల: రు. 5—00.
9. 'మీ స్వప్న ఫలాలు' :— 3 వేల స్వప్నఫలితాలు 12 వేల వివరాలతో డిక్షనరీలాగ ఇవ్వబడ్డాయి. గూడార్థాలతో ఉండే మీ స్వప్న ఫలాలను సులువుగా తెలుసుకోవచ్చు.వెల.రు.5.00
10. 'మానసిక శక్తులు' :— మీలోని ఆకర్షణశక్తి, ఆత్మశక్తి, దివ్యదృష్టి, మెస్మరిజం, హిప్నాటిజం, ఇంకా అనేక మహత్తరశక్తుల వివరాలు, వాటిసిద్ధికి సాధనరహస్యాలు ఉన్నాయి. రు.5.00

రచన: ఎ. ఎస్. మూర్తి, ఎం.ఏ. పోస్టు ఖర్చు ఒక పుస్తకానికి రు. 2.65, రెండు పుస్తకాలకు రు. 3.25 అదనం. ఏ మూడైనా లేక అంతకు మించి కొనేవారికి పోస్టుఖర్చులు ఉచితం.

**దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు-2.**

(ఆంధ్ర)కు వ్రాస్తే మీకు కావలసిన పుస్తకాలు వి. పి. పోస్టుద్వారా పంపబడును.


## కను విప్పు

అలాచేస్తే విశాల కన్నీళ్ళు ఆరిపోవూ, పారిపోవూ. మరి విశాలలాంటి వాళ్ళు కేవలం కష్టాలనుభవించటానికే పుట్టారేమోనన్నట్టుగా మరణిస్తూ చేసిన తల్లి బోధల్ని తుచ తప్పకుండా పాటించాడు సాంబమూర్తి. విశాలను ప్రతి విషయానికీ దారుణంగా హింసించసాగాడు. "నువ్వు సరిగా పరిచర్యలు చెయ్యకపోవడంవల్లనే మా అమ్మ దాటిపోయిందని" నిందించాడు. అంతేకాదు నరసమ్మ మరణంతో లభించిన స్వేచ్ఛను పూర్తిగా దుర్వినియోగం చేసుకుని డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టటం అలవాటు చేసుకున్నాడు. డబ్బు చేతిలోకి రాగానే ... బెల్లం చుట్టూచేరే ఈగల్లాగ రకరకాల స్నేహితులతన్ని చుట్టు ముట్టారు! సకలవ్యసనాలు నేర్పారు! బస్తీకి తీసుకెళ్ళి! ఇప్పుడతనికి విశాలలో అందం, స్త్రీత్వం కనుపించటంలేదు. బస్తీలో రోజుకో రకం ఆడది ఇచ్చే సుఖం ముందు విశాల తృణప్రాయంలా కనిపిస్తోంది! తాగుడు పేకాట ప్రాణస్నేహితుల్లా తయారయ్యాయి. ఇలాంటి విషయాలు ఎన్నాళ్ళు దాగుతాయి? ఆనోటా ఈనోటా విశాల చెవిన బడ్డప్పుడు ఆమె దిగులుతో కుంగిపోయింది. బతిమాలింది బాపురుమంది వ్యసనాలకు దాసుడవై పండంటి జీవితాన్ని పాడు చేసుకోవద్దని. అయినా సాంబమూర్తి ఆమె వేడికోలును లక్ష్యపెట్టనేలేదు. ఇంకా నాలుగు తన్ని "నాకు నువ్వు సలహా ఇచ్చేదానివా ?" అంటూ ఛీత్కరిస్తూ వెళ్ళిపోయాడు. ఓరోజు ఘోరమైన దుర్వార్త చెవినబడింది విశాలకు. ఆమె గుండెలు పగిలిపోయిన వార్త అది! పేకాటలో డబ్బు పంపకాలలో వచ్చిన తగదా ఫలితంగా నలుగురు స్నేహితులు కలిసి అతన్ని హత్యచేశారని. "ఉన్న మగదిక్కును వేరు చేశావా ? భగవంతుడా !" అంటూ గుండె లవిశేలా విలపించింది విశాల. తల్లి తండ్రుల సాయంతో దినవారాలు ఘనంగానే జరిపించింది దుఃఖభారంతోనే. అప్పుడు బాబుకు అదే రఘుకు పదోనెల, అప్పుడే అవీఇవీ పట్టుకొని నడవటం, మొదలుపెట్టాడు. అత్త... తాత...అనే పదాలు నోట్లో వల్లెవేస్తున్నాడు.

భర్తపోయిన తరువాత ఇరువైపుల ఆస్తికి అధికారిణి అయ్యింది విశాల. తల్లి దండ్రులనుగూడా తనదగ్గరకే రప్పించుకుని

వ్యవసాయపు పనులు...వ్యవహారాలు... తండ్రి వెంకట్రామయ్యగారి కప్పగించింది. సమర్థుడు సహృదయుడైన వెంకట్రామయ్యగారి నిర్వహణలో ఆస్తి చిలువలు పలువలుగా పెరిగింది. విశాల జీవితంలోని పీడ ఎవరో తరుముకొచ్చినట్లు పారిపోయింది. దాని తాలూకు నీడగూడా సోకకుండా ఉంటానికి రఘుకు ఊహ రాగానే విజయవాడ వచ్చి కాపురం పెట్టి...రఘును అల్లారు ముద్దుగా అష్టైశ్వర్యాలతో పెంచింది. వెంకట్రామయ్యగారు... అక్కడే పల్లెలో ఉండి పొలం వ్యవహారాలు చూస్తూ ఫలసాయాన్ని విశాలకందజేస్తుండేవారు. బి. ఎస్. సి. వరకూ రఘును విజయవాడలో చదివించి. విశాలల్లా ... విశాలాక్షమ్మ అయ్యింది. విశాలగా ఉన్నప్పుడు ఎంతోమంది తోడేళ్ళు... అవకాశం చిక్కితే తన డబ్బును ... వయస్సును ఉపయోగించుకుందామని చూశారు. వాళ్ల గుండెల్లో నిదురపోతూ నియమ బద్ధమైన జీవితం గడిపింది. రఘు ఎం. ఎస్. సి. చదువుకోసం విశాఖపట్టణం నివాసం మార్చినప్పుడు అమృతహృదయుడైన తండ్రి వెంకట్రామయ్యగారు మరణించారు. కంటికీ మంటికీ ఏకధారగా ఏడ్చింది విశాలాక్షమ్మ ఆ దుఃఖం భరించలేక...గుండెజబ్బుతో తండ్రి ననుసరించింది తల్లి. తండ్రిపోగానే పల్లెలోని ఆస్తంతా అమ్మి డబ్బు వేసుకుంది విశాలాక్షమ్మ. దానిలో కొంతభాగం పెట్టి విశాఖపట్టణంలో పెద్ద ఇల్లు కొంది. ఎంత గారాబంగా పెంచినా రఘు చదువులో ఫస్టు. ఎం. ఎస్.సి. పాసవగానే గుంటూరు కాలేజీలో లెక్చరర్ ఉద్యోగం వచ్చింది. అప్పటి నుంచీ ఇక్కడే... కొత్తగా కొన్న ఈ యింట్లోనే... (విశాఖపట్టణంలోని యిల్లు అద్దెకిచ్చేసింది)

* * *

విశాలాక్షమ్మ మనసు గతంలోంచి వర్తమానంలోకి దూకింది. ఇంట్లోని గోడగడియారం ఏడుగంటలు కొట్టింది. "ఏమిటమ్మా అంత దీర్ఘాలోచనలో ఉన్నావ్"

(౩౮ వ పేజీ చూడండి)



# డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**ఎస్. వి. ఎస్. — సికింద్రాబాద్**

నా వయస్సు 19 సం.లు. నేను ఒక బిడ్డ తల్లి నయినాను. పాలుపడలేదు. డాక్టరుకు చూపిస్తే పాలువచ్చే గ్రంథులు కొన్ని మూసిపున్నాయి. పాలు రావని చెప్పినారు. దీనికి ఏమైనా మార్గమున్నదా?

ప్రసవానంతరం, ప్రకృతి సిద్ధంగా తల్లు లందరూ తమ శిశువులకి పాలివ్వగలగడం సహజమే అయినా, కొందరిలో మాత్రం పాల ఉత్పత్తికి కారణమైన "మామరీ గ్రంథులు" (పాలిండ్లు) పూర్తిగా పరిపక్వం చెందక పోవటమో లేకఅసలు వృద్ధి చెందక పోవటంవల్లనో పాలు సరిగా ఉత్పత్తి కాక పోవటం జరుగుతుంది. దీనికి కారణాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా స్త్రీ సహజమైన హార్మోనుల లోపం, పిట్యూటరీ గ్రంథి దెబ్బతినటం వల్ల ఈ పాలిండ్లను తదితర స్త్రీ సహజ హార్మోనులను అభివృద్ధి చేసే కొన్ని హార్మోనుల లోపల వల్ల యిలా జరుగుతుంది. దీనికి లేడీడాక్టర్లసలహా పడగడం మంచిది.

**ఎ. ఆర్. ఆర్. — కంచి**

నా పళ్ల చిగుళ్ల నుండి అప్పుడప్పుడూ రక్తం వస్తుంది. దాదాపు ఒక సం. నుండి నా పళ్ల చిగుళ్ళ వెనక్కుపోయి ెప్పిగా ఉంటున్నది

చిగుళ్ల నుంచి రక్తం రావటం అది కూడా అప్పుడప్పుడూ రావటం అనేది ఆహారంలో "విటమిన్" అనేది లోపించి ఉండటం వలననే,

ప్రస్తుతానికి రోజుకి 500 మి. గ్రాల విలువ గల 'విటమిన్' 'సి' మాత్రలు తీసుకుంటే తగ్గిపోతాయని తెలియ జేసినా, ఇలా నిరంతరంగా మందులు మాత్రమే వాడి, ఆహారం లోపాన్ని సరిదిద్దే ప్రయత్నాలు చేసి క్రమేపి ఆహారం ద్వారానే ఈ విటమిన్ శరీరానికి లభ్యమయ్యేలా చూసుకోవటం మంచిది ఈ విషయం గురించి ఇంకా విపులంగా తెలుసుకోవాలం టే 1—3—76 తేదీనుంచి ప్రతి సోమవారం వెలువడే ఆంధ్రపత్రిక దినపత్రికలో "డాక్టర్ కబుర్లు" శీర్షిక క్రమంగా చదవండి.

**ఎస్. వి. ఆర్. — పాలకొల్లు**

నా వయస్సు 45 సం.లు 4 సం॥ల క్రితం నాకు టి. బి. వచ్చింది. 3 సం.లు ట్రీటుమెంటు తీసుకున్నాను. మందులు వాడనక్కరలేదంటే 1 సం. క్రితం మానివేసాను.అన్నిబాధలూ తగ్గినవి. కానిప్రతి ఉదయం లేవగానే ఒకటిన్నర గం. వరకు దగు, ఆయాసంగా ఉంటున్నది. తర్వాత రోజంతా ఏ బాధలూలేవు. యివి తగ్గటానికి తిరిగి ఆ మందులే వాడవలసి వుంటుందా ? లేక మరేమైనా వాడాలా ?

క్షయ రోగానికి మామూలుగా ఒక సం. పాటు క్రమంగా, నిర్ణీత విధిలో మందులు వాడటం అత్యవసరం అని, కొందరికి రోగలక్షణాలు మొ. వి. అంతగా తగ్గకపోతే అవి తగ్గేవరకు అంటే, రెండవ సం.ల వరకు ఈ మందులు వాడవలసి ఉంటుందని శాస్త్రీయంగా అమలులో ఉన్న విధానం.కాని 3 సం.లు చికిత్స కొనసాగించటం మీలో అశ్రద్ధని గాని, వైద్య విధానంలో ఏదో పొరపాటుని గాని సూచిస్తుంది. ప్రస్తుత దగ్గు ఆయాసం మీ ఊపిరితిత్తులలో, క్షయవల్ల ఏర్పడిన రోగలక్షణాల చిహ్నల ప్రభావమే !

దీనికి ప్రత్యేక వైద్యం అనవసరం. బాగా గాలి పీల్చి వదులుతూ ఛాతీ మీది కండరాలు కదిలేలా రోజూ 1 గం. సేపు చేస్తూ వస్తే ఏ మందులూ లేకుండానే 4 నెలలో మీకు ఉన్న లక్షణాలు పూర్తి గా రూపుమాసి పోతాయి.

## కనువిప్పు

(11 వ పేజీ తరువాయి)

నవ్వుతూ పలకరించాడు అప్పుడే వచ్చిన రఘు—బూట్లు విప్పుకుంటూ.

"నేను నీతో మాట్లాడను !" కుర్చీతో సర్దుక్కూర్చునీ తెచ్చిపెట్టుకున్న కోపాన్ని ప్రదర్శించింది విశాలాక్షమ్మ.

"బాగుందమ్మా నీజోక్. మాట్లాడ నంటూనే మాట్లాడేస్తున్నావ్ ! అదిసరే! మా అమ్మగారు చాలా మంచివారట. వాళ్ళ బ్బాయితో ఎందుకు మాట్లాడరో ... ఎందుకాగ్రహించారో... వెంటనే చెప్పేస్తారుట !"

"ఒరేయ్! నేనేం చిన్నపిల్లను కాదురా బెల్లిస్తే చేతిలోఉన్న తాయిలం కాస్తా పెట్టేయ్యటానికి. నా మాట వింటా నంటానో ... రోజూ యిలా అడ్డమైన స్నేహితులతో ఊకదంపుడు కబుర్లతో కాలక్షేపంచేసి... ఆలస్యంగా ఇంటికొస్తా నంటావో తేల్చి చెప్పు" ముఖంలో గాంభీర్యాన్నింకా సడలించ లేదు — విశాలాక్షమ్మ. నీ మనసు కష్టపెట్టే పనులు నేనేమి చెయ్యనమ్మా! నువ్వు చెప్పబోయేది నాకు తెలుసు. పిల్లను చూడ్డానికి వెళ్ళడమేగా! అంత గట్టిగా నువ్వు పట్టుబడితే నేను కాదనుకో దలచుకోలేదీసారి."

"అబ్బ! ఎన్నాళ్ళక్కలిగిందిరా ఈ ముసలి తల్లి కోర్కె మన్నించాలనే బుద్ధి! ఇంకా నేను ఏ కాశీయో, రామేశ్వరమో వెళ్లిపోతానని బెదిరించాలనుకుంటున్నాను. ఈరోజెంత సుదినం. ఏ దేవతలు కరుణించారోగానీ..." తృప్తిగా గాలిపీల్చింది విశాలక్షమ్మ. ఆమె గుండెలమీదనుంచి ఎంతో బరువు దిగిపోయినట్లుంది. ఏ వయసు ముచ్చట ఆ వయసులో జరగాలి ఆడదానికైనా మగవాడికైనాగానీ.

అప్పుడే వచ్చిన రాజమ్మ అందుకుంది. "అబ్బాయిగోరూ మీకు ఏడినీళ్ళు తోడి ఆమాట చెప్పటానికి వస్తూ అంతా విన్నాను. శానా సంతోషం! ఇకనుంచీ లమ్మగోరికీ నాకు బోలెడంత కాలక్షేపం! మీరుగూడా రోజూ ఈయేలకి రావటానికి ఈలుండదండోయ్?! అయమ్మ మిమ్మల్ని ముక్కుపిండి... ఇంటో కూసోబెట్టాది! తెలసా?" రాజమ్మ పరమానందంతో పొంగిపోయింది

"త్వరగా స్నానం కానీ రఘూ! భోంచేద్దాం! ఈ శుభసందర్భంలో మిగతావాటితో పాటు నీకు బాగా యిష్టమయిన కాకరకాయ ఉల్లి వేపుడుతో భోజనం తయారు చేసింది రాజమ్మ. ఆ! రాజమ్మా! త్వరగా భోజనాల ఏర్పాట్లుకానీ... అన్నట్లు ఎల్లుండి మంచి రోజు! రేపు పొద్దున్నే ఆదెయ్య రాగానే పెళ్లిళ్ళ శాస్త్రుల్లగారిని వెంటనే పిలుచుకు రమ్మన్నానని చెప్పు! ఎల్లుండి పిల్లను చూసుకుంటానికి వస్తున్నామని టెలిగ్రాం యిప్పించాలి హైదరాబాద్‌వారికి. మరి ఎల్లుండే ప్రయాణం! నువ్వూ ఆదెయ్యా కలసి ప్రయాణపు ఏర్పాట్లన్నీ చెయ్యండి జాగ్రత్తగా! ఆ!...ఇంకా!"

"చూశారా అబ్బాయిగోరూ! మీ యమ్మగారెంత సంబరపడిపోతున్నారో కోడలుగా రొత్తన్నారంటే ... ఎంతయినా తల్లి హృదయం బాబూ! తల్లి హృదయం!" మెచ్చుకోలుగా విశాలక్షమ్మవైపు చూస్తూ... భోజనాలు డైనింగ్ టేబులుమీద ఏర్పాటు చేయటానికి లోపలకు వెళ్ళింది రాజమ్మ.

భోజనాల సమయంలో సంతోషమంతా విశాలాక్షమ్మదే! కొడుకుచేత కొసరి కొసరి తినిపించింది రాజమ్మ. చేసిన పదార్థాలను తనుకూడా రెండుముద్దలు ఎక్కువే పట్టించాననుకుంది.

మర్నాడుదయం శాస్త్రుల్లగారిచేత టెలిగ్రాం ఇప్పించటం ఆ తరువాత రోజు రఘుచేత కాలేజీకి రెండురోజులు శెలవు పెట్టించటం పంతులుగారితో సహా హైదరాబాదు తరలిరావటం వరుస క్రమంగా జరిగి

పోయాయి (రాజమ్మ...ఆదెయ్యలకు ఇల్లు జాగ్రత్తగా చూడమని చెప్పటం జరిగింది).

పెళ్ళి తరుపు వారిని గురించి కొంత చెప్పాలి ఇక్కడ. పెళ్ళికూతురి తండ్రి పద్మనాభయ్యగారు హైదరాబాదులో ఎ. జి. ఆఫీసులో సూపరింటెండెంట్‌గా చేస్తూ ఈ మధ్యనే రిటైరయ్యారు. జి. పి. ఎఫ్ ... గ్రాట్యుటీ వగైరాలు కలిపి ఓ పాతిక వేల దాకా వచ్చాయి అవి నిర్వాసి పెన్షన్ డబ్బులు ... మనసత్కొడుకు పల్లెటూళ్ళో సాగు చేసే రెండెకరాల స్వంత పొలం తాలూకు ఫలసాయంతో కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నారు ప్రస్తుతం. సుగుణ వారి ప్రథమ సంతానం. బి ఏ పాసయింది. పాలరాతి విగ్రహానికి ప్రాణం పోసినంతందంగా ఉంటుంది. మాట తీరు చాలా బాగుంటుంది పద్మనాభయ్య దంపతులకు సుగుణ కాక ఓ మగపిల్లవాడు గుడా ఉన్నాడు. అతను ప్రస్తుతం సెకండ్ క్లాసు చదువుతున్నాడు జూనియర్ కాలేజీలో. అయితే ఈ మధ్యతరగతి ఆడపిల్ల సంబంధం ... విశాలాక్షమ్మ లాంటి సంపన్నులకెందుకు చెప్పాడు పెళ్ళిళ్ల పేరయ్య? అనే సందేహం కలగటం చాలా సహజం! కాని — దానిక్కారణం లేకపోలేదు సుగుణ పేరుకుతగ్గ సుగుణాలరాశి కాకుండా.. అపురూప సౌందర్యవతి. సాధారణంగా పెళ్ళి సంబంధాల నిర్ణయం పెళ్ళికొడుకు తరపు పెద్దలమీద ఆధారపడి ఉంటుంది కాని సుగుణ తల్లిదండ్రుల విషయంలో అలాకాదు. పెళ్ళికొడుకు తమకు నచ్చి అమ్మాయికి సరితూగుతాడనుకుంటేనే

## కనువిప్పు


మా అమ్మాయినిచ్చి పెళ్ళి చేస్తాను. లేకపోతే చెయ్యను అంటూ భీష్మించుక్కూర్చున్నారు పద్మనాభయ్యగారు. ఇప్పటికి కొన్ని సంబంధాలు పద్మనాభయ్యగారు తిరగ్గొట్టేరు పెళ్ళికొడుకు ఆశించిన స్థాయికి లేనికారణంగా. ఈ విషయమంతా పూసగుచ్చినట్లు చెప్పాడు విశాలక్షమ్మతో పెళ్ళిళ్ల శాస్త్రుల్లుగారు.అంతే! విశాలాక్షమ్మకు పట్టుదల ఎక్కువయింది, చదువరి అందగాడు ఆకర్షణీయంగా ఉండే తన రఘు ఆ పిల్లకి నచ్చక పోవటమా! అసంభవం! "ఏమైనాసరే! ఈ సంబంధాన్నే ముందు చూడాలి!" అంది దృఢనిశ్చయంతో. దాని ఫలితంగానే ఇలా హైదరాబాదు రాపటం!

టెలిగ్రాం ముందుగానే అందుకున్న పద్మనాభయ్య దంపతులు... పరమానందంతో ఎదురేగి స్వాగతమిచ్చారు... టాక్సీలో దిగి తమ యింటికి విచ్చేస్తున్న పెళ్ళికొడుకు బృందానికి. పద్మనాభయ్యగారు మాత్రం రఘును చూస్తూనే... నిర్ఘాంతపోయాడు. చిత్తుచిత్తుగా ఓడిపోయాడు గూడాను. తను ఆశించినదానికన్నా ఎన్నో రెట్లు అందగాడు రఘు! అతన్ని గురించి వివరాలు ముందే పెళ్ళిళ్ల శాస్త్రుల్లుగారిద్వారా తెలుసు. అయితే ఇప్పుడాయనకు మరో జిజ్ఞాస పట్టుకుంది. విశాలాక్షమ్మ లాంటి సంపన్నురాలు కొడుకు...తనివ్వబోయే పదిహేనువేలకట్నంతో తనింటికి అల్లుడుగా వస్తాడా! అని. కాఫీ, ఫలహారాలు పూర్తయిన తర్వాత...విశాలక్షమ్మ రఘులు పిల్లను చూడగానే... పద్మనాభయ్యగారి రొట్టె విరిగి నేతిలో పడ్డది. ఎథావరులు ఒకరికొకరు నచ్చారు కట్నం విషయం ప్రస్తావన కొచ్చినపుడు... "దాన్ని గురించి మా కంతగా పట్టింపులేదన్నయ్యగారూ! మా పిల్లవాడు మీ పిల్లకు మీకు నచ్చాడు. అంతే చాలు" అన్నది విశాలక్షమ్మ వియ్యంకుడితో హాస్యోక్తిగా.

"అమ్మమ్మ! ఎంతమాట వదినా! మీ అబ్బాయికి మీకు మా అమ్మాయి నచ్చటం గూడా మా అదృష్టం సుమీ!" వియ్యపురాల్నప్పుడే మంచి చేసుకోసాగింది పద్మనాభయ్యగారిభార్య. ఇరుపక్షాలనుండీ తనకు లభించబోయే ఘనమైన బహుమతుల గురించి ఆనందంగా ఊహించుకుంటూ "శుభస్య శీఘ్రం!" అంటూ ముహూర్తంగూడా పెట్టేశారు పంతులుగారు.

నెలరోజుల్లోగా సుగుణ వివాహం దాని వెంటనే శోభనం జరిగిపోయి... విశాలక్షమ్మ ఇంటి కోడలుగా గుంటూరులో అడుగు పెట్టింది సుగుణ. పద్మనాభయ్యగారు గూడా ఉన్నంతలో దేనికీ లోపం రానీయకుండా వైభవంగానే జరిపించారు వివాహాది క్రతువులన్నీ.

సుగుణ రాకతో తమ యింటికే ఏదో కొత్తకళ వచ్చినట్లు భావించింది విశాలాక్షమ్మ. ఇతరుల దృష్టి తగిలేటంత అసమాన సౌందర్యంతో...ఉల్లాసంగా ఉత్సాహంగా కోడలు యింట్లో నడయాడుతుంటే ఏదో నవచైతన్యం ఇంట్లో గంతులు వేస్తున్నట్లుంది. మళ్ళీ మళ్ళీ వినాలనిపించేటంత తియ్యటి మాటల గలగలతో అందరికీ నచ్చేలా సుగుణ ప్రవర్తించటం విశేషించి విశాలక్షమ్మనాకర్షించింది. "అత్తయ్యా! అత్తయ్యా! మీరలా హాయిగా సోఫాలో కూర్చోండి! మీకేం కావాలన్నా స్వయంగా నేను సమకూరుస్తాను. కోడలు వచ్చినతర్వాత అత్తగారు సుఖపడాలిగానీ కష్టపడకూడదు! తెలిసిందా?" అన్న మాటలు వీనుల విందులా వినిపించాయి విశాలాక్షమ్మకు. "దొరగారిదివరకు ఏడింటికిగానీ వేంచేసేవారుకారట! ఇక అలాంటివన్నీ బంద్ చేయాలని...ఒక్క కాలేజీ టైము మినహా... మిగతా టైమంతా మీ జీవిత భాగస్వామినితోనే గడపాలని అభ్యర్థన! ఏమంటారు అయ్యగారు?" వచ్చిన మొదటి రోజునే గదిలో ... తనకొడుకును వలపు బాసలతో



కళ్ళేసుకుంటున్న కోడలు సమర్థతకు మనసులోనే ప్రశంస లర్పించుకుంది విశాలాక్షమ్మ

"ఏమంటాను ఈ అమ్మాయిగారి మాటను జవదాటనంటాను సాయంత్రం రాగానే సినిమాకు వెడదాం రెడీగా ఉండు!" తన సుపుత్రుడు చెపుతున్న జవాబు తన కెంతో నచ్చింది ఇక రాజమ్మ ఆదెయ్యలు సరేసరి! ఈ ఇంటికి కోడలు రావటం వాళ్లను తనలాగా ప్రేమగా చూడటం వాళ్ళకు పండగలాగే ఉంది ఇలాంటి కోడళ్ళు తనలాంటి అత్తలు ఉంటే అసలు విభేదాలు ... విద్వేషాలు ఎందుకు తలఎత్తు తాయనుకుంది విశాలాక్షమ్మ తన కొడుకు కోడలు సుఖసంతోషాల కోసం తనేమైనా




సాలోఫేన్ —అమోఘమగు నిరపాయకరమైన నొప్పుల నివారిణి

SAA/AMS/1999 TEL

అమృతాంజన్ లిమిటెడ్‌వారి నమ్మకమైన తయారీ

ఏదైనా చెయ్యాలని నిర్ణయించుకుంది. తమ సంసారమిలాగే కలకాలం ఆనంద నిలయంలా ఉండాలని ఆకాంక్షించింది. ఇదివరకటిలా ఇప్పుడు ఎదురింటి స్కూటరు దంపతులను సాయంత్రాలు ప్రత్యేకంగా గమనించటంలేదు

క ను వి ప్పు

ఇప్పుడా అవసరమెంతమాత్రమూ లేదామెకు. అయితే ఒక్క విషయం ఛటుక్కున గుర్తొచ్చిందామెకు.

ఖరీదైన షాంపూలు మీరు వాడుతున్న ప్రతిసారి
మీ డబ్బు నీళ్ళపాలే—అందుకే తలంటుకోనేందుకు వాడండి..

స్వస్తిక్
షికాకాయ్
షాంపూ సబ్బు
ద్రవపదార్థపు షాంపూలలోగల
అన్ని లక్షణాలు ఉన్నా
ఖరీదు మాత్రం తక్కువే!




స్వస్తిక్ షికాకాయ్ షాంపూ సబ్బులో
భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన
రహస్యం షికాకాయ్ ఉంది

ఆసాయంత్రం కొడుకూ కోడలు షికారు వెళ్లటానికి తన అనుమతి తీసుకోబోయే సమయంలో భ్రుకుటి ముడివేసి గంభీరంగా అంది.

"మీ ఇద్దరి వరసా నాకేం బాగులేదు!'

"ఏమిటమ్మా!" కళవళ పడిపోయాడు రఘు. ఆమె మనస్సు నొచ్చుకోవటం అతనికి భరించరాని విషయం. రోజూ సాయంత్రాలు తామిలా తిరుగుతూ టైము వృథా పుచ్చటం తల్లికి నచ్చలేదేమో? ఇది అతని మనసు లోని శంక.

"అత్తయ్యా! మీరనేది ఏవిషయంలో?" కంగారుపడింది సుగుణ. తనొచ్చి ఈ తిరుగుళ్ళు నేర్పి రఘును పాడుచేస్తున్నానని అత్తయ్య భావించటంలేదు గదా?!

"మన మేమన్నా గతిమాలిన వాళ్లమా ఏమిటి? ఎదురింటి దంపతులు హాయిగా స్కూటర్ మీద వెడుతుంటె మీరు నడిచి వెడుతూ ఎందుకు బాధపడాలి?" విశాలాక్షమ్మ నవ్వుతూ అంది.

"అమ్మయ్య!" ఆ దంపతులిద్దరూ తేలిగ్గా గాలి పీల్చుకున్నారు. "ఒరే రఘూ! నువ్వేమన్నా చేసుకో! ఎంత డబ్బు కావాలన్నా నన్నడిగి తీసుకో రేపీపాటికి మాలీసు చేసిన గుర్రంలా స్కూటరు మన వాకిట్లో మెరుస్తుండాలి! దానిమీద మీ ఇద్దరు ఎక్కి ఎదురింటి జంటకు పోటీగా సినిమాలకు షికార్లకు ... బజారుకు వెళ్ళాలి!" ఆజ్ఞాపించినట్లుగా అన్నది విశాలాక్షమ్మ.

మామూలుగా అయితే రాయంచలా ఉండే 'వెస్పా' స్కూటరు వెంటనే దొరకదు. కొన్ని సంవత్సరాలు దానికోసం పడిగాపులు పడాలి డిపాజిట్ కట్టి. కాని వెదకబోయిన తీగే ఎదురయ్యింది రఘుకు. సడన్‌గా తల ఎత్తిన కొన్ని ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా సరికొత్త స్కూటర్‌ను కొంచెం ఎక్కువ లాభానికి అమ్మేస్తున్న స్నేహితుడొకడు తారసపడ్డాడు రఘుకి. ఆ అవకాశాన్ని సంపూర్ణంగా వినియోగించుకొని అమ్మ మాట నిలబెట్టగలిగాడు రఘు. విశాలాక్షమ్మ సంతోషానికవధుల్లేవు.

ఉదయం సాయంత్రం రఘుకు సుగుణ తోటిదే లోకమయితే ఈ మధ్య కాలంలో విశాలాక్షమ్మ కోడలును వదిలిపెట్టటంలేదు ఇరుగుపొరుగు వారందరకూ కోడలును




# సత్వర నివారణకు శక్తివంతమైన మరియు విశ్వసనీయమైన అనాసిన్ తీసుకొనండి.

**బలీయమైనది!** అనాసిన్ నొప్పిని త్వరితంగా తగ్గిస్తుంది ఎందువలనంటే ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసే. బాధా నివారక పదార్థాలను అది ఎక్కువగా కలిగియున్నది.

**విశ్వసనీయమైనది!** అనాసిన్ డాక్టరు ఇచ్చే విశ్వసనీయమైన ప్రిస్క్రిప్షన్ లాగా ఒక మందుల మిశ్రమం. అందువల్లనే లక్షలాది ప్రజలు అనాసిన్‌ను తీసుకొంటారు మరియు సిఫారసు చేస్తారు.

*జలుబులు మరియు ఫ్లూ, తలనొప్పి, నడుము నొప్పి, కండరాల. నొప్పి మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.*




భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి.

Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd. A/2/5.76

ఘనంగా పరిచయం చేసింది. —వారందరూ సుగుణ అందాన్ని అలాంటి కోడలును పొందిన విశాలాక్షమ్మ అదృష్టాన్ని వేనోళ్ల కొనియాడారు. తను స్వయంగా షాపింగుకు తీసుకెళ్లి ఎన్నో ఖరీదయిన చీరెలు కొనిపెట్టింది. ఇంటికొచ్చిన కోడలు వాటిని కట్టుకొని కొత్త అందాలతో మెరిసిపోతుంటే తనెంతో సంతోషంతో మురిసిపోయింది. రాజమ్మ చేత రకరకాల పిండివంటలు చేయించి కొసరి కొసరి తినిపించింది. పేరంటాలకు ఫంక్షన్లకు స్వయంగా తీసుకెళ్లి సంఘంలో సాటి ఆడవాళ్లలో ప్రత్యేకస్థానం ప్రసాదించింది కోడలుకు. అంతెందుకు ఒక్క మాటలో చెప్పాలంటే కోడలును స్నేహితురాలిగా చూసుకుంటూ అత్తాకోడళ్ల సామరస్యంవిషయంలో కొత్త ఆదర్శాన్ని నెలకొల్పింది విశాలాక్షమ్మ.

కొడుకు కోడలు పడకగది పక్కనె తన గది అవటంవల్ల రాత్రిపూట తనకింకా నిద్ర పట్టని సమయాల్లో ... వారి కిలకిలలతో బాటు కొన్ని మధుర బాసలు కూడా విశాలాక్షమ్మ చెవుల్లో పడుతూనే ఉంటాయి.

"అబ్బ! ఉండమంటే ఏవిటా ఆగడం? అవతల అత్తయ్యవింటే ఏమనుకుంటారు?" గిలిగింతలకు నవ్వే కోడలు గొంతది.

"ఏమనుకుంటుంది! నూతన దంపతుల ప్రణయ చేష్టలనుకుంటుంది వివాహమయిన తర్వాత ఇలా సుఖపడటం అసహజం ఏం కాదుగదా!" గుస గుస లాడుతోంది అబ్బాయి గొంతు. ఒక్కసారి హఠాత్తుగా గతాన్ని జ్ఞప్తికి తెచ్చుకుని పీడకల మళ్ళీ వచ్చినట్టుగా బాధపడింది. అందం ఉంది. బోలెడంత ఆస్తి పట్టుకొచ్చి.. అందగాడైన భర్త లభించి... ఏం సుఖపడింది తను జీవితంలో? భర్త బ్రతికుండగా అకారణంగా...నిర్దాక్షిణ్యంగా అత్త అవమానించితే...అమానుషంగా హింసించాడు భర్త!

మరి తన కోడలు విషయం అలా కాదే... పువ్వుల్లోపెట్టి గుండెల్లో దాచుకునే భర్త! స్నేహితురాలుగాచూసే అత్త! నోటమ్మట మాట వస్తే చాలు... ఆజ్ఞగా భావించి విధులు నిర్వర్తించే నౌకర్లు! రోజూ భర్తతో సరదాలు...సినిమాలు... షికార్లు... తనతో బజార్లు షాపింగులు...సకల భోగ భాగ్యాలు! అన్నీ ఉండి తననుభవించని సుఖం...ఒక

మాదిరి సంసారంలోనుంచి వచ్చి... కోడలు అనుభవించటమా...? పుష్కలంగా పరిపూర్ణంగా...! ఆమె ఎందుకలా అనుభవించాలి? ఆ అవకాశం తనెందుకు చేతులారా ఇవ్వాలి?

తన ఆలోచనలకు...సంస్కార విహీనమైన ఆలోచనలకు...అకారణంగా కోడలు

## కనువిప్పు

మీద తెచ్చుకుంటున్న ఈర్ష్యకు తనే సిగ్గుపడింది విశాలక్షమ్మ! ఆలోచనల బరువుతో మనసు విశ్రాంతిని కోరగా... నిద్రాదేవత పరిష్వంగంలో సోలిపోయింది.

(ఇంకా వుంది)

డా॥ పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ వైద్యాచార్య

హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి.గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్)లిమిటెడ్

మదరాసు-17

### అవీ - ఇవీ - అన్నీ

సరసం

ప్రథమ వార్షికోత్సవ సావనీర్ 1976

విజయవాడ సహిత్య రచయితల సంఘం వారు తమ సంస్థ ప్రథమవార్షికోత్సవసందర్భంగా వెలువరించిన ప్రత్యేక సంచిక ఇందులో వైవిధ్యంగల రచనలు, శీర్షికలుఅనేకం ఉన్నాయి. వివరాలకు: సహిత్య రచయితల సంఘం (రిజిష్టర్డ్), ఆంధ్రప్రదేశ్, సత్యనారాయణపురం, విజయవాడ 520011

MELOTONE



మాలిని

2 BAND PORTABLE TRANSISTOR

మెలోటోన్ రేడియో కంపెనీ

కలకత్తా

డిస్ట్రిబ్యూటర్స్ :

ఆంధ్రా ఎలక్ట్రానిక్స్

ఏలూరు రోడ్

విజయవాడ-520002

ఋతుక్రమం ఆలస్యమైతే ?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

'దేవి పిల్సు' ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాకపోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును




ప్రతిచోటదొరకును

1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును —

2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

FULL COURSE 28 TABLETS Rs 11/-

HALF COURSE 14 TABLETS Rs 6.50

Mfrs:- SEENU & CO., MADRAS-21. Stockists:- City Phrma Distributors, Vijayawada-1. Also Avilable at all leading Chemists & Druggists.

విజయ భాస్కర రైస్ కంపెనీ



బాగుచేయించిన పాత బియ్యం సరసమైనధరలకు హోండెలివరీ సౌకర్యముతో లభించును

ఫోన్ 73831

రాంగోపాల్‌వీధి — విజయవాడ-1

మావద్ద బియ్యంకొని గోల్డుబాండ్ వారి ఉచిత స్టాంపులద్వారా విలువైన బహుమతులుపొందండి!!

70 సం॥గా దేశఖ్యాతిగాంచిన

నారసింహలేహ్యము

సాలామిస్త్రీ, సపేదామిస్త్రీ, రజితము, కుంకుమపువ్వు, మొ. అనేక వస్తువులు దాయము అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది. 1 డబ్బా ఖరీదు రు. 6-75 పోస్టేజి అదనము

పి. శి. ఏ. అండ్ కో.,

పెరిదేపి, ప్రకాశం జిల్లా.

పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము.

ఏజన్సీలు ఇవ్వబడును.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3 Editor. S. Radhakrishna



(గత సంచిక తరువాయి)

మరునటిరోజు సాయంత్రం, అయిదు గంటలకు స్నానం ముగించి తెల్లచీర జాకెట్టు వేసుకుని... “సుగుణా!” అంటూ హాలులోకి అడుగుపెట్టిన విశాలాక్షమ్మ వారిద్దర్నీ చూసి ఆశ్చర్యంతో తలమునకలయిపోయింది. ఎవరు? ఎవరది? ఏమిటా పెద్ద పెట్టున నవ్వులు ...? అందులో ఇద్దరూ కలిసి...!!! తన కోడలు...ఏ విధంగా చూసినా నవ్వలేకుంటున్న తన కోడలు ... కొంప దీసి ... !!!

మనసులో ఉబుకుతున్న ఏవేవో ఆలోచనలను వట్టే బలవంతాన అదిమిపెట్టి...వారిని సమీపించింది విశాలాక్షమ్మ ... అనుమాన దృక్కులతో. తనని చూసి ఇద్దరూ కంగు తింటారనుకుంది. అలాంటిదేమీ జరగలేదు. వారిద్దరి నవ్వులు మాత్రం ఆగిపోయాయి! అతనికి దాదాపు తన వయస్సే ఉంటుంది. తనలాగానే అందంగాను హుందాగానూ కూడా ఉన్నాడు. అతను కూర్చున్న కుర్చీ పక్కనున్న టీపాయ్ మీద స్వీట్స్ పాకెట్టొక టుంది, అది అతను తెచ్చాడని తెలుస్తూనే ఉంది! తన్ను చూడగానే లేచి నిల్చుని వినయ విధేయతలతో నమస్కరించాడు. కోడలు సుగుణే పరిచయం చేసిందతన్ని. తన చూపులను గమనించి.

“ఈయన పేరు మాధవరావు! హైదరాబాదులో కొన్నాళ్ళున్నప్పుడు మా యింటి పక్కనే ఉండేవారు. అందుకని మా యింటోళ్ళ అందరికీ పరిచయం. ఈయనా వీరి శీనుగాను! చిలకలూరిపేటలో తండ్రి ఆస్తికి సంబంధించిన వ్యవహారాలేవో పరిష్కరించుకోవాలని హైదరాబాదు నుంచి వచ్చారు ఓ ఏడాది క్రితం. అవన్నీ పరిష్కరించుకుని ఇక్కడే (గుంటూరులో ఓ మెడికల్ షాపు పెట్టుకుని స్థిరపడ్డారట. ఆ విషయం మాకు తెలియదు. రెండురోజుల క్రితం ఓ మందుల కంపెనీలో పనుండి వీరు హైదరాబాదు వెళ్ళి ... మాకు చాలాకాలమయిందిగదాని ... మాయింటికి వెడితే నాన్నగారు చెప్పారట! నేను పెళ్ళయి గుంటూరులో ఉంటున్న సంగతి! నాన్నగారిచ్చిన అడ్రసు ప్రకారం వెతుక్కుంటూ మనింటికొచ్చారు. వస్తూ ... ఊరికే రావటం బాగోదనుకుని ఉంటారు! దానికోసమేగాబోలు. స్వీట్స్ పాకెట్ కూడా తెచ్చారు!”


అయితే భార్యనుగూడా తీసుకురావచ్చు గదా? ఒంటరిగా ఎందుకొచ్చినట్టు? అదలా ఉంచి... ఆపగలబడి నవ్వాల్సినదేమిటి? విశాలాక్షమ్మ మనసును రకరకాల ఆలోచనలు బాధిస్తున్నాయి. ఆమె మనసులోని విషయాన్ని పసిగట్టినట్టుగా ... మళ్ళీ తనే జవాబు చెప్పింది సుగుణ!

“అన్నట్టు మర్చిపోయా అత్తయ్యా చెప్పటం వీరు ‘శైన్’ అనే కలంపేరుతో వ్యంగ్య చిత్రాలు గీస్తుంటారు. వీరి కార్టూన్లు అన్ని పత్రికలలోనూ వస్తుంటాయి. నిజజీవితంలో కూడా జోకులు తెగవేస్తుంటారు! నాటికి పొట్ట చెక్కలయ్యేలా నవ్వకుండా ఉండలేం! అసలు శ్రీమతిని తీసుకునే వచ్చేవారట ... ఆవిడ రెండో కాన్పుకు పుట్టింటి కెళ్ళిందట!”

మనసులో ఏవో భావాలు ముసురుకోగా గిరుక్కున వెనక్కు తిరిగింది విశాలాక్షమ్మ... వెళ్ళిపోవటాని కుద్యుక్తురాలవుతూ.

“అలా ఆ సోఫాలో కూర్చోండత్తయ్యా! వెళ్ళిపోతారేం?” అంది సుగుణ మామూలుగానే.

“రాజమ్మచేత కాఫీ పంపిస్తాను ..” అని మరోమాటకు అవకాశమివ్వకుండా వంటింట్లోకి వెళ్ళింది విశాలాక్షమ్మ. ఆమె మెదడు నేదో పురుగు తొలవటం ప్రారంభించింది! అంత చనువుగా మాట్లాడుతోంది వాడితో, తనిదీ వాడిదీ మామూలు స్నేహమేనా...? అందులో పక్క పక్క యిళ్ళలోనే ఉన్నారట



కార్టూన్‌లు పంపేవారు స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరుకూడా పంపడం మంచిది. సం.

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బల హీనత్వ, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, స్వప్నస్ఖలనము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రావు స్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

మనోహర రూపానికి
నేషనల్స్
కాశ్మీర్ స్నో
కాశ్మీర్ స్నో
కాశ్మీర్ స్నో
కాశ్మీర్ స్నో




# కనువిప్పు

*జరిగినకథ :* అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు విశాలను సాంబమూర్తికిచ్చి పెళ్ళి చేస్తారు సరస్వతమ్మ, వెంకట్రామయ్యలు. విశాల అత్తగారు నరసమ్మ పులిలాంటి అత్తగారిముందు తనో మేకపిల్లని తెలుసుకుంటుంది విశాల. తల్లి చెప్పుడు మాటలు విని విశాలను హింస పెడ్తుంటాడు సాంబమూర్తి. మూడుసార్లు గర్భస్రావం జరిగినా నాలుగోసారి కొడుకుని కంటుంది విశాల. పక్షవాతంతో తల్లి చనిపోయిన కొద్దికాలానికే పేకాటలో తగాదాల మూలంగా హత్య చేయబడతాడు సాంబమూర్తి. అల్లారు ముద్దుగా పెంచిన కొడుకు రఘుకు సుగుణతో వివాహం జరిపించుతుంది విశాలక్షమ్మ.

కొన్నాళ్ళు...! వాడిలో స్వచ్ఛతనేదే ఉంటే... రఘు ఉన్న సమయంలోనే రావచ్చుగా . ? ఇలా సాగిపోతున్నాయి విశాలాక్షమ్మ ఆలోచనలు

రాజమ్మచేత కాఫీ పంపించిన తర్వాత తలుపు వెనకగా పొంచి ఉంది విశాలాక్షమ్మ... వారేం మాట్లాడుకుంటారో వినాలనే ఆరాటంతో.

కాఫీలు పూర్తయ్యాక సుగుణ అంటోంది దనితో

"తరచుగా వస్తుండండి మాధవరావుగారూ! పరిచయస్తులమే గాని పరాయివాళ్లం గాదుగా!"

"ఓ! యస్! ఇప్పుడింకా టైంలేదు. ఈ సారి వచ్చినపుడు మాత్రం మీ శ్రీవారిని తప్పక పరిచయం చేయాలి సుమా! మాట తప్పావో నీ కందరూ ఆడపిల్లలే పుడతారు!"

"జోక్ బాగుందిగానీ...ఆయన వచ్చి వుంటే ఈపాటికే పరిచయంచేసి వుండేదాన్ని"

"రోజూ ఈ టైముకు వస్తూనే వుంటారు. ఎందుకు లేటయిందో ఈ రోజు మరి?"

"మీ అత్తగారు లోపలున్నట్టున్నారు! ఆమెకు కూడా చెప్పండి మరి! ఇకనే వెళ్లి రానా?"

వీధి గేటు వరకూ సాగనంపటానికెళ్లింది సుగుణ కాఫీ కప్పులు తీసుకుని తిరిగివస్తూ తలుపుచాటునున్న విశాలాక్షమ్మను చూసి బిత్తరపోయి... "ఏందమ్మగోరూ.. ఈడుండారు?" అంది రాజమ్మ

"ఏం లేదు. ఏం లేదు..." తడబడి చకచకా అడుగులు వేసుకుంటూ పోయి హాల్లో సోఫాలో కూలబడింది.

ఈలోపుగా రఘు స్కూటరుమీదరావటం జరిగింది సుగుణ ఎదురెళ్ళి నవ్వుతూ పలకరిస్తూ..."అరెరెరె! ఒక్క అయిదు నిమిషాల ముందుగా వచ్చి వుంటే ఎంత బావుండేది? ఆయన్ని మీకు పరిచయం చేసి వుండేదాన్ని! ఇప్పటివరకూ వుండి మీకోసం చూసి చూసి వెళ్లారు!"

"ఎవరాయన డార్లింగ్?"

"ఓ తెలిసినాయన!"

"అవన్నీ తర్వాత చూద్దాంలే! నువ్వు రడీయేగదా! నేనో పావుగంటలో రడీ అయ్యి వస్తాను! అమ్మ గొంతు శాంక్షన్ చేసింది. నా కిష్టమైన ఓ తెరు టెరిన్ పాంట్సు .. బ్లాక్ షర్టూ సెలక్ట్ చేసి పెట్టాలి రాణీగారు!"

"రాజాగారు అడగడం! ఈ రాణీగారు కాదంటమూనా? ఓకె."

లోపలికొచ్చి ఒంటరిగా అదోలా కూర్చున్న తల్లిని పరామర్శించాడు రఘు ! "ఏమ్మా! అలా వున్నావ్ ! ఒంట్లో బాగా లేదా?"

"అబ్బే...బాలేకే .. బాగానే వుందిరా !"

ఇంకేం ప్రశ్నించలేకపోయాడామెను చూసి అయినా అతని మనస్సంతా అందాల భామ — భార్యామణి సెలక్ట్ చేయబోయే డ్రస్సులమీదే ఉంది. పదినిముషాల్లో ... స్కూటరు మీద కొడుకు వెనకాలగా అతని నడుంచుట్టూ చేతులేసి ... అతన్ని కరుచుకున్నట్లుగా కూర్చుని వెడుతున్న కోడల్ని తొలిసారిగా ద్వేషభావంతో చూసింది విశాలాక్షమ్మ.

* * *

రాత్రి తొమ్మిదిన్నరకు తిరిగొచ్చారు కొడుకు కోడలు! తనింటిదగ్గర భోజనం చేయ్యకుండా వారికోసం ఎదురుచూస్తుంటే ...హోటల్లో భోంచేసిరావటానికి కారణం... కోడలే అయ్యుంటుందని విశాలాక్షమ్మ ఊహ! కాని కొత్త పెళ్లాంతో తీర్చుకునే సరదాల్లో ఒక భాగంగా "ఈపూట హోటల్లో భోజనం చేద్దాం సుగుణా!" అంటే "ఎలా ? పాపం

**మానూతన ప్రచురణలు**

**సి. ఆనందారామం**

| | |
|---|---|
| గుళ్ళో వెలసిన దేవతలు | 6 50 |
| శారద | 7 50 |
| పదిసత్యం? పదసత్యం? | 7 50 |
| చీకటికడుపున కాంతి | 7.50 |
| దశావతారములు | 6.00 |
| మారేకాలంలో మారని విలువలు | 6 00 |
| మమతల కోవెల | 6 00 |
| అజ్ఞాత బంధాలు | 6 00 |
| జాగృతి | 6 00 |
| నిరాశలో నిండుగుండె (త్వరలో) | |

**ఉషశ్రీ**

| | |
|---|---|
| రామాయణము | 15 00 |
| భాగవతము (త్వరలో) | |

**కావిలిపాటి విజయలక్ష్మి**

| | |
|---|---|
| చాకులాంటి లేఖ | 6 00 |
| ఉపకృతులు | 6.00 |

**కౌముది**

| | |
|---|---|
| విజయ | 8.00 |
| కళంకిని | 10.00 |

**కాళీపట్నం రామారావు**

| | |
|---|---|
| జీవధార | 4.00 |
| అభిమానాలు | 3 50 |
| రాగమయి | 3 00 |
| యజ్ఞం | 4.00 |

**ద్వివేదుల విశాలాక్షి**

| | |
|---|---|
| ఎక్కవలసిన రైలు | 7.00 |

**పురాణం సుబ్రమణ్యశర్మ**

| | |
|---|---|
| ఇల్లుకట్టిచూడు 2 భాగాలు | 12.00 |

మీకీ పుస్తకములు కావలసిన
మీదగ్గరలోనున్న బుక్‌షాపులో
అడగండి వారిదగ్గర లేకపోతే
తెప్పించమనండి, తెప్పించకపోతే
మాకు వ్రాయండి M O చేసినవారికి
మాత్రమే పోష్టులో పంపబడును.

**న్యూస్టూడెంట్స్ బుక్ సెంటర్**
ఏలూరురోడ్..విజయవాడ.2. PHONE 74677


# కనువిప్పు

అత్తయ్య మనకోసం ఎదురు చూడరూ?" అని అందని "మా అమ్మకు నేనెలాగో సర్ది చెపుతానులే!" అని రఘు అన్నాడని విశాలాక్షమ్మకేం తెల్సు?

సుగుణెంత బ్రతిమాలినా .. తప్పయి పోయింది క్షమించమన్నా ... ఒక్క మెతుకు గూడా కతకలేదు విశాలాక్షమ్మ! ఆమె రూపం చూసి ఏమీ అనలేకపోయాడు రఘు.

తరువాతరోజు ఉదయం నుంచీ వాతావరణం మారిపోయిందా ఇంట్లో!

రఘు వాకిట్లో ఎక్కడో మూల కూర్చుని 'షేవ్ చేసుకుంటున్నాడు విశాలాక్షమ్మ తన గదిలోనే ఉంది పూజతోసహా ముగించుకుని

మామూలు ప్రకారం తీసుకెళ్ళి "అత్తయ్యా! ఇదిగో తీసుకోండి కాఫీ! రాత్రి భోజనం కూడా చేయలేదు మీరు!" అంది

"నాక్కాఫీ ఇవ్వటానికి పని మనిషి రాజమ్మ ఉంది!" కఠినంగా అంది విశాలాక్షమ్మ సుగుణ మొహంవైపు చూడనన్నా చూడలేదు మామూలుగా రోజూ అయితే... తనవైపు ప్రసన్నంగా చూసి నవ్వుతూ అందుకునేది

సుగుణ మనస్సు చివుక్కుమంది! అత్తగారి కొత్త ధోరణికి తను కాపరానికొచ్చిన తర్వాత 'అత్తయ్య తనతో ఇలా ప్రవర్తించటం ఇదే ప్రథమం! దీనికంతటికీ కారణం రాత్రి తాము హోటల్లో భోంచేయటమే'నని భావించి ఇకముందు అలాంటి పనులు అత్తగారి యిష్టానికి వ్యతిరేకంగా చేయకూడదని నిశ్చయించుకుంది సుగుణ

ఈలోపుగా విశాలాక్షమ్మే అంది గదమాయింపుగా "అక్కడ పెట్టి వెళ్ళు!"

ఇక చేసేదిలేక... "తరువాతన్నా సమాధాన పరచాలి!" అనుకుంటూ వెళ్ళిపోయింది సుగుణ ఆదెయ్య కూరలు తేగానే రాజమ్మ వాటిని తీసుకెళ్ళటం ఆపైన...వంటంతా తన పర్యవేక్షణలో చేయించటం అలవాటు చేసుకుంది సుగుణ ఇక్కడికొచ్చిన తరువాత! అదే అలవాటు ప్రకారం వంటింట్లోకి వెళ్ళబోతున్న సుగుణను పిలిచి మరీ మరీ చెప్పింది విశాలక్షమ్మ

"నువ్వా వంటింటి ఛాయలకు పోయినా నేనూరుకోను! వంట నా సలహా ప్రకారం జరుగుతుంది వ్వాళనుంచీ!"

"అత్తయ్యా! ఎందుకీ శిక్ష నాకు" అని అరుద్దామనిపించింది దుఃఖంతో సుగుణకు. కానీ అలా అరిస్తే పనివాళ్ళముందు లోకువయిపోతుంది తన. ఏమనుకుందో ఏమో మౌనంగా తన గదిలోకి వెళిపోయింది

రఘు కాలేజీకి వెళ్ళిన దగ్గరనుంచీ సాధింపు యింకా ఎక్కువయింది. "అత్తయ్యా మీకేదన్నా షాపింగుపని వుందా? వెళ్దాద్దామా?" ఇప్పుడు పలకరించాలిగదాని ఏదో మాటవరసకంది సుగుణ

"షాపింగుకు కాదు స్మశానానికెడదాం పద!" వర్షించటానికి సిద్ధంగా వున్నాయి సుగుణ కళ్ళు. తనేమంత కానిమాటన్నానని.. కాని పని చేసిందని.. అత్తయ్య ఇలా మారిపోయింది. ఇలా గుచ్చుకునేట్లు మాట్లాడుతోంది! కన్న కూతురుకన్నా ఎక్కువగాచూసుకున్న అత్తయ్యేనా ఇలా మాట్లాడేది? దీనికంతకు కారణమేమిటి? రాత్రి విషయమేనా? లేక ఇరుగుపొరుగువా రెవరైనా తనమీద పుల్లింగాలు చెప్పారా?

"అత్తయ్యా! మూడయింది కాఫీ పెట్టించి పట్టుకొస్తాను!" అత్తను ప్రసన్నురాలను చేసుకోటానికి తెగ ఆరాటపడిపోతోంది సుగుణ, అత్త తనతో అలా ప్రవర్తించటం కత్తిపెట్టి తన హృదయాన్నెవరో ముక్కలుగా కోస్తున్నట్లుగా ఉంది.

"పట్టుకొచ్చి నా నెత్తిమీద పెట్టు!" తిరస్కారం గుప్పించేస్తోంది విశాలాక్షమ్మ మాటలలో అలా మొదలైన సాధింపులు ఇంతై... అంతై...ఎంతో పెరిగిపోయాయి – రోజులు గడిచినకొద్దీ సుగుణ ఉనికే భరించలేకుండా వుంది విశాలక్షమ్మ ఎంత చదువుకున్నా... అత్త సరిగ్గా చూడకపోతే కోడలుగతి ఇంతే నన్నమాట! తీరని వ్యథతో కుమిలి పోవాలన్నమాట! హోటల్లో భోంచేసి రావటమనేది చాలా స్వల్పమయిన విషయం అంత మాత్రానికే యింత శిక్ష విధించాలా? తిట్టాలా కొట్టాలా .. గొంతు నొక్కితె వాడే చస్తాడన్నట్లు చేస్తోంది అత్తయ్య! తిట్టదు ... కొట్టదు ... కాని ఒక్కోమాట శూలంతో గుండెలో గుచ్చి పైకెత్తినట్లుంటుంది .. అందులోని వ్యంగ్యం! ఇంకా దారుణమయిన విషయమేమిటంటే – ఏపనీ తను ముట్టుకోటానికి అర్హురాలు కాదన్నట్లు వెలివేసినట్లు చేసింది దీనివల్ల తనెంతో లోకువయి

పోయింది రాజమ్మకు నౌకరు అదెయ్యకూడదు ! మొదట చూపిన గౌరవాన్ని వారిప్పుడు తన కివ్వటంలేదు. తన తెక్కే మీటనన్నట్లు ప్రవర్తిస్తున్నారు! అవమానభారంతో ఎన్నో సార్లు తలదించుకుపోయిన సందర్భాలున్నాయి. తన కళ్లలోని కన్నీరు ఉబికి రాబోతుంటే... ఆనకట్టు వేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఎందుకిలా హేయంగా తయారయింది తన బ్రతుకు ? దీనిలో తను చేసిన తప్పేమిటి ? తనను తాను సమాధానపరచుకోలేక పోతోంది సుగుణ. చదువుకొన్న చదువు — "ధైర్యంగా ఉండి సమస్యను పరిష్కరించుకో సావధానంగా !" అని ప్రోత్సాహ పరుస్తున్నా — "ఎంతైనా నువ్వు ఆడదానివి ! అందులో అత్తచాటు కోడలివి ! అత్త మంచితనం లేకపోతే నీ బ్రతుకు రాణించదు ! ఆమె ఆగ్రహిస్తే నీ మనుగడ కష్టాల మలుపులో కాపురముంటుంది సుమా!" అని వాస్తవికత సుగుణలోని ధైర్యాన్ని హరించి పిరికిమందు పోస్తోంది !

బాగా చదువుకున్న వాడు సంస్కారి కాలేజీ లెక్చరర్ అయిన భర్తన్నా తన బాధని సానుభూతితో అర్థంచేసుకుని తన సమస్యకో పరిష్కారమార్గం చూపించకపోతాడా...?!అని అభిప్రాయపడింది సుగుణ కాని అది గగన కుసుమమే అయింది. చదువు సంస్కారానికి— తల్లంటే పిల్లిలా భయపడటానికి—సంబంధం లేదని తెలుసుకుంది సుగుణ.

రఘు—"అమ్మ అభిప్రాయానికి తిరుగు లేదు. అందులో నాజోక్యం ఆసక్తే లేదు !" అన్నప్పుడు కన్నీట మున్నీట విలపించింది సుగుణ! ఆ తరువాత అత్త సాధింపులకు పూర్తిగా లొంగిపోయింది ... ఏమన్నా ఎదురు తిరిగితే భర్తతో కాపురం చేసుకునే అవకాశం ఉంటుందో ఉండదోనని ! అత్తగారి మనస్థితిని దృష్టిలో పెట్టుకుని సినిమాలు షికార్లు అన్నీ మానుకుంది. ప్రపంచంలో ఏదీ తనకు పట్టనట్లుగా వేదాంతిలా కూర్చోటం ... మరీ మనసులో బాధ పెల్లుబికినప్పుడు కన్నీళ్లు జలజలా కార్చటం .. ఆ తర్వాత లేని నిద్దరోకి జారుకోవటం అలవాటు చేసుకుంది. అత్త తనమీద ప్రేమ చూపటం లేదని ... బహిరంగంగానే సాధిస్తోందని తెలుసుకున్న రఘు భార్యమీద ప్రేమను తగ్గించేశాడు. మార్పు విడెయుడుకదామరి ! లేకపోతే... రేపు ఆస్తంతా ఏ ఆశ్రమం పేరన్నా రాసే



స్తుందేమోనని తనపనిహుళక్కి అవుతుందని అతని భయమేమో ?!

ఇక విశాలాక్షమ్మ సంగతి—తనలో తానొక సారి పునర్విమర్శ చేసుకుంది కోడలుగా తననుభవించిన చెరలు ... ఇప్పుడు తన కోడలుగా సుగుణ అనుభవిస్తున్న మానసిక స్థితిని బేరీజు చేసుకుంది. తను — మచ్చలేని కోడలుగా ఇంట్లో అడుగుపెట్టినా అక్రమంగా అన్యాయంగా అమానుషంగా తనను సాధించి బాధించి — భర్తచేత హింసింప జేసింది తన అత్త ! కాని అత్తగా తనులా కాదు ! కోడలు మంచిదనుకున్నంత సేపూ




ఆమెనందలం ఎక్కించింది ! కాని ... తన కోడలు తననుకున్నంత మంచిదేమి కాదు ! తన అందంతో చదువుతో తనను మోసగించి తమయింట్లో అడుగు పెట్టింది ... తన గుండెల్లో నిప్పు పెట్టింది ! ఈ రాజుకునే మంటనార్పటం ఎవరితరం ? దీనికీ మాధవరావుగాడికీ నిశ్చయంగా ఏదో సంబంధం ఉండి తీరాలి ! లేకపోతే ఇప్పటికి ఏ నాలుగు సార్లో వచ్చాడు వాడు ! వాడు వచ్చినప్పుడల్లా ఏదో అనటం ఇది పగలబడి నవ్వటం ! పైగావాడు అబ్బాయి రఘు లేనిసమయాల్లోనే రావటం !! ఇదంతా ఏమిటి ?! తనను రఘును సుగుణ వెన్నుపోటు పొడవటం కాదూ? తమకు నమ్మకద్రోహం కావించటం గాదూ ? అలాంటి కోడల్ని రాచి రంపాన పెట్టటం నిలువునా చీల్చటం నేరమెలా అవుతుంది? దాన్నింతటితోనే వదలకూడదు ! అత్తను మోసం చేసినందుకు తగిన గుణపాఠం నేర్పాలి ! కుమిలి కృశించిపోయేట్లు చెయ్యాలి ! తను చేస్తున్నపని సముచితమైనదేనన్న దృఢనిశ్చయానికొచ్చిన విశాలాక్షమ్మ కోడలుమీద తనలోని ఈర్ష్యాద్వేషాలు కోడలు సంకట పరిస్థితికి చాలా వరకు కారణమా ? అన్న భావానికి తావివ్వనేలేదు.

ఇంక ముందు కార్యక్రమమేమిటో...! అన్న విషయం మీద ఓ నిర్ణయాని కొచ్చింది విశాలాక్షమ్మ! భార్యగా సుగుణంటే ప్రేమాభిమానాలున్నాయి రఘుకు ! అది విశాలాక్షమ్మకు తెలుసు ! అందుకనే ... కిలెరిగి వాత పెట్టాలన్నట్లుగా ప్రవర్తించాలనుకుంది.

ఓరోజు మాధవరావు వచ్చి కూర్చున్నాడింట్లో ! మాటకారి అవటంవల్ల ... "మా యింటికి రాకు ఫో!" అని విశాలాక్షమ్మ చేత వెళ్లగొట్టించుకునే స్థితిలో ఉండడతను. పైగా విశాలాక్షమ్మకు ముందే నమస్కార బాణం వదులుతాడు! సుగుణను "చెల్లెమ్మా!" అని సంబోధిస్తాడు.

సుగుణ ముఖం వివర్ణంగా ఉండటంవల్ల ఆమె మానసికంగా ఏదో దిగులుగా ఉందని గ్రహించిన మాధవరావు ఆమెను నవ్వించటం తన కనీస కర్తవ్యంగా భావించాడు. జోకుల మీద జోకులు వేస్తూ ... కబుర్లు చెప్ప సాగాడు. హాస్యానికున్న దుర్గుణమే నవ్వించటం గదా! పైగా ఆడదాని నవ్వు నాలుగువిధాల చేటట ! అక్షరాలా అదే జరిగింది సుగుణ జీవితానికి ! కాదు...సూత్రధారిణై జరిపించింది విశాలాక్షమ్మ !!

సరిగ్గా అదే సమయానికి స్కూటరేసుకుని ఇంటికి వస్తున్న కొడుకును వీధిలోనే అల్లంత దూరాన ఆపి ... నెమ్మదిగా లోనికి తీసుకొచ్చింది విశాలాక్షమ్మ. ఈలోపుగా అతని మనసు విరిగేలా నూరిపోసింది !

"ఏం చెప్పనురా అబ్బాయ్ ! మన వేలుతో మన కన్ను పొడుచుకున్నట్లవుతుందని ఇన్నాళ్ళు చెప్పలేదు నీకు ! ఇలా తరచు జరుగుతుందీ వ్యవహారం ! నేనున్నానని గూడా ఖాతరు చేయటంలేదురా ! కోడలు ముండ ! వాడ్నే మన్నా అంటే — పొగరుగా ఎదురు తిరుగుతాడు. కొట్లాటకు కూడా దిగవచ్చు. అందు

(40వ పేజీ చూడండి)

## కనువిప్పు
(18వ పేజీ తరువాయి)

కని వారితో సభ్యతగానే మాట్లాడి పంపించేయ్! తరువాత దీని సంగతేమో ఇలా..." లంటూ పొగ రగిలించింది విశాలాక్షమ్మ!

రఘు రాగానే ... అగ్ని కాజ్యం పోస్తున్నట్టుగా మాధవరావు సుగుణల నవ్వులు




మంత్రించినట్లు ఆగిపోయాయి! సుగుణ మాటలకోసం తడబడుతున్నట్లు. మాధవరావు ముఖంలో నెత్తురుచుక్క లేనట్టు ఫీలయ్యాడు రఘు.

"నమస్కారం సార్! రఘుగారూ! ప్లీజ్ డోంటుసీయూ! వేనెప్పుడొచ్చారా-మీ దర్శనం కావటంలేదు! ఇవ్వాళ అనుకోకుండా మిమ్మల్ని కలుసుకోవటం చాలా సంతోషంగా ఉంది!" అన్నాడు మాధవరావు. అతను నవ్వుతుంటే-అది తెచ్చిపెట్టుకున్న నవ్వులా ఉంది. రఘుకు అతనిమీద చాలా మంటగా ఉందతనికి పైకి మాత్రం సభ్యత లోపించకుండా.

"నమస్కారం! మీగురించి మా మిసెస్ తరచుగా చెపుతూనే ఉంటుంది. ఏదో అవకాశంలేక మిమ్మల్ని కల్సుకోటం పడలేదు. అయినా...ఆ యిబ్బంది ఏమీ వుండనీయదు లెండి! మా సుగుణ చాలా కలుపుగోలుమనిషి!" అంటూ ఇరువుర్ని మార్చి మార్చి చూశాడు రఘు. విశాలక్షమ్మ తనకేమి పట్టనట్టుగా నటిస్తూ దూరాన నిలబడి, చోద్యం చూడసాగింది. ఓ అయిదు నిమిషాలు .. మంచితనం నటిస్తున్న రఘులో మాట్లాడి వెళ్లిపోయాడు మాధవరావు ఇరువైపులా పులుల్లా కనిపిస్తున్న విశాలక్షమ్మ. రఘులను-తప్పించుకోటానికి ఫలహారపేక్షణలా లోనికి పోబోయింది సుగుణ అది రఘుకు ఎన్నో రకాల అర్థాలను చాటిచెప్పింది.

"ఆగు! ఎన్నాళ్లుగా సాగుతోందీ వ్యవహారం?" దగ్గరగా వెళ్లి మెడమీద రెండు గుద్దులేశాడు. పక్కలో బాంబు పడ్డట్టు అదిరి పడింది సుగుణ! నీలాకాశం ఉరుముతుందని ఎవరూహిస్తారు? కాని ఉరుముతున్న మాట నిజం! ఏమనాలో తెలియక ఏం చెప్పాలో తెలియక అదోరకంగా అతనివైపు చూసింది సుగుణ కన్నీరు జాలువారుతుండగా. ఆ చూపులో యుగ యుగాలుగా మగవాడి దౌష్ట్యానికి అన్యాయంగా బలైపోతున్న మౌనబాధ...కన్నీటిగాథ...అసహాయురాలైన స్త్రీ దైన్యం! మూర్తీభవించి వుంది.

తన పథకం తనయుడంత తెలిగ్గా అమలు జరపటం విశాలాక్షమ్మ కెంతో సంతసాన్ని కలిగించింది!

"ఏమండీ మీరుగూడా నన్ను..."అనుమానిస్తున్నారా అన్న భావం ఆ ప్రశ్నలో వుంది!

"నోర్ముయ్! నేనేం వినదల్చుకోలేదు

## యువతరం

పి. విల్సన్ రాజ్ కుమార్ స్వస్థలం విజయవాడ అయినా తెనాలి వి. ఎస్. ఆర్. కళాశాలలో బి. ఏ. ఫైనలియర్ చదువుతున్నాడు. క్రికెట్ వాలీ బాల్, టేబిల్ టెన్నిస్‌లు ఆడతాడట. నాటకాలల్లో వేషాలు కడ్తాడు. మూడు సంవత్సరాలుగా అంతర్ కళాశాల నాటక నాటిక పోటీల్లో అత్యుత్తమ నటుడు, ఉత్తమవిలన్‌గా



బహుమతు లందుకున్నానని చెప్పాడీ యువ కళాకారుడు. నాటకాల్లో తిరిగినంతమాత్రా చదువుమీద అశ్రద్ధ చూపకూడదు అంటున్నాడు.

హిందీ, తెలుగు భాషల్లో వుత్తమ సినిమాలు చూస్తాడు. అక్కినేని, సంజీవ్‌లు అభిమాన నటులు గ్రెగరీపెక్, చార్లెస్ బ్రాన్‌సన్‌లు నటించిన ఇంగ్లీషు బొమ్మ లన్నీ చూస్తున్నాడు.

ప్రత్యేకంగా సినీ నటుల్ని చూడ్డం ఇష్టంలేదు. మన రాజకీయ నాయకుల్ని మించిన నటులు మరిలేరు అంటున్నాడితడు. కాలేజీల్లో అమ్మాయిలు లేకపోతే అందం వుండదు. అందుకని కో - ఎడ్యుకేషన్ వుండాలి అన్నది ఇతని అభిప్రాయం.

'జీవిత భాగస్వామిని ఎన్నిక చేసుకోవటంలో పెద్దవారి పాత్ర వుండరాదు. పిల్లలకే పూర్తి స్వేచ్ఛ నివ్వాలి' తాగుడుమీద మనసులేదు—సిగరెట్లు మాత్రం అప్పుడప్పుడు కంపెనీ కోసం తాగినంత మాత్రాన తప్పులేదు అనేది ఇతని అభిప్రాయం.

ఎమ్. ఏ. చదివి ఆ తర్వాత ఫిలిం యాక్టింగ్ స్కూల్లో నటనలో శిక్షణ పొందాలన్నది ఈతని ఆశయం.

---

ముందు నువ్వు...నువ్వు..." చాలా కఠినంగా వున్నాయి రఘు మాటలు.

"పుట్టింటికి పొమ్మంటావా! అంతేగా?" ఆ మాత్రం అర్థం చేసుకోలేనిదాన్ని కాదు లెండి!" కళ్లల్లో నీళ్లు చివ్వున చిప్పిల్లాయి సుగుణకు. "తప్పుచెయ్యని వాడ్ని నువ్వే తప్పు చేశావు!" అని దండిస్తే ఎలా వుంటుందో... అలా వుంది ఆమె పరిస్థితి.

"అర్థం చేసుకొన్నదానివయితే వెంటనే దయ్‌చెయ్యి!"

"లేకపోతే..." ధైర్యం కూడదీసుకుంటూ గొంతు పెగుల్చుకుని అంది సుగుణ.

"మెడబట్టి గెంటాల్సి వుంటుంది!"

అంతమాట పడ్డాక ఇక అక్కడుండటం అనుచితమనిపించింది. తన బ్రతుకిలా అన్యాయంగా కూలిపోతున్నందుకు... కాలిపోతున్నందుకు వలవలా విలపిస్తూ...బట్టలు సర్దుకుని బయలుదేరింది. అన్యాయంగా అపనింద వేసి పంపుతున్న ఆ తల్లికొడుకులను చూస్తే ఎక్కడో హృదయపు పొరల్లో వున్న రోషం... ఆవేశం పెల్లుబికి పైకొచ్చాయి అత్తకు-భర్తకు - తనిస్తున్న శాపమా అన్నట్లుగా "అక్రమంగా నన్ను వెళ్లగొట్టినంతమాత్రాన మీరు సుఖపడతారనేది కల్లోనిమాట! భర్త వదిలిన భార్య...ఈ సమాజంలో ఎటువంటి విమర్శలకు గురవుతుందో...! భార్య - దగ్గర లేని భర్త గతి కూడా - అంతే!!" అని శోకమూర్తిలా వెళ్లిపోయింది బస్టాండుకు.

"శభాష్ రఘూ! నువ్వు నిజంగా శ్రీరామచంద్రుడిలాంటి వాడివి!" అంటూ కొడుకు చేసిన ఘనకార్యానికి అభినందించింది తల్లి.

"నీ మాట జవదాటితే నా బ్రతుకెందుకమ్మా!" మాతృభక్తిని ప్రకటించాడు రఘు.

కూతురికి జరిగిన అన్యాయానికి ఎంతో వగచారు పద్మనాభయ్య దంపతులు. ఈ విషయంలో తామేం చెయ్యాలో ... ? కూతురి కాపురాన్నెలా చక్కబెట్టాలో వారికి అర్థం కాలేదు. మొగుడొదిలేసిన భార్యగా రేపటి నుంచి సుగుణ ఎలాంటి విమర్శలు ... విషమ పరిస్థితులు ఎదుర్కోవాలో ... నని తమలో తామే కుమిలిపోయారు.

ఇహపోతే పెళ్లాన్నొదిలేసిన మగ మహారాజు! రఘు ఎంత సుఖపడుతున్నాడో చూద్దాం!

తల్లి మనసు నొప్పించలేని బలహీనత కొద్దీ.. భార్యను తిట్టి తగిలేశాడుగానీ ... సుగుణ లేని లోటు చాలా విషయాల్లో కనిపించ సాగింది. రాత్రిళ్లు సంగతలా ఉంచి సాంఘికంగా తన పొజిషన్ చాలా దిగజారి పోయిందని తెలిసి వచ్చింది రఘుకు.


### వైద్యము

నత్తియుందా ? బాగుగామాట్లాడుటకు డా. సూరత్‌కర్ "అంటిస్టామర్ సెట్టు" వాడండి. అనేకులు లాభపడ్డారు. ఉత్తరాలు ఇంగ్లీషులో, వ్రాసి, 50 Ps. Stamp జతచేసి పంపండి.

**Ramakant Brothers,**
480, Shanwarpeth, Poona-30.




PHARMA-MEDICO (INDIA) PVT. LTD.
BOMBAY-60 NB

ఏజెంట్సు : (1) సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, భావనారాయణవీధి, విజయువాడ—1, (ఆం. ప్ర.)

### మీకు సంతానం లేదా ?



పరిశోధన, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిప్పుడు యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ ...

ఉచిత వివరములకు

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం**

రైల్వే స్టేషన్ దగ్గర, ... వీధి
తెనాలి 2.

ఇదివరకు ఏవరింటికన్నా జంటగా వెడితే ఎంతో మర్యాద మన్ననా చూపేవాళ్ళు ... చక్కగా రిసీవ్ చేసుకుని— అతిథి సత్కారాలు ఘనంగా జరిపేవాళ్ళు. ఇప్పుడో ... 'ఎందు కొచ్చిన శనిరా!' అంటూ తప్పించుకుంటున్నారు.

## కనువిప్పు

ప్రాణమిత్రుడనుకున్న ప్రభాకర్ ఇంటికి వెడితే వాడి ముఖంలో ... తన రాకకు అయిష్టత స్పష్టంగా కనుపించింది. కారణం — వాడి భార్యగూడా చాలా అందంగా ఉంటుంది! ఎక్కడ తను వాడి భార్యతో ఎక్కువగా మాట్లాడుతాడో ... ఆమెను కొరుక్కుతినేస్తాడేమోనన్న భయంతో ప్రవర్తించాడు. అయిదు నిముషాలవ్వగానే


ఈ రోజుల్లో తలనొప్పి అంటే తలనొప్పిమాటలా!

సాలోఫేన్ ను వాడండి. అమోఘంగా నొప్పులను నివారించే మాత్ర. విశిష్టమైన రకము వెల అతిచౌక

మంచిరకపు నొప్పుల నివారిణి సాలోఫేన్‌ను గమనించండి. దీనిలో రెండు మందులు అమోఘంగా నొప్పులను పోగొట్టేవి చేరివున్నాయి — ఆస్ప్రిన్, ఫెనాసిటిన్ — అయినప్పటికీ వెల మాత్రము 7 పైసలే ఒక మాత్ర. సాలోఫేన్ అతిశీఘ్రంగా, తలనొప్పులకు జలుబులకు, పండ్లనొప్పి, ఫ్లూ జ్వరాలకు కండలనొప్పులకు ఉపశమనం కల్గిస్తుంది. సాలోఫేన్ నొప్పుల నివారిణి మాత్రలు—ఏళ్లతరబడి ఇంటింటా ప్రసిద్ధిపొందిన అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారి.

అమృతాంజన్ లిమిటెడ్ వారి నమ్మకమైన తయారీ




సాలోఫేన్ - అమోఘమగు నిరపాయకరమైన నొప్పుల నివారిణి

SAA/AMS/2000 TEL

"ఆఫీసు పని ఉందోయ్ మరోసారి కలుసుకుందాం!" అంటూ లేచిపోయాడు. "వదిన్ని పుట్టింట్లో ఎందుకన్నయ్యగారూ ఉంచటం? ఇక్కడ మీ కిబ్బంది కాదూ ?" అంది ప్రశ్నార్థకంగా ప్రభాకర్ భార్య. ఆమె మాటలో నీ భార్యను పుట్టింట్లో ఉంచటం దేనికి ? నువ్విలా తిరగటం దేనికి ? అన్న హెచ్చరిక ఉందని గ్రహించాడు రఘు బాగా పరిచయం వున్న సుబ్బయ్యగారింటికెడితే ఆయన తన వయసొచ్చిన ఆడపిల్లల నందరినీ అలమరలో పెట్టి దాచి పెట్టినట్లు ప్రవర్తించారు– ఒక్క ఆడపిల్లనయినా తనతో మాట్లాడనీయకుండా! ఇదే ఇంతకు ముందు సుగుణతో వెడితే ఆడపిల్ల లందరూ తనతో చనువుగా మాట్లాడిన వాళ్లే!

ఎదురింటి జంట సరేసరి! తనన పహాస్యం చేస్తున్నట్లుగా కిసుక్కున నవ్వి చెయ్యిచెయ్యి కలుపుకుని గదిలో దూరేవారు తను గమనిస్తున్నప్పుడు.

ఇక కాలేజీలో పరిస్థితి మరీ దారుణం! తన వెనక "పెళ్ళాన్ని వదిలేసి రోడ్లు సర్వే చేస్తున్న లెక్చరర్ ఆయనేరా!" అని కొంత మంది కుర్రాళ్లు మర్యాదగా మాట్లాడితే... "అందమైన పెళ్లాల సేవలను అనుభవించే అర్హత అందరు చవటలకూ ఉండదురా!" అంటూ ఘాటుగా విమర్శించే వాళ్లు కొంత మంది విద్యార్థులు. కాగా కో లెక్చరర్స్‌కిదో వినోదమైపోయింది! "సరదాగా షికారు పోదాం! రమ్మ"నెవరైనా అడిగితే "సారీ! బ్రదర్! మాకు ఇంటిదగ్గర పెళ్లాం బిడ్డలున్నారు! నీలాగా రికామీగా లేము!"అనేవారు తన స్థితిని ఎత్తిచూపిస్తూ.

ఒకసారి ఇద్దరు లెక్చరర్‌లమధ్య పోట్లాట వచ్చి.. అందులో ఒకతను... "నేను చాలా నీతిపరుణ్ణోయ్! పెళ్ళాన్ని వదిలేసి... వెరైటీ కోసం రోజుకో చోటు వెతుక్కుంటూ పోయే వాణ్ణి గాదు కొంతమందిలా.. !" అన్నాడు.

ఒకసారి ప్రిన్సిపాల్ ఏదో స్పెషల్ పార్టీ కండక్టు చేస్తుంటే...తనకా హ్వానం రాకపోతే వెళ్ళి అడిగాడు రఘు ప్రిన్స్‌పాల్‌ను. "సారీ! మిస్టర్ రఘు! ఈ పార్టీలో పాల్గొనటానికి భార్యలను తీసుకుని రాగలిగినవాళ్లే అర్హులు! కొన్ని కారణాల దృష్ట్యా ఆ అర్హత మీరు కోల్పోయారని విన్నాను. ఐ కాంట్ హెల్ప్ యు!" అన్నారు నొసలతో వెక్కిరిస్తూ. బజారులో వస్తుంటే వీధి అరుగుల మీద కూర్చునే పనిపాటలులేని నిషేపరాయుళ్ళు కూడా. "వాడేనా పెళ్ళాన్నొదిలి పెట్టినవ్నాపి!" అంటుంటే భరించలేకపోయేవాడు రఘు వాళ్లందర్నీ ఖండ ఖండాలుగా నరికితే...!?" పళ్ళు పటపట నూరాడు నిస్సహాయంగా

విశాలాక్షమ్మ పరిస్థితీ అలానే వుంది. 'మీ కోడలెప్పుడు వస్తుందమ్మా విశాలాక్షమ్మా !" అని తెలిసీగూడా కొందరడిగితే ఏం జవాబు చెప్పాలో తెలియలేదామెకు. 'కోడలును కొట్టించి పుట్టింటికి పంపి... కొడుకును అచ్చోసిన ఆంబోతులా ఊరిమీద


# స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సులు

## ఆంధ్రా యూనివర్శిటి, వాల్తేరు

## ప్రకటన

పి. యు. సి./ బి. ఏ./బి.కాం. కోర్సులకు నేరుగా ప్రవేశమునకు ప్రవేశపరీక్ష.

1976-77 విద్యాసంవత్సరపు కరెస్పాన్‌డెన్స్ కోర్సుల క్రింద పి. యు. సి./బి. ఏ. బి.కాం. డిగ్రీ తరగతులలో ప్రవేశించుటకు ప్రవేశపరీక్ష దరఖాస్తులు భారతదేశంలో నివసిస్తున్న అభ్యర్థుల నుండి ఆహ్వానించబడుచున్నది. పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములు స్వీకరించు ఆఖరుతేదీ 10-6-1976 రు.10 పీనల్‌ఫీతో కూడిన దరఖాస్తులు 21 6-1976 వరకు అంగీకరించబడును

1-7-1976 సం. నాటకి 20 సం.లు పూర్తిచేసి యుండవలయునన్నది మినహా ప్రవేశ పరీక్షకు ఎట్టి కనీస అర్హతలు అవసరములేదు. ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తత్సంబంధిత తరగతిలో ప్రవేశమునకు స్కూల్‌ఆఫ్ కరెస్పాండెన్స్ కోర్సులలో మాత్రమే అర్హులు.

అభ్యర్థులు ఒక సంవత్సరములో ఒక ప్రవేశ పరీక్షకంటె ఎక్కువ దరఖాస్తు చేయుటగాని పరీక్షకు కూర్చొనుటకుగాని వీలులేదు.

ప్రవేశ పరీక్ష 1976 జూలై చివరివారములో జరుపబడును

ప్రవేశపరీక్ష ఈ క్రింది విషయములపై జరుపబడును

I. 2 సం. పి.యు.సి.లో ప్రవేశము కొరకు (పరీక్ష వ్రాయుభాష ఇంగ్లీషు లేక తెలుగు
(1) ఇంగ్లీషు (2) తెలుగు లేక హిందీ (3) గ్రూప్‌పేపరు సోషల్‌స్టడీస్ ఒకపేపరు
(దీనిలో చరిత్ర, సివిక్సు, ఆర్థికశాస్త్రము, భూగోళశాస్త్రము ఉండును).

II 3 సం.ల బి. ఏ. డిగ్రీ కోర్సులో ప్రవేశము కొరకు
(పరీక్ష వ్రాయు భాష ఇంగ్లీషు మాత్రమే)
(1) ఇంగ్లీషు, (2) తెలుగు లేక హిందీ.
(3) గ్రూప్ విషయములు : ఈ క్రిందివానిలో ఒకదానిపై రెండు పేపరులు.
(1) చరిత్ర (2) ఆర్థికశాస్త్రము (3) రాజకీయశాస్త్రము (4) పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ (ప్రజాపరిపాలన).

III 3 సం.ల బి. కాం. డిగ్రీకోర్సులో ప్రవేశమునకు
(పరీక్ష వ్రాయుభాష ఇంగ్లీషు మాత్రమే)
(1) ఇంగ్లీషు (2) తెలుగు లేక హిందీ.
(3) గ్రూప్ విషయములు : 2 పేపర్లు కామర్సు I మరియు కామర్సు II

ఇష్టపడు అభ్యర్థులు సిలబస్, దరఖాస్తుఫారము నమూనా ప్రశ్నాపత్రముల వగైరాలకు ఎం.ఒ. ద్వారా రు 5 పంపుచూ ఈ క్రింది సంతకదారునికి వ్రాయవచ్చును. మనిఆర్డరు కూపన్ మీద ఏ పరీక్ష సిలబస్ కావలసినది విపులముగా వ్రాయవలెను.

వాల్తేరు,
తేది 8-5-76

ప్రొఫెసర్ కె. వి. శివయ్య
డైరెక్టరు.

వదిలేసింది !" అని తనవెనక అమ్మలక్కలు ఆడిపోసుకుంటుంటే చెవులు మూసుకునేది విశాలాక్షమ్మ "తన అత్త తనకు కోడంట్రికం పెట్టిందటగా ! అందుకని తనకోడలుకు కోడం టికం పెడుతోందిప్పుడు. తన అత్త తీసుకు తీసుకు చచ్చింది . మరి దీనిగతి . !" తనంటే గిట్టనివాళ్లు తనమీద నిరసన అలా వ్యక్తపరుస్తుంటే (చాటుగా నే) శివశివా ! అనుకుంది పుట్టింటికి పంపటం కోడలుమీద కక్ష సాధించటాని కనుకుంటే అది తనను మరో విధంగా కట్టికుడుపు తోందేమో అని కలవరపడి పోయింది విశాలాక్షమ్మ

(ఇంకావుంది)


# కొత్త రెక్సోనా మీ చర్మాన్ని మృదువుగా మెరిసేలా ఉంచుతుంది




ఆధునికంగా ఉరిడే అమ్మాయి, ఆరోగ్యమైన చర్మం కోసం వాడుతుంది కొత్త రెక్సోనా. ఇది మీ చర్మాన్ని, నఖశిఖ పర్యంతం మృదువుగా, మెరిసేలా ఉంచుతుంది. కొత్త రెక్సోనాతో స్నానం చెయ్యండి—మీ చర్మసౌందర్యం కోసం.

## కొత్త రెక్సోనా-మీ చర్మసౌందర్యం కోసం

లింటాస్-RX 68-140 TL

హిందుస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్ మిక్స్చర్ జీర్ణశక్తిని సరిచేస్తుంది. దానికి తోడ్పడుతుంది. బిడ్డని ఆరోగ్యంగా. సంతోషంగా ఉంచుతుంది. అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్ మిక్స్చర్‌నులినొప్పి, వాయువు అజీర్ణం, పళ్ళువచ్చే కాలంలో ఇబ్బందులు వాటికి మంచి గుణం ఇస్తుంది.




అమృతాంజన్ లిమిటెడ్

బిడ్డ సంతోషంగా ఉంటే
అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్
వాడినట్లే

OBM: 2642TG

మేక్స్ కాఫీ

సరియైన పద్ధతిలో తయారైనది ఉత్సాహమునిచ్చును

మీరు కూడా ఒకసారి వాడి చూడండి.




Mfg:-
నీలగిరి కాఫీవర్క్సు
H.O. రాజమండ్రి.

బ్రాంచీలు:- విశాఖపట్నం, అమలాపురం
కాకినాడ, విజయనగరం.

రాజమండ్రి : ఫోన్—2454 & 887; విశాఖపట్నం : ఫోన్—2076


# కసాయిలు

## వక్కమన్నె లక్ష్మీప్రసన్న

*(గత సంచిక తరువాయి)*

> *జరిగినకథ.* 5 అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు విశాలను సాంబమూర్తికిచ్చి పెళ్ళిచేస్తారు సరస్వతమ్మ, వెంకట్రామయ్యలు. విశాల అత్తగారు నరసమ్మ. పులిలాంటి అత్తగారిముందు తనో మేకపిల్లని తెలుసుకుంటుంది విశాల. తల్లి చెప్పేడు మాటలు విని విశాలను హింస పెడ్తుంటాడు సాంబమూర్తి. మూడుసార్లు గర్భస్రావం జరిగినా నాలుగోసారి కొడుకుని కంటుంది విశాల. పక్షవాతంతో తల్లి చనిపోయిన కొద్దికాలానికే పేకాటలో తగాదాల మూలంగా హత్య చేయబడతాడు సాంబమూర్తి. అల్లారు ముద్దుగా పెంచిన కొడుకు రఘుకు సుగుణతో వివాహం జరిపించుతుంది విశాలక్షమ్మ. పరిచయస్థుడైన మాధవరావుతో సుగుణ ప్రవర్తనను అనుమానించిన విశాలాక్షమ్మ ప్రోద్బలంతో భార్యను పుట్టింటికి పంపేస్తాడు రఘు.

ఓ రోజు రఘుకు కాలేజి అడ్రసుకు ఉత్తరం వచ్చింది. దానిమీద దస్తూరి పరిచయమైనది కాకపోవటంతో ఉత్కంఠతతో దాన్ని ఓపెన్‌చేసి చదివాడు లోకల్ లెటరది!

ప్రియమైన రఘుబాబుగార్కి !

నాకు హైదరాబాదునుండి పద్మనాభయ్యగారు ఉత్తరం రాశారు. ఇలా కొంపలు కూల్చటం ఎప్పుడు నేర్చుకున్నావని? దానికి కారణం...నా రాక, నా చనువు మూలంగా సుగుణను అపార్థం చేసుకుని పుట్టింటికి

శాశ్వతంగా పంపివేశారట మీరు! మనస్ఫూర్తిగా మిమ్ము మన్నిస్తున్నాను. జోకులేసి సుగుణను నవ్వించటం మినహా...నేనేతప్పూ చెయ్యలేదామెతో. నా జోకులలో ఒక కాపురం కూలిందని తలుచుకుంటే— నామీద నాకే అసహ్యం వేస్తోంది. సందర్భం గమనించకుండా నవ్వటం నవ్వించడం ఎంత భయంకర పరిణామాలకు దారితీస్తుందో తొలిసారిగా తెలుసుకుని సిగ్గుపడుతున్నాను. మరో విషయం ఇందులో మీ అమ్మగారి పాత్ర చాలా ఉండిఉంటుందని నానమ్మకం. తరువాత... మంచిమనసున్నాసరే మీరులేని టైములో వచ్చి(కాకతాళీయమే అయినాగానీ)మీ భార్యతో కబుర్లుచెప్పి ... ఆమె కాపురం చెడగొట్టినందుకు శిక్షార్హుణ్ణి నేనుగానీ ... ఆమెకాదు. కావాలంటే నన్ను తిట్టండి! కొట్టండి! చంపండి! ఆమె సుగుణేకాదు సుశీల కూడాను! నామాటలమీద నమ్మకం లేకపోతే నాభార్య నడగండి. ఆమె రెండ్రోజుల క్రితమే బిడ్డనెత్తుకు వచ్చింది. ఆబిడ్డ గొంతుకమీద కాలుపెట్టి నొక్కుతూ మరీ అడగండి! అలాంటి ఇరకాట పరిస్థితిలో గూడా నాభార్య మాయిరువురికీ (అంటే సుగుణకూ నాకు) సంబంధముందీ అంటే మీ ఎదురుగా కత్తితో పొడుచుకుని చస్తాను. విజ్ఞులు ఇంతకన్నా మీకేమని వ్రాయను ?

ఇట్లు దౌర్భాగ్యుడు
మాధవరావ్ !

ఆ ఉత్తరం రఘులో ఎంతో సంచలనం కలిగించింది. మానసిక సంఘర్షణతో నలిగిపోయాడతను. వస్తుతః రఘుకు సుగుణమీద అనురాగమేగానీ అనుమానం లేదు. కానీ తల్లిమాట జవదాటలేని తన బలహీనత వల్ల... "కళ్ళెదుట కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న నిజాన్ని కల్ల అని ఎలా అంటావ్?"అన్నట్లుగా నిలవేయటం వల్ల ఆవేశంతో ఉద్రేకంతో యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి భార్యను దారుణంగా యింట్లోనుంచి వెళ్ళగొట్టేశాడు. అయితే దాని ఫలితం అనుభవించక తప్పలేదతనికి. అనుక్షణం భార్య తియ్యటి మాటలు ... చిలిపి నవ్వింపులు ఆమెతో గడిపిన మధురక్షణాలు గుర్తొచ్చి మనసును కలచివేయసాగినయ్.

మాధవరావును కలుసుకొని..."తన భార్య సుగుణ అక్షరాలా సుగుణే!" అని పదే పదే చెప్పించుకొని వీనులారా విని సంతోషంతో గంతులెయ్యా లనిపించింది. అతనితో పాటు అతనింటికి వెళ్ళి ... అతని భార్య నోటి ద్వారా ... "సుగుణ నిజంగా సౌశీల్యవతి !" అని విని సంతృప్తిగా నిట్టూర్చి ... ఎలుగెత్తి అరవాలనిపించింది — "నాభార్య నిర్దోషి నాభార్య నిర్దోషి" అని ఎప్పుడెప్పుడు సాయంత్రమవుతుందా ? అన్న తహ తహతో గడిపాడు రఘు ! బయట పడగానే... స్కూటరును ఆఘమేఘాల మీద శాంతి మెడికల్ షాపుకు పోనిచ్చాడు — ఇదివరకు సుగుణ చెప్పిన అడ్రసు ప్రకారం. 'తొందర కాలస్యం మొగుడనే' సామెతను ఋజువుచేస్తూ ... మాధవరావా షాపులో లేడు ! షాపులో ఉన్న కుర్రవాడి ద్వారా అతని ఇంటి అడ్రసు తెలుసుకుని ... రివ్వున వాలాడక్కడ ! మాధవరావు నేమ్‌బోర్డు చూసి తృప్తిగా నిట్టూర్చి ... స్కూటరును రోడ్డుపక్కగా పార్కుచేసి లాక్‌చేసి గేటు తీసుకుని లోనికడుగు పెట్టాడు రఘు. మాధవరావు ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. తలుపు తట్టాలా ! వద్దా ! అన్న సంశయంతో సతమత మవుతున్న రఘును లోపల్నుంచి వినిపిస్తున్న మాటలు చెయ్యి పట్టుకుని ఆపాయి ! చెవులు రిక్కించి ఉత్కంఠంతో ఆమాటలు వినసాగాడు.

"ఏమండీ ! ఏమండీ ! ఇవ్వాళ మీ పుట్టిన రోజుగదా ! ఎంతో సంతోషంగా ఉండవలసిన సమయంలో మీ రేదో వేదనతో కుమిలిపోతుంటే నాకెలా ఉంటుంది చెప్పండి ? ఇంతకీ...మీ మనసులోని బాధేమిటో నాకు చెప్పరూ ?" అది మాధవరావు భార్యగొంతని గ్రహించాడు రఘు.


"ఏం చెప్పమంటావ్ శాంతీ ! చెప్పినంత మాత్రాన ఏమవుతుంది ? చీకట్లు ముసిరిన ఆమె జీవితంలో తిరిగి వెన్నెల విరుస్తుందా?" రుద్ధకంఠంతో అంటున్నాడు మాధవరావు.

"ఏదీ...! సుగుణ విషయమేనా మీరు మాట్లాడేది ?"

"అవును శాంతీ! ఒక్కసారి బాగా జ్ఞాపకం తెచ్చుకో. మనం హైదరాబాదులో ఉండేటప్పుడు నాప్రతి పుట్టినరోజు పండుగకు సుగుణకు ఆడపడుచు కానుకగా ఓ చీర పెడుతుండేదానివి గుర్తుందా ?"

"అవును"

"కిందటిసారి వాళ్ళ యింటికి వెళ్ళినపుడు



దేవి మిలు REGD
వాడండి ముఖ్యంగా అలస్యమైన,
క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
స్త్రీలకు ఆరోగ్యమునకు ఎల్లప్పుడు కలిగించును
SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs. SEENU & Co., MADRAS-21

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

మీకు సంతానం లేదా ?



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

## కను విప్పు

సుగుణ అదోలా విచారంగా ఉన్నట్టు కనుపించింది. ఆమెను నవ్వించి మానసికమైన దిగులు పోగొట్టాలనే దృష్టితో ఎన్నో హాస్య ప్రసంగాలు చేశాను. ఆమెను పకపకా నవ్వించగలిగాను. ఆసందర్భంలోనే అంది సుగుణ— "ఇదిగో మాధవరావన్నయ్యగారూ! మీ జోకులన్నింటికి తెగనవ్వేస్తున్నందుకు మంచి బహుమతివ్వాలి మీరు. తెలిసిందా?" అని—

"అలాగే తప్పకుండా! ఏం కావాలో చెప్పమ్మా! అన్నాను నేను. ఇంకా ఏదో ఎందుకు ? మీ పుట్టినరోజు వస్తోందిగదా త్వరలో! మీ యింటికి వస్తాను నేను. మామూలుగా వదినను ఓ మాంచి చీర సెలక్టుచేసి రడీగా ఉంచమని చెప్పండి! అంది. కానీ ఇప్పుడేం జరిగిందో చూశావుగదా శాంతీ ?! మనింటికి తీసుకొచ్చి చీరపెట్టి పంపాల్సిన సుగుణను నాకారణంగా భర్తచేత వెళ్లగొట్టించాను శాంతీ...! సుగుణ కాపురంలో నిప్పులు పోశాను !!" పూడుకుపోతోంది మాధవరావు గొంతు.

"అలా బాధపడకండి ! నిజం నిప్పులాంటిది ! ఇవ్వాళ కాకపోయినా రేపయినా తప్పక బయట పడుతుంది. కలుపుగోలుతనంతో ఆమెతో హాస్యంగా మాట్లాడటం మినహా మీరేతప్పు చేయలేదని మీ మనసుకు తెలుసు. మీ మనసు తెలిసిన భార్యగా నాకు తెలుసు. ఏదో ఒకనాడు తను తొందరపాటుతో చేసిన తప్పును తెలుసుకుంటాడు సుగుణ భర్త. ఆమెను మళ్లీ తిరిగి ఏలుకుంటాడని నా గట్టినమ్మకం !" అతన్ని ఓదారుస్తోందామె.

* * *

ఆ మాటలు వింటున్న రఘు—ఇక నిలవలేక పోయాడక్కడ. అప్రయత్నంగా అతని కళ్లు పశ్చాత్తాపంతో వర్షించాయి. హాండ్ కర్చీఫ్‌తో కళ్లద్దుకుని యాంత్రికంగా అడుగులువేస్తూ వచ్చి స్కూటర్‌ను స్టార్ట్ చేశాడు. గమ్యంలేని బాటసారిలా...రోడ్లన్నీ తెగ తిరిగాడు. అతని మనసంతా అశాంతిగా గజిబిజిగా వుంది. "అన్యాయంగా నన్నొదిలేశారని ఇప్పటికయినా తెలిసిందా మీకు?" అని సుగుణ పదేపదే దీనంగా ప్రశ్నిస్తున్నట్లనిపించింది. బరువెక్కిన హృదయంతో రాత్రి ఎనిమిదింటికి ఇంటికి చేరుకున్నాడు రఘు. అన్నందగ్గర కూర్చున్నాడన్న మాటేగానీ అతని మనసు మనసులోలేదు. అన్నీ సుగుణ మీది ఆలోచనలే ! "ఏం రఘూ! అదోలా వున్నావేమిటి? వంట్లో బాగుండలేదా?" విశాలక్షమ్మ ఆత్రుతగా అడిగింది.

ఏంలేదు బాగానే ఉందంటూ దాటవేశాడు రఘు. కాని విశాలాక్షమ్మ ఊరుకోలేదు. "నాకు తెలుసురా! నీ మనసు సుగుణ గురించే ఆలోచిస్తోంది! తప్పుచేసినా...దాని మీద నీకింకా ప్రేమ పోయినట్టు లేదు! అంతా ఖర్మ!" అంటూ వాపోయింది రఘు చెవుల్లో ఏదో సముద్రఘోష! మాధవరావు యింట్లో తను విన్నదేమిటి? ఇక్కడ అమ్మ అంటున్నదేమిటి? పిచ్చెక్కినట్లయింది రఘుకు! చెయ్యి కడుక్కుంటూనే వెళ్లి మంచంమీద పడ్డాడు. ఆ రోజునుంచీ రఘు జీవితంలో మార్పు వచ్చింది. ప్రతి విషయంలో అనాసక్తి ఏర్పడింది. తిండి తిప్పలు సరిగా పట్టించుకోవటంలేదు. నీరసించి పోయాడు. గడ్డం బాగా పెరిగి రోగిలా తయారయ్యాడు. దుస్తులు విషయంలో శ్రద్ధ చూపడం మానివేశాడు. కాలేజీకో పదిహేను రోజులు లీవు అప్లయి చేశాడు. కొడుకు పరిస్థితిచూసి తల్లడిల్లిపోయింది విశాలక్షమ్మ. "వీడిలా తయారవ్వటానికి సుగుణ లేకపోవటమేగదా కారణం!" అని గుర్తొచ్చి మరీ బెంబేలు పడిపోయింది. సుగుణ విషయంలో ఓ పట్టాన మనసు సమాధాన పడటం లేదు. అలాఅని... సుగుణ తప్పుచేసిందని ఖచ్చితంగా నిర్ణయించలేక పోతోంది. నిజానికి తను కళ్లారా చూడలేదు గదా! కేవలం ఊహించుకోవటమే తప్ప... "అమ్మా! నిజం చెప్పమ్మా! సుగుణ మాధవరావుతో కలిసి నీచంగా ప్రవర్తించటం నువ్వు స్వయంగా చూసిన తర్వాతనే సుగుణ మీద ఆ నిర్ణయానికొచ్చావా ?" అని రఘు నిలదీసి అడుగుతుంటే ఏం సమాధానం చెప్పాలో తెలియటం లేదామెకు. "నీకోడలు అగ్నిహోత్రం లాంటి పవిత్రమైన మనిషి ! దారుణంగా దాని కాపురంలో నిప్పులు పోశావు ! ఇప్పటి కయినా మించిపోయింది లేదు. సుగుణను వెంటనే తిరిగి తెచ్చుకో. మళ్లీ యిల్లు కలకలలాడుతుందని" ఇరుగు పొరుగు అమ్మలక్కలు తన్ను దుయ్యబడుతూ సలహాలిస్తుంటే... ఏంచెయ్యాలో తోచటం లేదామెకు!

* * *

ఇలా ఉండగా రఘు ఓ రెండు రోజులు తీవంగా జ్వరపడ్డాడు మూసిన కన్ను తెరచిన పాపానపోలేదు డాక్టరు చెప్పిన ప్రకారం టైముకు మందులు.. గ్లూకోజునీళ్ళు...వగైరాలు ఇస్తున్నప్పుడు రఘు రూపం పరిశీలనగా చూసిమొదలునరికిన చెట్టులా అయిపోయింది విశాలాక్షమ్మ. రఘు ముఖంలో ఎక్కడా కళాకాంతులు లేవు! ఇదివరకటి అందమైన ముఖబింబం ఇప్పుడు నీరసానికి దైన్యానికి ప్రతిబింబంలా ఉంది! "ఇలా కొన్ని రోజులు పోతే!" గడగడ వణికిపోయింది విశాలాక్షమ్మ "అమ్మో...! ఇంకేమైనా ఉందా.. ?!"

హఠాత్తుగా భర్త గుర్తు కొచ్చాడు విశాలాక్షమ్మకు. గోడకున్న ఆయన ఫొటో వైపదోలా చూసి నిట్టూర్చింది. తల్లి దుర్బోధ విని ... భార్యను అలక్ష్యంచేసి ... తాగుడు పేకాట...స్త్రీ వ్యసనాల పాలబడి... అధోపతనమయి పోయాడు తన భర్త! అలాగే తనూ ... కోడలి మీద దుర్బోధ చేసి తన కొడుకు పతనానికి కారణ మవుతోందా? ఏమో...! రేపు రఘు మాత్రం అలా తయారవ్వడని ఏమిటి నమ్మకం? లోకంలో ఎంత మందిని అలా చూట్టంలేదూ? ఊహు! వీల్లేదు...అలా జరగటానికి ఎన్నటికీ వీల్లేదు! కారుచీకటిలాంటి తన జీవితంలో మిగిలిన ఆశాకిరణం రఘు ఒక్కడే! అతని జీవితం పతన మవటం తన కంఠంలో ప్రాణముండగా జరగని పని! "కావలిస్తే ... కావలిస్తే...!" ఏదో నిర్ణయాని కొచ్చినట్టుగా...అక్కడున్న కుర్చీలో కూలబడింది విశాలాక్షమ్మ.

నాలుగయిదు రోజులకల్లా ఓ మాదిరి స్వస్థత చిక్కింది రఘుకు. "కళ్ళలో వత్తు లేసుకుని అన్ని పనులు మీ అమ్మగారే చేశారు బాబుగారూ! ఆమె సేసిన సేవవల్లే మీకు జొరం తొరగా తగ్గిపోనాది. సూడండామె ముఖమంతా ఎలా పీక్కుపోనాదో...!" అంది రాజమ్మ. తల్లివైపు ప్రేమగా చూశాడు రఘు! అంతలో అతనికేదో గుర్తొచ్చినట్టు ముఖం మ్లానమయింది. నూతిలోనుంచి మాట్లాడుతున్నట్టుగా అన్నాడు.

"మీ కోడలుంటే...నీకీ తిప్పలన్నీ తప్పేవిగా అమ్మా!"

విశాలాక్షమ్మ వెన్నుమీద ఎవరో చరిచినట్టయింది. ఆమెకు అంతర్వాణి ప్రబోధం చేసినట్లయింది. నిద్రనుంచి మేల్కొన్నట్టుగా...

"బాబూ! ఒక చిన్నమాట" అంది. ఆ గొంతులో పశ్చాత్తాపం తాండవిస్తోంది.

"ఏమిటమ్మా?"

"కోడలును వెంటనే పంపమని మీ మామ గారికి ఉత్తరం రాయి"

"అమ్మా!" మంచంమీద నుంచి అయిదడుగులు ఎగిరిపడినంత సంతోషంగా అరిచాడు రఘు! అతని మనసు నిండా చల్లని ...తెల్లని ... వెన్నెల పరచుకున్నట్లయింది, అయినా వెంటనే బయటపడ దలుచుకోలేదతను.

"తప్పమ్మా! తప్పు! తల్లిగా నువ్వలాటి చెడు సలహాలివ్వరాదు! నీ కోడలు కులట! పతిత! ఆ విషయం నీకు నిర్ధారణగా తెలుసు!"

"బాబూ! చచ్చినపాము నెందుకింకా చంపుతావు!"

"అయితే .. !"

"అవును బాబూ! రఘూ! ఆమె చేసిందన్నది నిజం కాదు! దాన్ని నేనే తొందరలో అపార్థం చేసుకున్నా వెంటనే కోడలును తీసుకురమ్మని మీ అత్త మామలకు ఉత్తరం రాయి!"

"ఉత్తరమేమిటమ్మా పెళ్ళిగ్రాం ఇస్తాను!" గాలిలో తేలిపోతున్నంత ఉత్సాహంతో విశాలాక్షమ్మ వద్దంటున్నా వినకుండా స్కూటరేసుకు పోయాడు రఘు పోస్టాఫీసుకు.

"అమ్మయ్య!" అనుకొని హాయిగా నిట్టూర్చింది విశాలాక్షమ్మ. కానీ అంతలోనే ఆమెలో ఏదో భావసంఘర్షణ! ఆ ఆలోచనల ధాటికామె ఆగలేకపోయింది పెనుగాలికి చిగురుటాకులా అల్లాడిపోయిం దామె మనస్సు.

* * *

అల్లుడి దగ్గరనుంచి వచ్చిన పెళ్ళిగ్రాం అందుకొని చూసిన పద్మనాభయ్యగారు పరమానందభరితులయ్యారు. "మళ్లీ తనజీవితం చిగురించబోతోందన్నమాట!" అని తలచుకొని ఆనందంతో పొంగిపోయింది సుగుణ. అవమానించబడిందన్న ఆవేశంలో అత్తింటినుంచి పౌరుషంగా వచ్చేసిందేగానీ...రఘు అంటే సుగుణ కపారమైన ప్రేమానురాగాలున్నాయి. అవునుమరి! అంత తేలిగ్గా వదులుకునేదయితే...పవిత్రమైన వివాహ బంధానికర్థమేముంది?" ఇన్నాళ్ళకాయన తన నిర్దోషిత్వాన్ని తెలుసుకున్నారన్నమాట! అదేచాలు" అనుకొంది సుగుణ. సుగుణ తల్లి గూడా సంతోషించినా...రాక్షసిలాంటి వియ్యపురాలి



ఈ ఫొటోలో పాపలిద్దరూ పొట్టదాకా కలిసిపోయి పుట్టారు. (3-1-75 ఆంధ్ర సచిత్రవారపత్రికలో) 13 మాసాల వయస్సులో వీరిని శస్త్రచికిత్స ద్వారా వేరు చేసినప్పుడు వీరి బొమ్మలు వేశాము. ఇప్పుడు యీ అమ్మాయిల వయసు 2½ సంవత్సరాలు. పేర్లు: క్లారా, ఆల్టాగ్రాడిగ్స్ డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన వీరికి జీవనాన్ని ప్రసాదించింది ఫిలడెల్ఫియా (పెన్సిల్వేనియా) ఆసుపత్రి.

మది అంత తేలిగ్గా నమ్మకం కుదరటంలేదు ఆమెకు "ఇదేం ఎత్తుగడో? మళ్ళీ తన కూతు నెక్కడ రాచిరంపాన పెడుతుందో" అని ఆమె భయం! అందుకనే అందామె—పద్మనాభయ్యగారితో "ఏదేమైనాగానీ...మనం కూడా వెళ్ళి...అక్కడ ఓ పది రోజులుండి... అమ్మాయికి ధైర్యం చెపితేనే మంచిది! లేకపోతే...ఆ అత్తయ్యుండ మనమ్మాయిని సరిగ్గా చూస్తుందో చూడదో మళ్ళీ...!" అని ఒప్పించింది. "సంసారన్ని కూతురు సుఖపడేట్లు చూడటం తను కర్తవ్యం!" అనుకున్న పద్మనాభయ్యగారు "సరే! అలాగే చేద్దాం!" అన్నారు.

మర్నాడుదయమే కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు పద్మనాభయ్య దంపతులు సుగుణను తీసుకొని. గుంటూరు చేరేసరికి మిట్టమధ్యాహ్నం దాటిపోయింది. ఆ సమయంలో వియ్యాలవారికి శ్రమ కలిగించటం బాగుండదని హోటల్లో భోంచేసి...ఆటో రిక్షాలో ఎక్కి బ్రాడీపేటలోని విశాలాక్షమ్మ ఇంటి దగ్గర దిగారు.

* * *

అత్తమామలకు...తన ప్రియసఖి సుగుణకు— రఘు ఎదురెళ్ళి స్వాగతం పలికాడు. కొంచెం నీరసంగా ఉన్నా.. నున్నగా షేవ్ చేసుకుని...మంచి బట్టలు వేసుకుని...మనసులో ఉరకలువేసే ఉత్సాహంతో...నీట్‌గా ట్రిమ్‌గా ఉన్నాడు రఘు.

"రండి! రండి!" అంటూ సాదరంగా గౌరవ పూర్వకంగా ఆహ్వానించాడు. రాజమ్మ, ఆదెయ్యలు కాళ్ళు కడుక్కోవటానికి నీళ్ళివ్వటం తుండందించటం లాంటి మర్యాదలు చేశారు. అందరూ వరండాలో వేసివున్న కుర్చీల్లో సుఖాసీనులయ్యారు. ఎదురు బదురుగా పట్టిన మబ్బులన్నీ విడిపోయిన ఆకాశం నిర్మలంగా ఉంది. సూర్యుడు ప్రకాశవంతంగా వెలుగుతున్నాడు. ఇంటి ముందు రోడ్డుమీద అప్పుడప్పుడు ఆటోలు, రిక్షాలు తిరుగుతున్నాయి. రాజమ్మ, ఆదెయ్యలు కాఫీ టిఫిన్ల ఏర్పాట్లకు లోనికెళ్ళిపోయారు.

సుగుణను చూసిన ఆనందాన్ని పట్టలేని రఘు—తన సంస్కారాన్ని గుర్తు తెచ్చుకుని "నన్ను క్షమించు సుగుణా! జరిగిపోయింది పీడకలలా మరచిపో ... నీ జీవితాన్ని స్వర్గ తుల్యం చేస్తాను!" అన్నాడు.

## కను విప్పు

"మీరు నన్ను క్షమించాలి చూపరుల కపోహ కలిగేలా మాధవరావుతో ప్రవర్తిస్తున్నాననే విషయాన్ని మరచిపోయినందుకు!" నొచ్చుకుంటూ అన్నది సుగుణ.

"మనలో మనకు క్షమాపణ లేముందిలే అల్లుడూ! ఇకనుంచి హాయిగా ఉండండి మీరిద్దరూ! పెద్దవాళ్ళం మాకంత కన్నా కావలసిందేముంది?" అన్నారు పద్మనాభయ్యగారు చిరునవ్వుతో.

"అన్నట్లు అత్తయ్యేరీ? కనుపించరే!" అంటూ లేచి లోనికెళ్ళింది సుగుణ "మేమూ అదే అనుకుంటున్నాం!" అన్నారు పద్మనాభయ్యగారు భార్యను కూడా కలుపుకొని.

అత్తయ్య కోసమని గదిలోకి వెళ్ళిన సుగుణకు టేబిలుమీద మడత పెట్టిన కాగిత మొకటి కనిపించింది. వణికే చేతుల్తో దాన్నందుకుని ఆత్రంగా చదవసాగింది.

## కూల్ డ్రింకులు

### మాంగోపంచ్

కావలసిన వస్తువు :— మామిడిపళ్ళు 2, యాలకులు 6, పంచదార అరకప్పు, పాలు 1 కప్పు, నీరు అరకప్పు.

చేసేవిధానం :— మామిడిపళ్ళ రసం తీయాలి. పంచదారా, నీళ్ళూ, యాలకు పొడివేసి బాగా కలియబెట్టి వడకట్టాలి వడగట్టిన రసానికి పాలుచేరిస్తే 'మాంగో పంచ్' తయారవుతుంది. దీంట్లో ఐసు వేసుకుని తాగితే ఎంతో రుచిగా ఉంటుంది.

### లెమనేడ్

కావలసిన వస్తువులు — నిమ్మపళ్ళు 6, పంచదార 1 కప్పు, నీళ్ళు 4 కప్పులు, లెమన్ ఎసెన్సు 2 చుక్కలు, నారింజ కాయ 1.

చేసేవిధానం :— పంచదార నీళ్ళలోవేసి పొయ్యిమీద పెట్టి పాకం తియ్యాలి. లేగ పాకం వచ్చాక అందులో నిమ్మరసం వేస్తూ బాగా కలియబెడుతూ కొద్దిగా మరగ నివ్వాలి తర్వాత ఎసెన్స్ వేయాలి. ఒక గ్లాసుడు చల్లని నీళ్ళలోగాని, ఐస్‌లోగాని ఇది కలిపి నారింజ తొనలువేస్తే త్రాగటానికి మరింత రుచిగా ఉంటుంది.

—ముద్దా సరస్వతి, కాకినాడ.

కోడలు సుగుణకు!

నీ సుఖ జీవితంమీది అసూయతో నీ మీద లేనిపోని అపోహ కల్పించుకుని నిందవేసి తన్ని తగిలేయించాను. నా యీ పాపానికి నిష్కృతి లేదు, "చిరిగి తీసుకో చెప్పుకో నా కోడలును"—అని రఘుకు ఆదేశించినప్పటికీ ఇప్పుడు మీ వాళ్ళను చూట్టానికి నా ముఖం చెల్లటంలేదు! అందుకని నేను ఈ లోకం నుంచే నిష్క్రమించ దలుచుకున్నాను.

ఇకనుంచీ మీ భార్యాభర్తల జీవితం మూడు పువ్వులూ ఆరు కాయలుగా విలసిల్లాలని సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనసారా ఆశీర్వదిస్తున్నాను. పెద్దదాన్నయినా నన్ను క్షమించమని అర్థిస్తున్నాను. మీ అత్తయ్య కరెంటుషాక్‌కి చచ్చిపోయి పరలోకం అనుకుంటుంది. అలాగే అనుకోనివ్వు లేదా అంత ఒట్టు.

నీ అత్త
విశాలాక్షమ్మ.

సుగుణ ఉత్తరం చదవటం పూర్తిచేసిన కొన్ని క్షణాలకు పెరట్లో గదిలోనుంచి కెవ్వున కేక వినిపించింది. వరండాలోనుంచి రఘు, పద్మనాభయ్యగారు ఆయన భార్య పక్క గదిలోనుంచి సుగుణ వంటింట్లోంచి రాజమ్మ ఆదెయ్యలు కంగారుగా పరుగెత్తుకుంటూ వచ్చారు— కేక వినిపించిన చోటుకు, గోడమీద వేలాడుతున్న రఘు తండ్రిఫోటో పక్కన ఉన్న స్విచ్ బోర్డు కింద నేలమీద పడివుంది విశాలాక్షమ్మ! ప్లాస్టిక్ కవరు విరిగిపోయిన స్విచ్చి వికృతంగా వెక్కిరిస్తోంది. జరిగిందేమిటో అందరికీ తెలిసిపోయింది. విశాలాక్షమ్మ ఎలక్ట్రిక్ షాక్ కావాలని పెట్టుకుందన్నమాట ?

అందరి గుండెలూ దడదడ కొట్టుకుంటున్నాయి. విశాలాక్షమ్మను—అందరూ తలా ఒక చెయ్యిపట్టి మంచం మీదకు చేర్చారు. "నాటుమందండి బాబూ ?" అన్నాడాదెయ్య. "కాదు! వెంటనే వెళ్ళి డాక్టరును పిలుచుకురా?" అంటూ ఆదేశించాడు రఘు. పదినిముషాల్లో డాక్టరు వచ్చి విషయం తెలుసుకుని విశాలాక్షమ్మను పరిశీలించాడు. ఓ ఇంజక్షనిచ్చాడు. అందరివైపదోలా చూశాడాయన. "ఏమిటి డాక్టర్ ఏమయింది? ఎలక్ట్రిక్ షాక్ బాగా తగిలిందా? ఎలా ఉందామె పరిస్థితి?" అందరి మనసులూ ఆందోళనగా ప్రశ్నిస్తున్నాయి. డాక్టర్

# డాక్టర్ సలహాలు!

## డా॥ కె. వెంకటేశ్వరరావు

డి. బి. — ఖమ్మం

నా స్నేహితునికి 16 సంవత్సరములు. అతనికి పుట్టుకనుండి ఉబ్బసము ఉన్నది. ఎన్ని వైద్యములు చేయించినా ఇంతవరకూ ఫలితము కన్పించలేదు. దీని నివారణకు మీ సలహా ఇవ్వవలసినదిగా కోరుతున్నాము.

"ఉబ్బసం" అనే రోగాన్ని ఆంగ్ల వైద్య శాస్త్రంలో "అస్త్మా" అంటారు. శ్వాసకోశానికి గాలిని తీసుకొని వెళ్ళే గొట్టములలాటి శాఖలలోని, కండరములు, వాటి నరాలు ప్రేరేపింపబడటంవల్ల ముడుచుకొంటాయి. ఇలా అవగానే గాలిపీల్చటం, వదలటం కష్టమవుతుంది. ఈ లక్షణాన్నే "ఉబ్బసం" అని మనం వ్యవహరిస్తున్నాము.

అయితే ఈ రోగ కారకమైన నరాల ప్రేరేపణ, "అలర్జీ" (అంటే శరీరానికి పడని వాయువు, ఘన పదార్థాలేవైనా ఆ మనిషి వాడినప్పుడు అతని శరీరంలో వాటి నెదుర్కొనే శక్తి) (పేరేపణ) అనే దానిమీద ఆధారపడి ఉంటుంది. కాలక్రమేణా ఆ వస్తువుకి అతను అలవాటు పడటమో ! లేక ఈ ఉబ్బసంతో బాధపడటమో జరుగుతుంది.

ఏ పదార్థం వాడితే ఈ ఉబ్బసం మొదలవుతుందో ఓపికగా పరిశీలించి దానిని ఉపయోగించి, ఈ రోగ నిరోధకానికిగాను ఒక "వాక్సిన్" తయారుచేసి అతనికి ఇవ్వటం జరిగితే అతనిలో వెంటనే ఈ రోగకారకాన్ని నిరోధించే శక్తి ఏర్పడుతుంది. మందులవల్ల తాత్కాలికంగా ఉపశమనం మాత్రమే కలుగుతుంది.

జి. వి. ఎస్. — మంగళగిరి

నా కుమారుడి వయస్సు 16 సం.లు మాటలు సరిగ్గా వస్తాయి. ఇదివరలో మీరు స్పీచ్ థెరపిస్టులు బెంగుళూరుల వున్నారని వ్రాశారు. అచ్చటగల సౌకర్యములు వారి సరైన చిరునామా తెల్పండి.

నేనేదో అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని ఈ శీర్షిక నిర్వహించటానికి అంగీకరించానని, ఇలావేసిన ప్రశ్నే తిరిగి వ్రాసినా కాలం వృధా చేయుటం ఒకవిధంగా నన్ను కించపరుస్తున్నదని, మీకు మాత్రమేగాదు పాఠకులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ కుమారునికి, అతని రోగాన్నిబట్టి మన ప్రాంతానికి దగ్గరలో ఉన్న, అత్యధికంగా ప్రాముఖ్యంవహిస్తున్నసంస్థ పేరువ్రాస్తే దానినిబట్టి "మీ ప్రయత్నాలు మీరే చేసుకోవాలిగాని, అక్కడి సౌకర్యాలేమిటి? సరియైన చిరునామా వ్రాయండి" అంటే ఉదాహరణకు "మద్రాసు జనరల్ హాస్పిటల్ అంటే" ఎవరైనా దారిచూపుతారు కొన్ని రోజులుపోతే అక్కడి హోటళ్ళలో రేట్లెంత అని వ్రాస్తారేమో అని భయంగా ఉంది.

కె. ఎమ్. ఆర్. — నెల్లూరు

మీరు ఒకసారి చెవుడు గురించి తెలుపుతూ మద్రాస్‌లో ఇద్దరు స్పెషలిస్టుల పేర్లు తెల్పారు. వారి సరియైన అడ్రస్ తెల్పవలసినదిగా కోరుతున్నాను.

దీని ముందు ప్రచురింపబడిన ఉత్తరానికి వ్రాసిన జవాబు కొంత మేరకు మీకు కూడా వర్తిస్తుంది. పైగా ఆంధ్రపత్రిక సంపాదకులు దాదాపు ప్రతివారం—'ఉత్తరాలు వ్రాసే ముందు మీ సందేహాలు ఇదివరకే తీరిపోయాయో లేదో అనేది పాతపత్రికలు తిరగవేసి (అంటే గత 2, 3 వారాలకి మాత్రమే కాదు) మరీ ప్రశ్నలు వ్రాయండి. అనే విజ్ఞప్తి చేయడం మీరు గమనించలేదేమో!

వారానికి వందలు వేల సంఖ్యలో ఉత్తరాలు నూటికి 50కి పైగా ఇదివరకు సమాధానంవ్రాసినవే అవటం జవాబు వ్రాయటానికి ఎన్నుకొనే విషయంలో నాకు చాలా ఇబ్బంది కలుగుతున్నదంటే నమ్మరేమో !

ఎస్. పి. డి. అవ్లగడ్డ

మా అబ్బాయికి 8 సం. లు రెసిడ్యువల్ పోలియో వలన ఎడమ కాలు తొడ సన్నముగానున్నది. "టెండన్ట్రాన్స్‌ఫర్ చేసి "డిఫార్మిటీ"ని తొలగించారు. అన్ని కదలికలు బాగానే వున్నవి. కాని కాలు సన్నముగాను , ఇంకా కొద్దిగ చచ్చుగాను వున్నది. తొడ లావు అగుటకు వీలు లేదా?

కొందరికి పోలియోవచ్చిన తర్వాత కాలు మడమ వద్ద ఉన్న కండరాలు సన్నబడి పోయి, ఆ కాలు రెండవదానికన్నా చిన్నదిగా అవటం వైద్య రీత్యా "టెండన్ ట్రాన్స్‌ఫర్‌మేషన్" చేయుటంసహజం అయితే ఈ ఆపరేషన్ చేసినంత మాత్రాన ఇదివరకే జరిగిన మార్పులు వాటంతట అవే సర్దుకుపోవు! "ఫిజియో థెరపీ" అంటే ప్రతి కీలు కదిలే విధంగా ఎక్సర్‌సైజు (వ్యాయామం) చాలా అవసరం! ఎంత ఎక్కువ సేపు రోజులో బాధింపబడిన భాగాలను కదలిస్తూ ఉంటే అంతమంచిది. లావు అవటం అనేది మీ వ్యాయామ శక్తి సామర్థ్యాలను బట్టి ఉంటుంది. ●

---

గంభీరంగా అన్నాడు. ఆయన మాటలువిని అందరికీ మతిపోయింది మొదట. కానీ ఫలితం విని అంలా సంతోషించారు.

"ఈమెకసలు ఎలక్ట్రిక్‌షాక్ తగలనేలేదు! మూతలేని స్విచ్‌మీద పొరపాటున చెయ్యి పెట్టి...ఎలక్ట్రిక్‌షాక్ తగిలిందనే భ్రమవల్ల మెంటల్ షాక్ తిని కేకవేసి స్పృహతప్పి పడిపోయుంటుంది. మరో పదినిముషాల్లో... షి విల్ బి ఆల్ రైట్ ! సంతోషంగా ఉండండి !" అంటూ వెళ్ళిపోయాడు డాక్టర్.

డాక్టరన్నప్రకారమే స్పృహ వచ్చింది విశాలాక్షమ్మకు. రాజమ్మచేత వేడి కాఫీ తెప్పించి యిచ్చాడు రఘు. ఆమె తాగి అందరివైపు అమాయకంగా చూడసాగింది. "భగవంతుడు దయామయుడు! మళ్ళీ మిమ్మల్ని మాకు దక్కించాడు. ప్రస్తుతం మీకు విశ్రాంతి అవసరం. కాసేపు పడుకోండి! స్థిమితపడ్డాక మళ్ళీ వచ్చి మీతో మాట్లాడతాం!" అని విశాలక్షమ్మతో చెప్పి "పదండ్రా!" అంటూ పురమాయించారు పద్మనాభయ్యగారు. ఆనందం నిండిన మనస్సులతో అందరూ నిష్క్రమించారు ఒక్కసుగుణతప్ప.

## కనువిప్పు

సుగుణవైపు చూస్తూ ఆశ్చర్యంగా అంది విశాలాక్షమ్మ.

"పాడుఘటాన్ని. చావు కూడా వద్దు పొమ్మంది" అని ఏడుస్తోంది విశాలక్షమ్మ.

"ఛీ! అత్తయ్యా అలా అనకండి...నేను ఆ గదిలోగడుగు పెట్టేసరికి మీరు రాసిన ఉత్తరం కనపడింది. అది చదివి నిలువెల్లా వణికిపోయి...ఎందుకైనా మంచిదని ముందు మెయిన్ తీసేశాను. ఇలా మెయిన్ తీస్తున్నాను అలా మీ కేక వినిపించింది...డాక్టరు చెప్పినట్లుగా మీకు తగిలింది మెంటల్ షాక్ మాత్రమే! అయినా ... ఎంతపని చేశారత్తయ్యా? సమయానికి మీరు రాసిన ఉత్తరం నాకంట పడబట్టిగానీ ... లేకపోతే ఎంత ఘోరం జరిగిపోయి ఉండేది? మీ చల్లని మనసే నా కాపురానికి శ్రీరామరక్ష! ఆశీర్వదించండత్తయ్యా!" అంటూ పాదాభివందనం చేయబోయింది సుగుణ.

విశాలాక్షమ్మ వారిస్తూ...సుగుణను దగ్గరకు తీసుకుని...ప్రేమగా...వాత్సల్యంగా...హృదయానికత్తుకుంది... "సుగుణా! నువ్వు పేరుకు తగ్గ ఉత్తమురాలివి. ఇవాళ్టినుంచీ నిన్ను కోడలుగా కాదు స్నేహితురాలుగా చూసుకుంటాను." అంటూ పశ్చాత్తాపంతో పునీతమైన అత్తగారి కౌగిలిలో ఇమిడిపోయిన సుగుణ కళ్ళల్లో ఆనందబాష్పాలు నిలిచాయి. ఎలక్ట్రిక్ షాక్ విషయం అత్తాకోడళ్ల గుండెల్లోనే రహస్యంగా వుండిపోయింది.

(అయిపోయింది) ●